# ANDHRA PRADESH
# LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక

**OFFICIAL REPORT**

సోమవారము, జూన్ 21, 2004

12 వ శా. స. I (II) స. వాల్యూం -- III సంబరు -- 1

శక సంవత్సరము - 1926, జ్యేష్ఠం - 31

## MONDAY, THE 21st JUNE, 2004

**12 L.A. (II) I S. VOL-- III No. - 1**

31 - JYESHTHA , 1926 - S.E.

#


శాసనసభ సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్

హైదరాబాదు - 500 004.

**LEGISLATURE SECRETARIAT**
**PUBLIC GARDENS**
**HYDERABAD**
**500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ
## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ కె. ఆర్. సురేష్‌రెడ్డి |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ సి. నర్సిరెడ్డి<br>శ్రీ బి. వేదవ్యాస్<br>డా. జి. కుతూహలమ్మ<br>శ్రీ డి. శ్రీధర్ బాబు<br>శ్రీ ఎ. గోవింద నాయక్ |
| కార్యదర్శి | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| సంయుక్త కార్యదర్శి | : | శ్రీమతి వి. జయకుమారి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ పి. వెంకటరామారావు<br>శ్రీ ఎస్.ఆర్.సి. నర్సరాజు<br>శ్రీ బి. పద్మారెడ్డి |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఐ. రాధాకృష్ణమూర్తి<br>శ్రీ ఎస్. వెంకటేష్<br>శ్రీ ఎస్. రాజ సదారామ్<br>శ్రీ యు. జగదీశ్వర్<br>శ్రీ ఎన్. అంజయ్య<br>శ్రీ డి.శివరావు<br>శ్రీ ఎం. పాండురంగాచార్య |
| చీఫ్ రిపోర్టర్ | : | శ్రీ డి. నర్సింహులు |

--------

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు
## అధికార నివేదిక

**( పన్నెండవ శాసనసభ)**

**( మొదటి సమావేశం కాలంలోని రెండవ సమావేశపు మొదటి రోజు )**

**సోమవారము, జూన్ 21, 2004**

**సభ ఉ. గం. 11.00 లకు ప్రారంభమైనది**

**( గౌ. సభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు )**

----------

**21-6-2004**

## విషయ సూచిక

1. ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము
2. వాయిదా తీర్మానము
3. సభా కార్యక్రమము
4. సంతాప ప్రతిపాదనలు
5. సభా సమక్షంలో ఉంచిన పత్రము
6. ప్రకటన
   గౌరవ గవర్నరుగారి గురించి
7. ప్రభుత్వ బిల్లులు
   1. సైబరాబాదు ( మెట్రోపాలిటన్ ) పోలీసు బిల్లు, 2004
   2. రైతుల వ్యవసాయ ఋణాలపై (మారటోరియం) బిల్లు , 2004 చర్చ (passed)

-----------

MR. SPEAKER : As some more Members have to take oath/affirmation, I would request them to kindly fulfil the same now.

## ఎన్నికైన సభ్యుల ప్రమాణము లేక ప్రతిజ్ఞాస్వీకారము

SECRETARY (STATE LEGISLATURE) : Sri Kudupudi Chittabai

**( Sri Kudupudi Chittabai, Member, had read oath/affirmation)**

SECRETARY (STATE LEGISLATURE) : Dr. P. Shankar Rao.

( **The oath/affirmation could not take place as the said Member was not present in the House)**

## వాయిదా తీర్మానము

MR. SPEAKER : I have received three notices for Adjournment Motions. Let them read first.

1. First Adjournment Motion given notice of by Sri N. Chandrababu Naidu and others regarding the " Alternative arrangements made by the Government relating to credit plan and supply of seeds to the farmers for the current Kharif Season."

2. Second Adjournment Motion given notice of by Sri Nomula Narasimhaiah and others regarding " Urgent need to implement the announcement already made by the Government relating to welfare measures of farmers as they have been badly suffering for want of groundnut, caster and other seeds and also for not getting crop loan from the private organisations and banks."

3. Third Adjournment Motion given notice of by Sri Ch. Venkata Reddy and others regarding " Urgent need to implement the announcement already made by the Government relating to welfare measures of farmers as they have been badly suffering for want of groundnut, caster and other seeds and also for not getting crop loan from the private organisations and banks."

All the three Adjournment Motions have been disallowed.

## సభా కార్యక్రమము

డా నాగం జనార్ధన రెడ్డి (నాగర్ కర్నూలు): ఇది చాలా తీవ్రమైన సమస్య . ఏ సభ్యులైనా గాని, గ్రామాలకు పైళ,లేని పరిస్థితి ఉంది . రైతాంగం అంతా తీవ్ర ఆందోళనకు గురౌతున్నారు .

శ్రీ కె రోశయ్య : అధ్యక్షా, రాష్ట్రంలో రైతాంగం పరిస్థితులు, వారు ఎదుర్కొంటున్న సమస్యలపైన సభ్యులందరికీ పార్టీతో నిమిత్తం లేకుండా తీవ్రమైన మనస్థాపం, ఆందోళన చెందుతున్న మాట వాస్తవం . ప్రభుత్వం దీనిపై అనేక చర్యలు తీసుకుంటున్నది . దీనిపై ఈ రోజు ఒక బిల్ కూడా రూపొందించాలనీ, అందుకు సంబధించి వారి సలహాలు, ప్రత్యామ్నాయ చర్యలు , విత్తనాలపై గానీ, మరొకటి గానీ తమరు అనుమతి ఇస్తే , మంత్రివర్గం ఏర్పడి ఇప్పటికి ఒక నెల కావస్తున్నది . దీనిపై వ్యవసాయ శాఖ మంత్రి రేపు ఒక సమగ్రమైన ప్రకటన తమ అనుమతితో చేస్తారు . ఇంతవరకు మాకు తోచినవి, మేము చేసినవి చాలా ఉన్నాయి . అవి కాక మాకు తోచని మంచి సలహాలు వుంటే తప్పకుండా వారి సలహాలు తీసుకుని ప్రభుత్వం వ్యవహరిస్తుంది . తమరు రెగ్యులర్ బిజినెస్ టేకప్ చేయాలని కోరుతున్నాను .

మిస్టర్ స్పీకర్ : వారు ఇచ్చిన రెండు మూడు స్టేట్మెంట్స్ కూడా ఒకే సబ్జక్టుకు చెందినవి కాబట్టి ..... Government will Come back with a statement tomorrow. Now, the Leader of the Opposition.

శ్రీ ఎన్ చంద్రబాబు నాయుడు(కుప్పం) : అధ్యక్షా, ఇప్పుడే మంత్రిగారు ఒప్పుకున్నారు . ఏదైతే రైతులు ఇబ్బందులలో వున్నారో దానిని గురించి రేపు మాట్లాడుతామని అన్నారు . వర్షాలు పడుతున్నా ఎక్కడా సీడ్ దొరకడంలేదు . విత్తనాలకు చాలా

సమస్యలు వున్నాయి . ఎక్కడా రుణాలు కూడా దొరికే పరిస్థితి లేదు . రుణాలు లేకుండా, విత్తనాలు లేకుండా రైతులు ఇబ్బంది పడుతుంటే, ఇంతకంటే ముఖ్యమైన విషయం ఏముంటుంది, కాబట్టి దీనిని తప్పకుండా చర్చకు తీసుకోవాలి . రోజు ఎడ్జర్నమెంట్ మోషన్ చాలా ప్రధానమైనది . రాష్ట్ర రైతాంగం అంతా చాలా అవస్థలు పడుతున్నారు . ఈ ప్రభుత్వానికి వారిపై ఏ మాత్రం ప్రేమ ఉన్నా ఎడ్జర్నమెంట్ మోషన్ తీసుకోవడంలో నష్టం లేదు . ఏదో మేము ఇది తెచ్చామని బాధపడకుండా మీరు ఇప్పుడే టేకప్ చేయండి . ఖరీఫ్ వర్షాలు పడుతున్నాయి . విత్తనాలు లేకుంటే ఎంఆర్‌వో ఆఫీసులపై ఎటాక్ చేస్తున్నారు, రాస్తారోకో చేస్తున్నారు . చాలా ఇబ్బందులు వున్నాయి . వీటి గురించి మీరు కూడా ఆలోచించాల్సిన అవసరం ఉంది . దీనికంటే ముఖ్యమైన బిజినెస్ వేరే లేదు . మేము మాత్రమే కాక వేరే పార్టీలు కూడా ఇచ్చారు . కాబట్టి తప్పకుండా దీనిని తీసుకోవాలని మేము రిక్వెస్ట్ చేస్తున్నాము .

శ్రీ నోముల నర్సింహయ్య (నక్రేకల్)ః అధ్యక్షా, నేను సబ్జక్టులోకి వెళ్లను కానీ, మంత్రిగారు బిల్ ప్రవేశపెడతారని అంటున్నారు . దానికి సంబంధించి ఎమెండ్‌మెంట్స్, సూచనలు ఇస్తాము . ప్రభుత్వం విత్తనాలకు సంబంధించి ఎక్కడ నుండి తెస్తారు ? సోర్స్ ఏమిటి ? మాకు మా జిల్లాలో కనీసం ఆముదం ఒక లారీ లోడ్ అవసరం ఉంది. సోర్స్ చెబితే దాని గురించి మాట్లాడుతాము . రైతులు ఆందోళన పడుతున్నారు . ప్రభుత్వం ప్రకటించింది . దీనిని క్యాటగరికల్‌గా మనకు ప్రయోజనం ఉండేలా చూడాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను .

శ్రీ సిహెచ్ వెంకట రెడ్డి (ఇందుర్తి)ః గత మూడు నాలుగు సంవత్సరాలుగా వర్షాలు లేవు . ఇప్పటి వర్షాలు రైతులలో ఆశలు చిగురిస్తున్నాయి . మెట్టప్రాంతాలలో మొక్కజొన్న, ఆముదాలు వంటి రకరకాల విత్తనాలు చాలా అవసరం . దీనిపై సమగ్రంగా ఆలోచించి రేపు ప్రకటన చేస్తే బాగుంటుంది .

ఉ.11.10

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః గవర్నమెంట్ ఒప్పుకుంది కదా, టెక్నికాలిటీస్‌లోకి ఎందుకు పోతారు ?

SRI Y. RAMAKRISHNUDU (Tuni) : Sir, I am only speaking on the subject. As an opposition, we have to express our opinions also. Then the Speaker can take a decision. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ గారు మాట్లాడుతూ, బిల్ వస్తుంది కదా, దానికి ఇది కనెక్టెడ్ కాబట్టి దాని మీద మాట్లాడమని అన్నారు. అది ఎంత మాత్రమూ కరెక్ట్ కాదు. బిల్ కంటెంట్స్ వేరు and the bill is different. The bill is with regard to moratorium to farmers. ఇక్కడ మేము ఎడ్జర్నమెంట్ మోషన్ క్రెడిట్ ప్లాన్ గురించి చాలా స్పెసిఫిక్‌గా ఇచ్చాము.

( కాంగ్రెస్ సభ్యుల నుంచి అంతరాయం )

ఆ రెండింటికీ చాలా డిఫరెన్స్ వుంది. మనకు వున్న రూల్స్ చాలా క్లియర్‌గా చెబుతున్నాయి. తమరికి తెలుసు, బిల్‌లో వుండే కంటెంట్స్ తప్ప దానికి బియాండ్‌గా డిస్కస్ చేయడానికి అసలు స్కోప్ లేదు. కాని మేము ఇచ్చిన ఎడ్జర్నమెంట్ మోషన్‌లో ఇచ్చింది చాలా స్పెసిఫిక్ మేటర్. అందువల్ల ఎడ్జర్నమెంట్ మోషన్ మీద డిబేట్ జరగవలసిందే. పాలకపక్షం వారు కూడా ఒప్పుకుంటున్నారు ఇది చాలా ఇంపార్టెంట్ ఇస్యూ అని. ప్రభుత్వాన్ని ఇప్పుడే స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. Let the debate continue now itself. అప్పుడు వారు కూడా సమాధానం చెప్పవచ్చు.

( డా. ఎస్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

మిస్టర్ స్పీకర్ ః మీరు చెబుతున్న ఇష్యూ గురించి మీ లీడర్స్ మాట్లాడారు. I told the Government to make a statement tomorrow and they are going to make it.

( డా. ఎస్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

Kindly resume your seat. Let me complete my saying. మీరు చెప్పగానే ... I told the Government. రేపు ఉదయం ప్రకటన చేస్తానని అంటున్నారు. మీరు ఇప్పుడే ఎడ్జర్నమెంట్ మోషన్ ఇచ్చి ఇప్పుడే సమాధానం చెప్పమంటే చాలా కష్టం. మీరు ఇచ్చిన 3 ఎడ్జర్నమెంట్ మోషన్స్ మీద సమగ్రంగా రేపు స్టేట్‌మెంట్ ఇస్తారు. Now, I am going to take up Condolence Motion. Kindly resume your seats.

( డా. ఎస్.జనార్ధన రెడ్డిచే తిరిగి అంతరాయం )

What more do you want ? The Government has come forward to make a Statement tomorrow. ఈ సమస్య తీవ్రతను అర్ధం చేసుకుని, I have directed them to give the statement. స్టేట్‌మెంట్ చేస్తామని వారు చాలా క్లియర్‌గా చెబుతున్నారు. Tomorrow you will get the Statement and after that I will give you an opportunity to seek clarifications.

( డా. ఎస్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

రైతులకు సంబంధం వున్న బిల్ కూడా వస్తుంది, దయచేసి మీరు కూర్చోండి. దయచేసి మీరు అర్ధం చేసుకోవాలి. The Minister had categorically stated that the Government would like to give a statement tomorrow. What more do you want ?

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడు ః సర్, మీరు మీ మాటలలోనే చెప్పారు ఇది చాలా ముఖ్యమైన సమస్యని. చాలా ముఖ్యమైన సమస్యని మంత్రిగారు కూడా ఒప్పుకున్నారు. 4 సంవత్సరాల నుంచి వర్షాలు లేవు, సీడ్స్ దొరకడం లేదు. దీనికంటే ముఖ్యమైన విషయం ఏముంది ? నేను మీ ద్వారా గవర్నమెంట్‌ను అడుగుతున్నాను. వారు ఎందుకు ప్రిపేర్ అయి రాలేదు ? మేము ఏదో భేషజాలకు పోవడం లేదు. మీరు చర్చించనీయండి, సమాధానం చెప్పమనండి.

గవర్నమెంట్ ఏమేమి చేస్తున్నదో మాకు కన్‌ఫ్యూజన్‌గా వుంది. సబ్సిడీ ఇవ్వడం లేదని, విత్తనాలు లేవని రాష్ట్రంలో చాలా ఆందోళన వుంది. ఆ ఆందోళనను అర్ధం చేసుకోవలసిన అవసరం వుంది. ఈ సీజన్ అయిపోతే మళ్లీ రాదు. గవర్నమెంట్ అప్రమత్తం కావాలి. అందువల్ల మీరు అవకాశం ఇస్తే మేము గవర్నమెంట్‌కు చెప్పగలుగుతాము. రైతాంగానికి మేలు జరుగుతుంది. ఈ ఖరీఫ్ సీజన్ పోతే రైతాంగానికి నష్టం వస్తుంది. గవర్నమెంట్‌కు ఎందుకు పట్టింపులు ? మేము ఎడ్జర్నమెంట్ మోషన్‌ను ఇచ్చాము. ఒక స్టేట్‌మెంట్ ద్వారా చెప్పమనండి, మేము ఒప్పుకుంటాము. మీరు ఏ రూపంలో చెబుతారో చెప్పండి.

( డా. ఎస్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

MR. SPEAKER : This is not correct. ఇప్పుడే మీ లీడర్ మాట్లాడారు. మీరు ఇట్లా చేస్తే, I can not run the House. మీరు చెప్పింది అర్ధం చేసుకునే ....you should co-operate. The Government have reacted to your

Adjournment Motion and tomorrow they are going to make Statement on that. What more do you want? Please resume your seat.

శ్రీ కె.రోశయ్య ః అధ్యక్షా, గౌరవనీయులైన ప్రతిపక్ష నాయకులు ఒక మాట అన్నారు. రేపు చేసే ప్రకటన ఇప్పుడే చేయవచ్చు కదా అని. వారికి 9 సంవత్సరాల పరిపాలన చేసిన అపారమైన అనుభవం వుంది. ప్రభుత్వం వారి వైపు నుంచి ఒక నోటీసు విన్న తరువాత దానికి సంబంధించిన సమాచారాన్ని అధికార పూర్వకంగా ఇవ్వాలే తప్ప మరొకటి కాదు.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

శ్రీ కె.రోశయ్య ః తమరు అనుమతించిన తరువాత వారు మాట్లాడుతుంటే నేను ప్రశాంతంగా కూర్చుని విన్నాను. వారికి కొంచం కూడా ఓపిక లేకపోతే ఎట్లా ? నేను మనవి చేసేది ఏమిటంటే, ఎడ్జర్నమెంట్ మోషన్‌ను తమకు ఉదయం ఇవ్వడం జరిగింది. మేము సభలోకి వచ్చిన తరువాత కాపీని మాకు ఇచ్చారు. మేము రీజనబుల్ టైమ్ అడిగాము తప్ప రెండు రోజులు, మూడు రోజులు అని కూడా అనలేదు. ఈ 29 రోజులలోనూ మేము తీసుకున్న అనేక చర్యల గురించి రేపు మార్నింగ్‌లోగా సమాచారం తెప్పించుకుని రేపు ఉదయం వారికి వివరించడం జరుగుతుంది.

నాకు విషయం తెలిసినా నేను వివరాలలోకి వెళ్లలేదు. ఎందుకంటే, ఎడ్జర్నమెంట్ మోషన్‌ను డిజ్-అలౌ చేసిన తరువాత ఆ విషయాలలోకి వెళ్లి తెలియజేసే ప్రయత్నం చేస్తే అనుచితంగా వుంటుంది, అది పద్ధతి కాదని రేపు స్టేట్‌మెంట్ చేస్తానని చెప్పాను. నేను కోరేది, మీరు కూడా అర్థం చేసుకోండి. ఈ విషయంపైన వారికి తీవ్రమైన ఆందోళన వుంది అనే విషయంలో ఎవరికీ రెండో అభిప్రాయం లేదు. అందుకనే రాజశేఖర రెడ్డిగారి నేతృత్వంలో ప్రభుత్వం ఏర్పడిన మరుసటి రోజు నుంచే దీనిపైన అనేక చర్యలు తీసుకున్నాము. ఆ చర్యల వివరాలన్నిటినీ కూడా తెప్పించుకుని రేపు సమగ్రంగా ఒక స్టేట్‌మెంట్‌ను ఇస్తాము. అది విన్న తరువాత మీరు ఇంకా అదనంగా సలహాలు చెప్పదలచుకుంటే రేపు చెప్పండి, మేము తప్పకుండా స్వీకరిస్తాము.

MR. SPEAKER : Now, I am taking up Condolence Motion.

( తెలుగుదేశం సభ్యుల నుంచి తీవ్ర అంతరాయం )

కండోలెన్స్ మోషన్‌ను కూడా మీరు అర్థం చేసుకోకపోతే ఎట్లా ? మీరు ఫర్దర్ క్లారిఫికేషన్స్ వుంటే, రేపు అడగండి. Please resume your seats.

( తిరిగి అంతరాయం )

దయచేసి కండోలెన్స్ మోషన్ మర్యాదను కాపాడండి.

( డా. ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

వారు స్టేట్‌మెంట్ ఇస్తానని చెప్పారు. The Government have come with a categorical answer. ఇప్పుడు సంతాప ప్రతిపాదన చదువుతాను, మీరు కూర్చోండి. సంతాప ప్రతిపాదన చదివేటపుడు మీరందరూ కూర్చోవాలి. Please resume your respective seats. కండోలెన్స్ మోషన్ యొక్క పవిత్రతను కాపాడాలి.

( తెలుగుదేశం సభ్యులచే తిరిగి అంతరాయం )

Now, the subject is closed. I had directed the Government to come forward with a Statement tomorrow. I am not allowing anybody and any more discussion on this subject. Now, I am going to take up Condolence Motion. I request the concerned leaders to kindly advice their Members not to obstruct the proceedings of the House.
ఉ.11.20

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః మంత్రిగారు మాట్లాడుతూ, మీరు అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు, మేము అన్నీ ప్రిపేర్ అయ్యామన్నారు. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇంపార్టెంట్. రూల్ ప్రకారంగా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. రైతులు అనేక విధాలుగా బాధ పడుతున్నారు. అది ఆలోచించాలి.

(అంతరాయం )

MR. SPEAKER: I am withdrawing the mike. This is not the way. సమయాన్ని దుర్వినియోగం చేయవద్దు. సబ్జక్ట్ చాలా క్లియర్‌గా ఉంది. మీరంతా కూర్చోండి. నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. నేను మీకు మాట్లాడడానికి అవకాశం ఇస్తాను. ముందుగా నన్ను మాట్లాడనివ్వండి. You are making a speech. The subject is very clear.

(INTERRUPTIONS)

Let me complete. నేను మాట్లాడిన తరువాత మీరు మాట్లాడండి. నేను చెబుతాను, మీరు కూర్చోండి........

( అంతరాయం )

I will give you an opportunity. Let the Speaker say some thing.

( అంతరాయం )

Let me clarify on it. I want to set the records straight. మీరు మాట్లాడినవన్నీ రిపిటేషన్ కావద్దు. అడ్జర్న్‌మెంట్ మోషన్ వివరాలు చెప్పారు. I have directed the government and the government said that it would come forward with a statement. If there is any thing beyond it then you may add to it.

( అంతరాయం )

కన్‌ఫ్యూషన్ లేకుండా అన్నీ చూడాలి.

( అంతరాయం )

You must listen to what the Speaker is talking. You cannot do like this. Please sit down.

శ్రీ నాయిని నరసింహారెడ్డిః అధ్యక్షా, ...

( అంతరాయం )

మిస్టర్ స్పీకర్ః నరసింహారెడ్డిగారూ కూర్చోండి. విజయ రామారావుగారూ, మీ సభ్యులను కూర్చోమని చెప్పండి.

( అంతరాయం )

రూలింగ్ పార్టీనా, ప్రతిపక్షమా అనేది కాదు. ఎవరయినా వారి హక్కును వినియోగించుకోవచ్చు. Every body is equal in this House. Every body will get equal opportunity. I am not allowing any placards. దయచేసి అందరూ కూర్చోండి, ఇప్పుడు నేను కండొలెన్స్ మోషన్ చదువుతాను. అందరూ కూర్చోండి.

శ్రీ నాగం జనార్ధనరెడ్డిః మా నాయకులు చెప్పేది పూర్తి కానివ్వండి...

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుః స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు. లెజిస్లేటివ్ అఫైర్స్ మినిస్టర్ చెప్పిన ప్రకారంగా నేను అడిగాను. రూల్ ప్రకారంగా అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. రాష్ట్రం అంతటా వర్షాలు పడుతున్నాయి. విత్తనాలు కావాలి, రుణాలు కావాలి. బిల్లు పెట్టారు. తరువాత తీసుకోమనండి. ఇది చాలా ముఖ్యమయిన ఇష్యూ. మేము 24 గంటలూ ఆ పనులే చేస్తున్నామని అంటారు. దాని కోసమే ఉన్నారు కాబట్టి స్టేట్‌మెంట్ ఇవ్వమనండి. దాని పైన చర్చిద్దాము. దాని వల్ల ప్రజలకు, రైతులకు మేలు జరుగుతుందని ప్రభుత్వానికి డిమాండ్ చేస్తున్నాను. సభా సాంప్రదాయం చూస్తున్నారు. సభాముఖంగా రూలింగ్ పార్టీవారు ప్లేకార్డ్స్ డిసేప్లే చేస్తున్నారు. తమరు అది కూడా కంట్రోల్ చేయాలి. తమరే ఆలోచించాలి.

MR. SPEAKER: Now, I will take up the condolences motion.

శ్రీ సిహెచ్. రాజేశ్వరరావు(సిరిసిల్ల)ః పాయింట్ ఆఫ్ సబ్మిషన్. చర్చలకు నేను పోవడం లేదు. ఏ బిల్లు ప్రవేశపెట్టారో అది అన్నింటికి సంబంధించిన మౌలికమయిన బిల్లు. చర్చల తరువాత రేపు బిల్లు తీసుకోవచ్చు. స్టేట్‌మెంట్ ఇంకో రెండు గంటలు ఆలస్యం అయినా ఇవ్వమనండి. మనం డిస్కస్ చేసిన తరువాత బిల్లు పాస్ చేస్తూ, దానికి సవరణలు ప్రతిపాదిస్తే బాగుంటుంది. ఈ చిన్న సవరణ చేస్తే, ఈ రోజు చర్చ జరుగుతుంది.

MR. SPEAKER: I will examine your suggestion.

(INTERRUPTIONS)

I request the senior members to control their members and cooperate with the chair. Please sit down. ఇప్పుడు కండోలెన్స్ మోషన్‌ని చదువుతాను.

## సంతాప ప్రతిపాదనలు

''ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ జి. శ్రీరాములుగారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.''

శ్రీ జి. శ్రీరాములుగారు 1968-72 మరియు 1972-78 సంవత్సరాలలోకడప జిల్లా కోడూరు నియోజకవర్గమునకు శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ సెనేట్ సభ్యునిగా, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామికాభివృద్ధి సంస్థకు సంచాలకునిగా, ఆంధ్ర ప్రదేశ్ ఖాదీ గ్రామ పరిశ్రమల బోర్డు సభ్యునిగా మరియు రాయలసీమ అభివృద్ధి బోర్డు సభ్యునిగా కూడా పనిచేశారు. వీరు సాంఘిక సేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు. వీరు బలహీనవర్గాల అభివృద్ధికి ప్రత్యేకించి దళిత వర్గాల అభివృద్ధికై ఎంతో కృషి చేశారు.

వీరు 2004, జనవరి 21వ తేదీన మరణించారు.

‘‘ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసన సభ మాజీ సభ్యులు శ్రీ నిదిగంటి వెంకట సుబ్బయ్య గారి మృతి పట్ల ఈ సభ తీవ్ర సంతాపాన్ని వ్యక్తం చేస్తూ శోకార్తులైన వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నది.’’

శ్రీ నిదిగంటి వెంకట సుబ్బయ్య గారు 1978-83 సంవత్సరాలలోకడప జిల్లా కోడూరు నియోజకవర్గమునకు శాసనసభ్యునిగా ప్రాతినిధ్యం వహించారు. వీరు కోడూరు ఫిర్కా వీకర్ సెక్షన్ అసోసియేషన్‌కు అధ్యక్షులుగా పనిచేశారు. వీరు తమ నియోజక వర్గ అభివృద్ధికి ఎంతో కృషి చేశారు.

వీరు 2004, జనవరి 21వ తేదీన మరణించారు. వీరి వయస్సు 62 సంవత్సరములు.

వీరి ఆత్మలకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, రెండు నిమిషాల పాటు మౌనం పాటిద్దాము.

( అనంతరం సభ రెండు నిమిషాలపాటు మౌనం పాటించడం జరిగింది )

## సభా సమక్షములో ఉంచబడిన పత్రము

**DR. Y.S. RAJASEKHARA REDDY:** Speaker sir, I beg to place:

" A copy of the report on the decisions of the Business Advisory Committee taken at its meeting held on 20th June, 2004. "

**MR. SPEAKER:** The Paper is placed on the Table of the House.

## ప్రకటన
## గౌరవ గవర్నరుగారి లేఖ గురించి

**MR. SPEAKER:** I am to announce to the House that I have received the following communication from Sri Surjit Singh Barnala, The Governor of Andhra Pradesh vide letter dated 9th June, 2004. The letter reads like this :

" Dear Sri Suresh Reddy, please refer your D.O. Letter dated 05-06-2004. I acknowledge the Motion of Thanks adopted by the Andhra Pradesh Legislative Assembly.

With regards,

Yours sincerely,

(SURJIT SINGH BARNALA)

ఉ.11.30

## ప్రభుత్వ బిల్లులు

## సైబరాబాదు ( మెట్రోపాలిటన్ ) పోలీసు బిల్లు, 2004

**SRI K. JANA REDDY:** Speaker sir, I beg to move:

" That leave be granted to introduce the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 "

**MR. SPEAKER:** Motion moved. The question is :

" That leave be granted to introduce the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 "

(PAUSE)

The motion was carried and the Bill was introduced.

**SRI Y.RAMAKRISHNUDU :** Speaker sir, I am on a Point of order.

**MR. SPEAKER:** Is it before or after?

శ్రీ వై. రామకృష్ణుడు :- అధ్యక్షా, మొదటి బిల్లుని హోం మంత్రి గారు ఇంట్రొడ్యూస్ చేశారు. అనంతరం, మరో బిల్‌ని రెవెన్యూ మంత్రి గారు ఇంట్రొడ్యూస్ చేశారు. ఈ ఇద్దరూ, బిల్స్‌ని ఇంట్రొడ్యూస్ చేయడంలో కొంత వ్యత్యాసం ఉంది. that is known to everybody. మొదటి బిల్‌ని డైరెక్ట్‌గా ఇంట్రొడ్యూస్ చేశారు. We have no objection and we are supporting it. రెండవ బిల్‌కి సంబంధించి ఫాలోఅయిన ప్రొసీజరు విషయమై మా తరఫు నుండి కొంత అబ్జక్షన్ ఉంది. అసెంబ్లీ సెషన్‌లో ఉంది. Assembly adjourned sine die but prorogue notification was not issued, which means that the Assembly is in continuous session. ఒక సెషన్ కంటిన్యువస్‌గా జరుగుతున్నప్పుడు, బిల్‌ని గవర్నమెంట్ ప్రపోజ్ చేసి, ఆ బిల్లు గెజిట్‌లో పబ్లిష్ చేయడం ఎంతవరకు సమంజసం.

**MR. SPEAKER:** You know every thing. Still you want to speak.

శ్రీ వై.రామకృష్ణుడు :- ఆ రూల్స్‌లో, ఆ ప్రొవిజన్ ఎందుకు ఇచ్చారంటే, సెషన్ సెషన్‌కి మధ్య, ఏదైనా విషయమై ప్రభుత్వానికి అర్జన్సీ అనిపించినప్పుడు, ప్రభుత్వం, పబ్లిక్ ఒపీనియన్ తీసుకోవాలన్నప్పుడు, గెజిట్ పబ్లిష్ చేసి తీసుకొంటారు. కానీ ఇప్పుడు ఉన్న పరిస్థితి అది కాదు. Session is on. సభని వాయిదా వేశారు. ఎప్పుడైనా మీరు కన్వీన్ చేయవచ్చు. ఈ

మధ్యలో అంత అర్జన్సీ ఏమి వచ్చింది. 21వ తేదీ నుండి సమావేశాలు ప్రారంభమౌతుంటే, మీరు 19వ తేదీన గెజిట్ పబ్లిష్ చేశారు. 20వ తేదీ ఆదివారము. మీరు ప్రొసీజర్‌ని ఎందుకు డీవియేట్ చేశారు. గెజిట్ పబ్లిష్ చేయకుండా, నేరుగా శాసనసభలో బిల్‌ని ఇంట్రొడ్యూస్ చేయవచ్చు. దీనికి అభ్యంతరం లేదు. గెజిట్ పబ్లిష్ చేయడం ద్వారా, రెండు డిఫెక్ట్స్ వస్తాయి. గెజిట్ పబ్లిష్ చేయడం వల్ల, ఇక్కడ ఇంట్రొడ్యూస్‌చేసే అవకాశం పోతోంది. ఏదైనా అమెండ్‌మెంట్‌ని మేము ఇవ్వడానికి అవకాశం లేకుండా పోయే సందర్భం ఉంది. Introduction means that it is the first stage of discussion of the bill. బిల్ ఇంట్రొడక్షన్, కన్సిడరేషన్ మరియు బిల్ పాసింగ్ సమయాల్లో డిస్కస్ చేయడానికి అవకాశం ఉండేది.

(అంతరాయం)

This is my point of order. There are several issues. ఇంట్రడక్షన్ సమయంలో మేము పార్టిసిపేట్ చేయడానికి, బిల్ ఏవిధంగా ఉందో చెప్పడానికి ఇప్పుడు అవకాశం లేకుండా పోయింది. అంటే, మా freedom of speech curtail చేయడం కాదా అని అడుగుతున్నాను. తెల్లవారితే శాసనసభ సమావేశాలు ప్రారంభమౌతాయని తెలిసి కూడా, బిల్‌ని శాసనసభలో కాకుండా, ముందుగాఎందుకు గెజిట్ పబ్లిష్ చేయాల్సి వచ్చింది, దీంటో ఉన్న స్పెషల్ సర్కమ్‌స్టెన్‌సెస్ ఏమిట న్న విషయాలను ప్రభుత్వం సభకి చెప్పాల్సిన అవసరం ఉంది.

సభలో బిల్‌ని ఇంట్రొడ్యూస్ చేయకపోవడం వల్ల, ఫస్ట్ స్టేజ్‌లో మాట్లాడే అవకాశం లేకుండా పోయింది. రెండవది, ఎప్పుడు అమెండ్‌మెంట్ మూవ్ చేస్తారో మీకు తెలుసు. ఒకసారి ఇంట్రొడ్యూస్ చేసిన తరువాత, considerationకి మనం మూవ్ చేస్తాము. ఈ రోజే, ఇంట్రడక్షన్, కన్సిడరేషన్ మరియు పాసింగ్ జరుగుతున్నాయి. This amounts to curtailing freedom of speech of the Member. ఈ విధంగా హౌజ్ యొక్క ప్రివిలేజ్ కర్టేల్ చేసే విధంగా ప్రభుత్వం బిహేవ్ చేసింది. తెల్లవారితే హౌజ్ సమావేశమౌతుంటే, హౌజ్‌లో బిల్‌ని ఇంట్రొడ్యూస్ చేసుకొని బిల్ పాస్ చేసుకొనే అవకాశం ఉంది. ఇటువంటి అన్ కాన్‌స్టిట్యూషనల్ మెథడ్స్, అన్ కన్వెన్షనల్ మెథడ్స్‌ని ప్రభుత్వం ఫాలో కాకుండా ఉండాలి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉంది. ఈ విషయమై మీరు రూలింగ్ ఇవ్వాలని కోరుతున్నాను. I request the Hon'ble Speaker to give a ruling on it.

శ్రీ కె. రోశయ్య :- అధ్యక్షా, సమస్య తీవ్రతను గౌరవ నీయులైన రామకృష్ణుడు గారు గుర్తించారని అనుకొంటాను. రొటీన్ బిల్ అయితే, వ్యవధి తీసుకోవడంలో అభ్యంతరం లేదు, తప్పు లేదు. ఇప్పుడు ఒక అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చారు. తీవ్రమైన ఆందోళనను వ్యక్తం చేశారు. రైతాంగం తీవ్రమైన దుర్భిక్ష పరిస్థితిని ఎదుర్కొంటున్నది. అప్పులు రైతుల ఆత్మహత్యలకు కారణమౌతోంది. ప్రభుత్వం ఈ విషయాన్ని గుర్తించి, రైతులకు రిలీఫ్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో నిబంధనలకు అనుగుణంగా మనకు ఉన్న -- Rules of Procedure and Conduct of Business in Andhra Pradesh Legislative Assembly. రామకృష్ణుడు గారు న్యాయవాదిగా రూల్స్ విషయంలో థరోగా ఉంటారు. ఒకసారి రూల్ 97ని చూడండి. Second para లో " Provided that the Speaker may order the publication of any Bill with the Statement of Objects and Reasons in the Gazette although no motion has been made for leave to introduce the Bill and in such a case it shall not be necessary to move for leave to introduce the Bill and, if the Bill is afterwards introduced, it shall not be necessary to publish it again. " నేను మనవి చేసేదేమంటే, ఈ బిల్ గత శాసనసభ సమావేశాల్లో తీసుకురావాలనుకొన్నా, సమయం లేకుండా పోయింది. మధ్యలో వ్యవధి ఉంది. ఆర్డినెన్స్ జారీ చేయాలంటే, సభని ప్రోరోగ్ చేయాలని భావించాము. అందరం ఏకగ్రీవంగా అమోదించే చట్టమని, నిబంధనలకు అనుగుణంగానే తమని(గౌ.సభాపతి) అప్రోచ్ కావడం, ఈ బిల్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. తమరు గెజిట్ నోటిఫై చేశారు. మొన్న గెజిట్ వచ్చింది, నిన్న ఆదివారం అని రామకృష్ణుడు గారు అన్నారు. మొన్ననే గెజిట్ వచ్చిన విషయం వారికి తెలుసు. గెజిట్‌లో ఉన్న సారాంశం అందరికీ తెలుసు. గెజిట్ పబ్లికేషన్ ఏవిధంగా జరుగుతుందో సామాన్య ప్రజలకి తెలుస్తుంది అనుకోవడం లేదు. వారు విభేధించరని అనుకొంటాను.

గెజిట్‌లు చట్టపరమైన వ్యవహారాలు నడిపించడానికే పబ్లిష్ చేస్తాము. అట్లాగే జరిగింది. ఈ బిల్లుకి సంబంధించినంత వరకు, విభిన్నమైన అభిప్రాయాలు ఉండడానికి వీలు లేదు. రైతులకు వెంటనే రిలీఫ్ రావాలన్న ఉద్దేశాన్ని దృష్టిలో పెట్టుకొని చెప్పారని నేను అనుకొంటాను. టెక్నికాలిటీస్‌లోకి వెళ్లినట్లైతే, ఈ బిల్ పర్‌ఫెక్ట్‌గా, డిఫెక్ట్స్ లేకుండా according to the rules ఉంది. దయచేసి బిల్ పై చర్చ చేద్దామని కోరుతున్నాను.

MR. SPEAKER: Yes.

SRI K.RAMULU(Metpalli): The Minister for Legislative Affairs had given a clarification and Ramakrishnudu sought a ruling on it. Let a ruling be given because the Bill is technically fit.

MR.SPEAKER: The points expressed by both have been well taken.

SRI Y. RAMAKRISHNUDU : Let me quote one thing. We are also going to discuss the Bill in detail. గౌరవ మంత్రి గారు చెప్పారు. గత సమావేశాలు 5,6 రోజులు జరిగాయి. అప్పుడే ఇంట్రొడ్యూస్ చేయవచ్చు కదా. ఈ రోజు సభ సమావేశాలు ప్రారంభమౌతాయని తెలుసు కాబట్టి నేడే మీరు ఇంట్రొడ్యూస్ చేయవచ్చు. అలా చేసి ఉంటే మేము అపోజ్ చేసేవారం కాదు. ఇప్పుడూ మేము సపోర్టు చేస్తున్నాము, కాకపోతే డిస్కషన్ కావాలని కోరుతున్నాము.

MR. SPEAKER: He has quoted the rule very clearly.

శ్రీ వై. రామకృష్ణుడు :– మనకు రూల్స్, ప్రొసీజరు ఉన్నప్పటికి, ఎక్స్‌ట్రార్డినరీ సర్కమ్‌స్టెన్స్‌లో, హౌజ్ సెషన్‌లో లేనప్పుడు చేసే కార్యక్రమం అది.

ఉ.11.40

MR. SPEAKER: Provisions are very clear. Rule 97 he has quoted. Will you quote anything more?

SRI Y. RAMAKRISHNUDU: Decisions or rulings are on either way. But here, the very introduction of Bill is contrary to established Parliamentary conventions. That is what I would like to say. I want to go on record.

MR. SPEAKER: It is very clear. The Government is introducing as per rule 97. I have allowed it. Let us go on.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, యాక్చ్యువల్ ఇన్ఫర్మేషన్‌ను నేను సబ్మిట్ చేస్తున్నాను. నిన్న ఎజెండా పేపర్స్‌తోబాటు సభ్యులందరికీ బిల్ కాపీలు ఇవ్వడం జరిగింది.

MR. SPEAKER: Copies have been circulated. Your Party (TDP) has received them. Your (Sri Y. Ramakrishnudu) amendment has also been received. So, there was ample time.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ (మేడ్చల్): రామకృష్ణుడు గారికి ఒక్కరికే తెలిస్తే చాలదు.

MR. SPEAKER: The copy of the bill has been circulated. రామకృష్ణుడు గారికి ఒక్కళ్లకూ తెలుసన్న మాట కాదు. రామకృష్ణుడు గారూ, మీకు అసెంబ్లీకి సంబంధించి మీ నోటీసుకు వచ్చింది. Copy of the Bill has been

circulated and an amendment has been given by your Party. All the procedure has been followed. What do you say?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, ఈ రోజు మా రామకృష్ణుడు గారు లేవదీసింది యాక్టుకి సంబంధించిన, బిల్లుకి సంబంధించినది. మేము మా అభిప్రాయం చెబుతాము. But the procedure we are talking.

మిస్టర్ స్పీకర్ : ప్రొసీజర్ ఉంది. దానిని ఎక్స్‌ప్లెయిన్ చేశారు.

SRI T. DEVENDER GOUD: What kind of procedure they must follow కనీసం మీరు కూడా చెప్పాలి. Let them follow the procedure. ప్రాక్టీసెస్ ఉన్నాయి. అవేమీ లేకుండా మా ఇష్టానుసారం ఎప్పుడు ఆలోచన వస్తే అప్పుడు వెంటనే ప్రకటనలు చేస్తామని అంటే ఎట్లా? ఎప్పుడు ఆలోచన వస్తే అప్పుడు చేస్తాం అంటే ఎలా? పబ్లిక్ మీటింగులో చెప్పినట్లు శాసనం అంటే ఎలా?

మిస్టర్ స్పీకర్ : మీరు ఆఫ్ ద సబ్జెక్టు వెళ్లారు. The bill is well within the well-established norms. The procedure has been followed. I have received amendments also from the Members.

## రైతుల వ్యవసాయ ఋణాలపై (మారటోరియం) బిల్లు , 2004 చర్చ (ఆమోదించబడినది)

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That leave be granted to introduce the Andhra Pradesh Farmers Agricultural Debts (Moratorium) Bill, 2004"

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

MR. SPEAKER: Now, the Hon'ble Minister for Revenue will move the motion for taking into consideration the Andhra Pradesh Farmers Agricultural Debts (Moratorium) Bill, 2004.

SRI DHARMANA PRASADA RAO (MINISTER FOR REVENUE): Sir, I beg to move:

"That the Andhra Pradesh Farmers Agricultural Debts (Moratorium) Bill, 2004 be takin into consideration.

(PAUSE)

Motion moved.

MR. SPEAKER: Now, discussion on the Bill. Sri Ch. Rajeshwar Rao would initiate the discussion.

శ్రీ పి. కేశవులు(ఉరవకొండ) : అధ్యక్షా, పాయింటాఫ్ సబ్మిషన్. ప్రభుత్వం ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్ ఏ నేపథ్యంలో బిల్లు చేస్తున్నారనేది ఇందులో స్పష్టంగా చెప్పింది. అయితే తెలుగు వెర్షన్ ఇంగ్లీషు వెర్షన్‌లో ప్రభుత్వం ఎయిమ్స్ అండ్ ఆబ్జెక్టివ్స్ స్పష్టంగా లేవనిపిస్తోంది. తెలుగు వెర్షన్‌లో ఒక డెఫినిషన్ ఎక్స్‌ట్రా వచ్చింది. ie., (c) definition in clause 3 " సహకార సంఘము " అనగా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము 1964 లేదా ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘముల చట్టము, 1995 క్రింద రిజిస్టరైన సహకార సంఘము అని అర్థము, అని ఉంది. కాని ఇంగ్లీషు వెర్షన్‌లో ఆ డెఫినిషన్ మొత్తం లేదు. ఇది ఎందుకంటే, అసలీ బిల్లు ఎంత డిఫెక్టివ్‌గా ఉందో అనడానికి దీనిని స్పష్టంగా చెబుతున్నాను.

(అంతరాయం)

If you want to pass the Bill as per Telugu version, there is no necessity for amendment. If you go as per English version, there will be necessity for amendment. ఎందుకంటే, ప్రభుత్వ విధానం ఏమిటి? ఈ బిల్లులో ఏమి తేవాలనుకుంటున్నారు? మాకు ఇంతవరకు స్పష్టం కాలేదు. రెండవది, దీని మీద క్లాజు 4లో తెలుగు వెర్షన్‌లో they are including the Co-operative institutions also. ఆప్కాబ్ ఇతర కోఆపరేటివ్ సంఘాలు, ఇచ్చిన రుణాలు ఈ మారటోరియంలోకి తెస్తున్నామని ప్రభుత్వం తెలుగు వెర్షన్‌లో స్పష్టంగా చెప్పింది. ఇంగ్లీషు వెర్షన్‌లో they did not include the Co-operative institutions. మరి దీనిని డిఫెక్టివ్ బిల్ అనకుండా we want this Bill to be discussed in this House. మినిస్టరు గారు ఇంట్రడ్యూస్ చేశారు. కన్సిడరేషన్ లోకి తీసుకున్నారు. నిజంగా ఇది చాలా వాల్యూబుల్. రాష్ట్రంలోని రైతులకు సంబంధించినటువంటి బిల్లు. డిష్కషన్‌కు తీసుకుని మీరు బిల్లు పాస్ చేసుకోడానికి రేపో ఎల్లుండో పెట్టుకోండి. డిస్కషన్ చేస్తే, సభ్యులందరూ మరింత మెరుగైన విధంగా పదును పెట్టే అవకాశం ఉంటుంది. కొంత క్లారిటీ ఇస్తే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : మీకు రిప్లయిలో క్లారిఫై చేయడం జరుగుతుంది. While replying they will give clarification. మినిస్టరు గారు ఎర్రర్ ఏదైతే ఉందో దానిపైన క్లారిఫై చేస్తారు.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : డిస్కషన్ జరిగిన తర్వాత నేను క్లారిఫై చేస్తాను. ఎక్కడైనా తెలుగు మిస్టేక్ ఉంటే అది క్లారిఫై చేస్తాను.

మిస్టర్ స్పీకర్ : తెలుగు వెర్షన్‌కు, ఇంగ్లీషు వెర్షన్‌కు కొంచెం వ్యత్యాసం ఉంది. దానిలో 'కోఆపరేటివ్స్' అని ఉంది. దానిని క్లారిఫై చేయడం జరుగుతుంది. తప్పులు ఉంటే రెక్టిఫై చేసి, దానిని ఇంగ్లీషు వెర్షన్ నుంచి తెలుగు లోకి ట్రాన్స్‌లేట్ చేయడం జరుగుతుంది. దానిలో ఏదైనా తప్పులుంటే వారు ఇచ్చిన దానిని ఇంగ్లీషు వెర్షన్ తీసుకుని చేస్తాము. టోటల్ బిల్లు డిస్కషన్ జరిగిన తర్వాతనే ఇదే హౌసులో వారు అడిగిన దానికి క్లారిఫై చేయడం జరుగుతుంది.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ : స్పీకరు గారూ, ఫస్టు బిల్లు ఇంట్రడ్యూస్ చేయడంలో రెండు లాంగ్వేజెస్‌లో చేశారు. What is Bill? It is not a debate. They are going to pass the Bill. ఎప్పుడయితే బిల్ పాస్ చేస్తున్నామో అప్పుడు ఫండమెంటల్‌గా బిల్ లో ఉన్న డిఫెక్ట్స్‌ను కనీసం మంత్రి గారు తెలుసుకోవడానికి ప్రయత్నం చేయడం లేదు. Let him verify whether the English version covered 'Co-operative institutions'.

MR. SPEAKER: He will clarify.

శ్రీ టి. దేవేందర్ గౌడ్ః నిజంగా కోపరేటివ్స్‌ను ఇందులోకి తీసుకు రాదలచు కుంటే he must first introduce the amendment. ఆ విషయం చెప్పమనండి. టోటల్‌గా డిఫెక్టివ్ బిల్ పెట్టడం ఎలా?

శ్రీ కె. రోశయ్య ః గౌరవ సభ్యులు తెలుగులో ట్రాన్స్‌లేట్ చేయడంలో తప్పులు దొర్లుతున్నాయని చెప్పారు. నేను చెప్పేది ఏమిటంటే ఇంగ్లీషులో ఉన్నటువంటి వర్షన్ తెలుగులోకి ట్రాన్స్‌లేట్ చేయడంలో సవ్యంగా లేదు అని వారు చెబుతున్నారు.
ఉ.11.50

మిష్టర్ స్పీకర్: మీరు అడిగిన దానికి వారు చెబుతున్నారు.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ఇంగ్లీష్ వర్షన్‌లో ఉన్నటువంటి దానికి విరుద్ధమైనటువంటి రీతిలో తెలుగులో వచ్చింది అనే మాట చెప్పారు. మేము క్లారిఫై చేస్తున్నాము. బిల్లు మీద డిస్‌కషన్ అయిన తరువాత కన్సిడరేషన్ స్టేజిలో పాస్‌చేయబోయే ముందు తప్పనిసరిగా ఆ పొరపాటును సరిదిద్ది ఎమెండుమెంటు మూవ్‌చేస్తాము, యాజ్ ఎమెండెడ్ బిల్లు పాస్ చేసుకుంటాము.

MR. SPEAKER: Minister for Revenue said that he will correct the English version.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:అధ్యక్షా, ఎప్పుడైనా బిల్లు ఇంటర్ డ్యూస్ చేసేటప్పుడు టోటల్‌గా క్లాజ్ వారిగా తమరు సమీక్ష చేస్తారు. బిల్లు ఇంటర్‌డక్షన్‌లో ఇంగ్లీష్ వర్షన్ ఎగ్జంమ్‌షన్ ఇస్తామని స్పష్టంగా చెప్పారు. ఇన్‌స్ట్యూషన్ ఆఫ్ ద క్రెడిట్ కాకుండా ఇటీజ్ టోటల్లీ ప్రయివేటు ఇన్‌స్ట్యూషన్స్, వాళ్ల ఆబ్జెక్ట్సులో కూడా చెప్పారు. తెలుగు వర్షన్ ఆబ్జెక్ట్సులో పెట్టారు. తెలుగులో సహకార సంఘాలతో సహా అని చాలా స్పష్టంగా చెప్పారు. ప్రభుత్వం నిజంగా సహకార సంఘాలను ఇందులో ఇన్‌క్లూడ్ చేయదల్చుకుంటే మాకు అబ్జక్షన్ లేదు. We welcome it. We will give amendment for that. Let them clarify. What is the intention of the Government?ఆ ఇన్‌టెన్షన్ కరెక్టు లేకుండా, మీరు క్వొశ్చన్ అడగండి, నేను క్లారిఫికేషన్ ఇస్తాను, క్లారిఫికేషన్ కాదు, బిల్లు పాస్ చేయబోతున్నాము. తెలుగు వర్షన్‌లో పాస్ చేయబోతున్నామా? ఇంగ్లీష్ వర్షన్‌లో పాస్‌చేయబోతున్నామా? ఫండ్‌మెంటల్‌గా బిల్లులో ఉన్న ఉద్దేశ్యం ఏమిటో క్లాజ్ వారిగా we have to discuss. It is not just for technicalities.

MR. SPEAKER: Your point is well taken. I will have to give them opportunity. Minister will clarify.

శ్రీ కె. రోశయ్య:అధ్యక్షా, ఒకటికి రెండు సార్లు చెబుతున్నాను, బిల్లులో డిస్ట్రబెన్సు ఉన్న, తప్పు ఉన్న, పొరపాటు ఉన్న, అఫిషియల్ ఎమెండ్‌మెంటు మూవ్ చేసి ఆ అఫిషియల్ ఎమెండుమెంటుతో కలిపి ఉన్నటువంటి బిల్లును ఆమోదించుదాము. ఈ సభలో సవ్యమైనటువంటి బిల్లును ఆమోదించుదామని మనవిచేస్తున్నాను. మరొక మాట మరీ టెక్నిక్యాలిటీస్‌లోకి వెళ్లి, ఈ సభ ఇంటరెస్టుగా లేదు అనే భావన రాకుండా జాగ్రత్త పడదామని అంటున్నాము.

MR. SPEAKER: Whether Co-operatives included or not, the Minister will have to clarify.

శ్రీ డి.ప్రసాదరావు:అధ్యక్షా, కోపరేటివ్ ఇన్‌స్ట్యూషన్స్ కాని బ్యాంక్స్ కాని ఈ చట్ట పరిధిలోకి రావు. తెలుగు వర్షన్‌లో చిన్న తప్పు ఒకటి పడింది. అన్ని విషయాలు చెప్పమనండి క్లారిఫికేషన్స్ ఇస్తాము. ఈ బిల్లుని గంటల వేగంగా తీసుకునివచ్చాము. రైతుల ప్రాణాలను రక్షించే అవకాశం వుంటుంది. దయచేసి దీని టెక్నిక్యాలిటిస్‌లోకిపోయి ఇంకొక గంట కూడా వేస్టు చేయకుండా రైతుల ప్రాణాలు రక్షిద్దామని, గౌరవ ప్రతిపక్ష సభ్యులను కోరుతున్నాను.

మిష్టర్ స్పీకర్: వారు క్లియర్‌గా చెప్పారు. మీరు డిస్కషన్‌లో చెప్పండి, ఇప్పుడు తెలుగు వర్షన్‌లో   స్మాల్ టెక్నిక్యాలిటీస్‌లో ఉన్న దానిని ప్రభుత్వ ఉద్దేశ్యం  ఏమి ఉన్నది రెవెన్యూ మంత్రిగారు క్లియర్‌గా చెప్పారు. బిల్లుపైన మాట్లాడేటప్పుడు ఏమైనా వుంటే చెప్పండి.  Minister for Revenue will clarify it.

శ్రీ పి. కేశవ్:అధ్యక్షా,  మంత్రి రోశయ్యగారి అనుభవంలో బహుశ  నా వయస్సు కూడా లేదు.  నేను పొరపాటు కూడా చేయవచ్చు, నేను ఈరోజు సభ దృష్టికి తీసుకొని వచ్చింది ఏమంటే బిల్లులోని తెలుగు వర్షన్‌లో సహకార సంఘాలు కూడా కలిపి అని, ఇంగ్లీష్ వర్షన్‌లో సహకార సంఘాలు లేకుండా ఇస్తున్నాము, దానిని మంత్రిగారు క్లారిఫై చేశారు.  ఒక సభ్యుడిగా సభ దృష్టికి తీసుకునివస్తే తప్పు అయినట్లు టెక్నిక్యాలిటీస్ లోకి పోవద్దు అని చెప్పారు.  అసలు  చర్చ ఏ రూపంలో జరగాలి. తెలుగు వర్షన్ మీద చర్చ జరగాలా?  ఇంగ్లీష్ వర్షన్ మీద చర్చ జరగాలా? ఇది  మరీ అన్యాయం,  దయచేసి  ఈ బిల్లును పాస్ చేసే దానికి సమయం కూడా  ఇవ్వడం లేదు. రెండవది ఇందులో  తప్పులు ఉన్నాయని ఎత్తి చూపితే  పట్టించుకోవద్దు అంటే ఎట్లా?  ఇది ముఖ్యమైన  ఇస్యూ.

మిష్టర్ స్పీకర్: దానిని క్లారిఫై చేశారు.

శ్రీ పి. కేశవ్: అధ్యక్షా, ఈ బిల్లువల్ల  ప్రజలకు మరింత మెరుగ్గా సహకారం రావాలని కోరుకుంటువుంటే ప్రభుత్వం మమ్ములను గొంతునొక్కే ప్రయత్నం చేస్తావుంటే ఎట్లా?

MR. SPEAKER: Please sit down.

శ్రీ డి. ప్రసాదరావు: అధ్యక్షా, తెలుగులో చాలా క్లారిటి వుంది సబ్‌క్లాజ్   'డి'   ఒకసారి చూడండి. ''రుణదాత'' అనగా రుణగ్రహీత, ఎవరి నుండి రుణమును అప్పుగా తీసుకొనినాడో లేదా ఎవరి  విషయంలో బాకీ పడినాడో ఆ వ్యక్తి అని అర్థము. మరియు ఈ పదపరిధియందు అతడి వారసులు, శాసనిక ప్రతినిధులు మరియు అసైనీలు చేరియుందురు,. అయితే ఇందులో బ్యాంకింగు రెగ్యులేషన్ చట్టము, 1949 క్రింద స్థాపించిన వాణిజ్య బ్యాంకు లేదా ఆంధ్రప్రదేశ్ సహకార సంఘముల చట్టము, 1964 లేక ఆంధ్రప్రదేశ్ పరస్పర సహాయక సహకార సంఘముల చట్టము, 1995 క్రింద రిజిస్టరైన సహకార పరపతి సంస్థ చేరి యుండదు.

శ్రీ టి.దేవేందర్‌గౌడ్: అధ్యక్షా, మంత్రిగారు నాన్ సీరియస్‌గా ఈ బిల్లు ప్రవేశపెట్టారు. మంత్రులు ఒక బిల్లు ప్రవేశపెట్టేటప్పుడు క్లాజ్ వారిగా చదువుకుని సంతకాలు పెడతారు.

మిష్టర్ స్పీకర్:  వారు దానిని క్లారిపై చేశారు.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్: స్పీకర్‌గారు తమరు కొంచెము అర్థం చేసుకోవాలి, ఎప్పుడైతే చట్టం చేయబడుతుందో, దానియొక్క ప్రభావం ఉండిబోతుంది . ఇందులో వారు చెబుతున్నట్టు  క్లాజ్ 4 ఒకసారి మీరు చూడండి, వారు ఏమి చెప్పారో,సహకార సంఘము లేక రుణదాత లేక వడ్డీ వ్యాపారి నుండి వ్యవసాయము మరియు వ్యవసాయ భూమిసాగు నిమిత్తము తీసుకొనిన లేక బాకీపడిన ప్రతియొక రుణముపై వడ్డీతో సహా ఈ చట్టము ప్రారంభమైన తేదీ నుండి  ఆరు మాసముల కాలావధి వరకు రుణముల చెల్లింపు నిలుపుదలను ప్రకటించవలెను.  ఇక్కడ మీరు చూస్తే  అసలు క్లాజ్ చదవకుండా ఇక్కడకు వచ్చేసి బిల్లు

పాస్‌చేయండి అని చెప్పారు.  ఈ ముఖ్యమైన సమస్యను ప్రభుత్వం నాన్ సీరియస్‌గా తీసుకుంటున్నారు.  అవగాహన లేకుండా ఇక్కడకు వచ్చారు.

శ్రీ డి. ప్రసాదరావు: అధ్యక్షా, సబ్‌క్లాజ్ డి, ఒకసారి చదవి వినిపించమనండి.

(అంతరాయం)

మిష్టర్ స్పీకర్:  మంత్రిగారు చెప్పారు.  ఒక నిమిషం కూర్చోండి, నేను చెబుతాను.

(అంతరాయం)

మ.12.00

SRI T. DEVENDER GOUD:  There is a contradiction between two sections.

MR. SPEAKER:  Please resume your seat.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:  స్పీకర్‌గారూ, వారు క్లాజ్-3 ఒక్కసారి చదవమంటున్నారు.  క్లాజ్-3లో ఒకటి చెప్పి , క్లాజ్-4లో మరొకటి చెప్పి ఈ సభలో బిల్స్ పాస్ చేయాలంటే అసలు ఏ క్లాజెస్ తీసుకోవాలి?  జనం ఏమనుకుంటారు?  కోర్టుకు వెళితే ఈ చట్టం నిలుస్తుందా?

శ్రీ కె. రోశయ్య:  అధ్యక్షా, మేము దీంట్లో దొర్లిన తప్పులుగాని, పొరపాట్లుగాని సరిదిద్దుతూ..................

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

మీరు మాట్లాడుతున్నప్పుడు చాలా జాగ్రత్తగా వింటున్నాము.  మేము చెప్పే మాట విని ఎక్కడైనా పొరపాట్లు ఉంటే సరిదిద్దాలి. దేవేందర్‌గౌడ్‌గారు చదివినది పేజి 12లో క్లాజ్-4 క్రింద ఉన్న విషయం, ''తత్సమయమున అమలునందున్న ఏదేని ఇతర శాసనములో, లేక ఈ చట్టము ప్రారంభమైనప్పటినుండి శాసనమువలె అమలు కలిగియున్నట్టి ఏదేని కాంట్రాక్టు లేక ఇతర పత్రములో ఏమి ఉన్నప్పటికినీ, సహకార సంఘము లేక రుణదాత లేక వడ్డీవ్యాపారినుండి వ్యవసాయము మరియు వ్యవసాయ భూమి సాగు నిమిత్తము తీసుకొనిన లేక బాకీపడిన ప్రతియొక్క రుణముపై వడ్డీతో సహా ఈ చట్టము ప్రారంభమైన తేదీనుండి ఆరు మాసముల కాలావధి వరకు రుణముల చెల్లింపు నిలుపుదలను ప్రకటించవలెను.''  దీనిలో 'సహకారసంఘం' అనే పదం కరెక్ట్ కాదు, దీనిని సరిదిద్దుదామని........................

(తెలుగుదేశం సభ్యులనుండి అంతరాయం)

వినే ఓపిక లేకపోతే ఎట్లా?  మీరు పాయింట్ అవుట్ చేసిన పొరపాట్లనే సరిదిద్దుతామని చెబుతున్నాను.  బిల్లు ఇంగ్లీష్ వెర్షన్‌ను మనం పాస్ చేసుకుందాము.  అంతమాత్రాన ఇంగ్లీష్ వెర్షన్ ఒకవిధంగా, తెలుగు వెర్షన్ ఒకవిధంగా, ఉర్దూ వెర్షన్ ఒకవిధంగా ఉండటాన్ని నేను సమర్ధించటంలేదు.  ట్రాన్స్‌లేషన్‌లో పొరపాటు జరిగింది, దీన్ని సరిదిద్దుదాము.

(ఈ సందర్భంగా తెలుగుదేశం సభ్యులనుండి ''సరిదిద్దుకుని తరువాత రండి'' అనే మాట వినవచ్చింది)

అంటే మీకు ఈ బిల్లు అర్థంకాలేదా? మేమేదో సైలెంట్‌గా ఉన్నామని ఇష్టం వచ్చినట్లు ఎందుకు మాట్లాడతారు? రైతులకు మేలు చేసే సదుద్దేశ్యంతో ఈ రోజు ఈ బిల్లు తీసుకురావటం జరిగింది. ఈ బిల్లు తీసుకురావటంలోని పరమార్ధాన్ని దయచేసి గమనించమని కోరుతున్నాను. డ్రాఫ్టింగ్‌లో ఇంగ్లీష్ సవ్యంగానే ఉన్నదని వారు అంగీకరించారు. ప్రభుత్వంవైపునుండి నా సజెషన్ ఒక్కటే . బిల్లు అవసరమైనది, కాలయాపన చేయటానికి వీలులేదు. రైతులకు ఇంతో అంతో చేద్దామనే సదుద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకువచ్చాము. ఈ బిల్లు ఇంగ్లీష్ డ్రాఫ్టింగ్ సవ్యంగానే ఉన్నది. ట్రాన్స్‌లేట్ చేసేప్పుడు ''సహకారసంఘములు'' అని పొరపాటున వచ్చింది. దానిని డిలీట్ చేయాలి. మొదట బిల్లుపై చర్చ చేయండి. బిల్లు పాస్ చేసే ముందు అఫిషియల్ ఎమండ్‌మెంట్‌తో మీ ముందుకువస్తాము. మీ ఆమోదంతో తీసుకుంటాము.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు: ఈ బిల్లును రెవెన్యూ మినిష్టర్‌గారు ఈ హౌస్‌లో ఇంట్రడ్యూస్ చేశారు. వారు చాలా స్పష్టంగా చెప్పారు. తెలుగు వెర్షన్ కరెక్ట్‌గా ఉందని, చదివి విన్పిస్తున్నానని చెప్పారు. రోశయ్యగారు మాట్లాడుతూ అనుమానం ఉన్నదని, కరెక్ట్ చేసుకుంటామని, ఇంగ్లీష్ వెర్షన్ తీసుకోమని చెప్పారు. బిల్లు ఇంట్రడ్యూస్ చేసింది వారు, కరెక్ట్ చేస్తుంది వీరు. ఇంగ్లీష్ వెర్షన్‌ను కరెక్ట్ చేయండి. 'కోఆపరేటివ్స్' అన్నది ఇంగ్లీష్‌లో కరెక్ట్ చేయండి, అప్పుడు కరెక్ట్ మీనింగ్ వస్తుంది. మనం తెలుగు బాషను ప్రోత్సహించాలి. ముందు తెలుగు వ్రాసుకుని తరువాత దానిని ట్రాన్స్‌లేట్ చేయాలి. మీ ఇద్దరి మధ్య కాన్‌ట్రడిక్షన్స్ ఉన్నాయి. సి.ఎమ్.గారు నవ్వుతున్నారు. ఎవరు కరెక్టో వారికే తెలియని పరిస్థితి ఉన్నది. స్పీకర్‌గారూ, హౌస్ అయోమయంలో ఉన్నది. 'సహకారసంఘములు' అని ఇంగ్లీష్‌లో కూడా పెట్టండి. ఇప్పటికైనా మేము చదివి విన్పిస్తాము. దీనిపై మాకు అభ్యంతరం లేదు. తెలుగు వెర్షన్ ఆమోదించుదాము.

MR. SPEAKER: It is a small technical issue.

శ్రీ కె. రోశయ్య: అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చెప్పిందేమంటే తెలుగులో సవ్యంగానే ఉందని రెవెన్యూ మినిష్టర్‌గారు చెప్పారని చెప్పారు. వారు చదివి విన్పించింది పేజి.11లో 'డి' క్రింద ఉన్న 'రుణదాత' అనేదానికి డెఫినేషన్. దయచేసి రికార్డ్స్ చూడండి. ప్రతిపక్ష నాయకులు ''రాముని తోక పివరుడు ఇట్లనియె'' అంటే ఎట్లా? అది ''రామునితో కపివరుడు ఇట్లనియె''. వారు చెప్పింది పేజి.11లో 'డి'. తమరు ఒక్కసారి రికార్డ్స్ తిరగవేయండి. నేను 12వ పేజీలోని 4వ క్లాజు చదివాను. పేజి.11లోని 'డి' వరకు వారు చెప్పినదాంట్లో తప్పు లేదు. ట్రాన్స్‌లేషన్‌లోని తప్పిదాన్ని అంగీకరించి హుందాగా ఎమండ్‌మెంట్ తీసుకువస్తామని నేను చెప్పాను. 12వ పేజీలోని 4వ క్లాజుకు ఎమండ్‌మెంట్ తీసుకువస్తాము.

SRI GADE VENKATA REDDY: The english version of the Bill which is introduced just now by the Government is correct. As you all know very well that this Bill is a very important one and this is the high time that the Bill has been introduced. For having been introduced this importrant Bill, I admire the Government whole-heartedly. As desired by the Opposition Party, a suitable official amendment to the telugu version of the Bill will be brought forward by the Government. But, as demanded by them, it is not appropriate on their part to postpone the Bill on the pretext of certain technicalities.

SRI H.J. APPAYYA DORA(Tekkali) : Mr. Speaker, Sir, only the substract of the Bill should be taken into consideration but not the sentences and expressions here and there. Even the telugu version of the Bill, you are very kind enough to look into the Bill, is also correct according to me. The substract says "that the Co-operative Societies do not come under the purview of the Bill". The Opposition Party is ignoring the fundamental principles of the Bill. The mistake in telugu version of the Bill be krept into. I request the Opposition Party members that there are many advocates in this august House that only the fundamental principles of the Bill should be taken into consideration. If any mistake is there, while passing the Bill, a suitable official amendment will be brought forward.

మ. 12.10

శ్రీ పి. కేశవ్‌: అధ్యక్షా, ఈ బిల్లును ఇప్పుడే పాస్ చేసుకోండి. మాకు ఎటువంటి అభ్యంతరం లేదు. కాకపోతే కొన్ని విషయాలను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఏమంటే ఈ బిల్లుకు సంబంధించి క్లాజ్ సి,క్లాజ్ డిల యొక్క డెఫినిషన్ల విషయంలో ఇంగ్లీష్ వర్షన్‌కు, తెలుగు వర్షన్‌కు తేడాలున్నాయని ఎత్తి చూపడం మాత్రమేజరిగింది. కొత్తగా వచ్చిన మాలాంటిసభ్యులు ఏవైనా ఇలాంటివిషయాలను సభ దృష్టికి తీసుకువచ్చినప్పుడుపార్టీలకు అతీతంగా దయచేసి వారిని ప్రోత్సహించాలని మనవి చేస్తున్నాను. ఈ బిల్లుకు సంబంధించి తప్పులు ఎత్తి చూపాలనే ఉద్దేశంతో చెప్పడం లేదు.వాస్తవాలను తెలియజేయాలనే ఉద్దేశంతోనే చెబుతున్నాను. క్లాజ్ సి. మరియు క్లాజ్ డి.ల లో సహకార సంఘము అనగా నేమి అన్న దానికి, రుణదాత అన్న దానికి తెలుగు వర్షన్‌లో ఒక డెఫినిషన్ ఇచ్చారు. అదే డెఫినిషన్ ఇంగ్లీష్ వర్షన్‌లో వేరేగా వుంది. అంటే ఈబిల్లు తీసుకురావడంలో ప్రభుత్వ ఉద్దేశమేమిటనేది ఇందులో వివరించారు. ఇక సబ్జెక్టులోకి వస్తే ఈ బిల్లుకు సంబంధించి తెలుగు వర్షన్ కరెక్ట్ అన్న భావన మాకుంది. ఈ బిల్లును ఏ ఉద్దేశంతో తీసుకువచ్చారన్న విషయానికి సంబంధించి వివరించడంలో ఒకతప్పు వుందని మేమంటే అది తప్పు కాదంటున్నారు. కొంతమంది ఇంగ్లీష్ వర్షన్‌గురించి ప్రస్తావిస్తున్నారు.The definition itself is missing. There is a whole lot of definition which is included in telugu version while it is ignored in english version of the Bill. దయచేసి ఏది తప్పు, ఏది కరెక్ట్ అనే విషయం తెలియాలి. It is not that we are not interested in supporting this Bill. We are very much in favour of this Bill. But, the only thing is that we want the Government to bring in a suitable official amendment to the telugu version of the Bill. కాబట్టి ఈ బిల్లు మీద వ్యూస్ గురించిమా పార్టీలోని పెద్దలు మాట్లాడతారు. కాబట్టి నేను ఎత్తి చూపిన తప్పులనుదయచేసి సహృదయంతో అర్థం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ సి.నర్సి రెడ్డి: అధ్యక్షా, సభలో ఒక బిల్లును ప్రవేశపెట్టి దానిని పాస్ చేయడంలో రెండు స్టేజెస్ వుంటాయి. మొదటిది ఇంట్రడక్షన్, రెండవది కన్సిడరేషన్. ఇప్పుడు మంత్రి గారు ఈ బిల్లును ఇంట్రడ్యూస్ మాత్రమే చేస్తున్నారు. ఇంట్రడ్యూస్ చేసేటప్పుడే ఇంత చర్చ జరగడం సమంజసం కాదు.కన్సిడరేషన్ టైమ్‌లో డీటెయిల్డ్‌గా చర్చించవచ్చు. కాబట్టి ఈ బిల్లును ఇంట్రడ్యూస్ కానివ్వాలని కోరుతున్నాను.

శ్రీ కె.రోశయ్య: అధ్యక్షా, మిత్రులు అవతలి వైపు నుంచి లోపాలు ఎత్తి చూపినందుకు కోపం లేదు కదా వాటిని ఆహ్వానిస్తున్నాము. వారు ఒక తప్పు గురించి మాత్రమే రైజ్ చేశారు. అదేవిధంగా తెలుగు వర్షన్‌కు సంబంధించి పేజి 11లో క్లాజ్ ఇ. అనే చోట "రుణము" అను పద పరిధి యందు నగదు రూపములో గానీ లేక వస్తు రూపములో గానీ ఎవరేని వడ్డీ వ్యాపారి లేక సహకార సంఘము ....... ఇది కూడా పొరపాటుగా పడింది. దీనిని కూడా అమెండ్ చేయవలసిన అవసరముంది. ఇది ఇంగ్లీష్ వర్షన్‌లో సవ్యంగా వుంది. తెలుగు ట్రాన్స్‌లేటెడ్ కాపీలో ఇది తప్పుగా వుంది. కాబట్టి దీనిని కూడా సరిదిద్దుకోవాలి. ఈ విధంగా క్లాజ్ సి, డి, ఇ లలోని తప్పుల గురించి ఇప్పుడు ఇతరత్రా చర్చ లేకుండా ముందు మనం బిల్లు పెడదాము.

శ్రీ ఎన్ నర్సింహయ్య: అధ్యక్షా, ఈ బిల్లుకు సంబంధించి మేము అమెండ్‌మెంట్స్ ఇచ్చి యున్నాము. ఇప్పటివరకు టెక్నికాలిటీస్ గురించే చాలా చర్చ జరిగింది. ఒక్క నిమిషం లేట్ అయినా వందల ఆత్మహత్యలు జరిగే ప్రమాదముందని మంత్రి గారు కూడా అంటున్నారు. కాబట్టి మీరు కోఆపరేటివ్ బ్యాంకులు, కమర్షియల్ బ్యాంకుల అప్పులనుంచి రైతులను మినహాయిస్తారా? దాని గురించి కూడా చెబితే ఈ బిల్లుకు స్పష్టత వుంటుంది. ఆ విధంగా చేయకపోతే ఈ బిల్లు తీసుకొచ్చి ఏం ప్రయోజనముండీ?

MR. SPEAKER: This Bill is a very important Bill, therefore I request that let us go for discussion.

శ్రీ వై. రామకృష్ణుడుః అధ్యక్షా, బిల్లులో డిఫెక్ట్స్ వున్నాయని గవర్నమెంటే ఒప్పుకుంది. తెలుగువర్షన్‌ను కన్సిడరేషన్‌లోకి తీసుకోవాలని మా డిమాండ్. ఎందుకంటే కోఆపరేటివ్ బ్యాంక్ లోన్స్‌ను కూడా ఈ బిల్లు పరిధిలోకి ఇన్‌క్లూడ్ చేసినట్లయితే లక్షలాది మందికి ఉపయోగం వుంటుంది. వాటిని ఎక్స్‌క్లూడ్ చేస్తే ఎవరికీ ఉపయోగం వుండదు. దీసీజ్ అవర్ సజెషన్, దీసీజ్ అవర్ డిమాండ్.

శ్రీ ఎన్.చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, రోశయ్య గారే బిల్లులో డిఫెక్ట్స్ వున్నాయని ఒప్పుకున్నారు. డెఫినిషన్స్‌కు సంబంధించి ఇంగ్లీష్ వర్షన్‌లో ఒకటి, తెలుగు వర్షన్‌లో మరొకటి వున్నాయని చెప్పారు. నర్సింహయ్య గారేమో బిల్లులో స్పష్టత లేదన్నారు. రెవిన్యూ మినిస్టర్ గారి ఉద్దేశం సహకార సంఘాలకు కూడా ఇవ్వాలని. మా ఉద్దేశం కూడా అదే. అయితే ఫైనాన్స్ మినిస్టర్ గారేమో ఇందుకు ఒప్పుకోవడం లేదు. ఎందుకంటే డబ్బులు పోతాయి కాబట్టి వారు వద్దంటారు. రెవిన్యూ మినిస్టర్ గారు ఉదారంగా వున్నారు. ఆర్థిక మంత్రి గారు అలా వద్దంటున్నారు. ముఖ్యమంత్రి గారేమో మౌనంగా వున్నారు. అధ్యక్షా, ఇది మీ వ్యవహారం కాదు. ప్రభుత్వ వ్యవహారం . కాబట్టి వారే చెప్పాలి. ఎవరైతే ఈ బిల్లు ఇంట్రడ్యూస్ చేశారో వారికి ఆబ్జెక్టివ్స్ పూర్తిగా తెలియవు. ఈ బిల్లులో క్లారిటీ లేదు. కాబట్టి ఈ బిల్లును రేపు తీసుకోండి. సహకార సంఘాలను, బ్యాంకులను ఇన్‌క్లూడ్ చేయాలనిమేము కూడా కొన్ని అమెండ్‌మెంట్స్ మూవ్ చేస్తాము.

MR. SPEAKER: Only with regard to english version of the Bill, let us discuss. The Government has also clarified the issue very clearly.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావుః అధ్యక్షా, నాకు ఒక ధర్మ సందేహం వచ్చి మీ సలహా అడుగుతున్నాను. తెలుగు వర్షన్ ఆధారం చేసుకొని మాట్లాడాలా లేక ఇంగ్లీష్ వర్షన్ ఆధారం చేసుకొని మాట్లాడాలా?

MR.SPEAKER: With regard to english version of the Bill, let us discuss.

శ్రీ సిహెచ్.రాజేశ్వర రావుః అధ్యక్షా, నాకు గుర్తున్నంతవరకు బిల్లు ఇంగ్లీష్‌లో వుంటుంది. దానికి సంబంధించిన ట్రాన్స్‌లేటెడ్ కాపీని ఆధారం చేసుకోకుండా ఇంగ్లీష్ ప్రతిని ఆధారం చేసుకునే బిల్లుపై మాట్లాడాలని స్పీకర్ గారు కొన్ని సందర్భాలలో రూలింగ్ కూడా ఇచ్చారు. మనం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ్యులం కాబట్టి, తెలుగే మన రాష్ట్రానికి మూలం కాబట్టి మన శాసనసభలో బిల్లులను తెలుగులోనే ఒరిజినేట్ చేసి ఇంగ్లీష్‌లోకి ట్రాన్స్‌లేట్ చేసుకోవచ్చు. ఆ విధంగా మార్పులు చేయవలసిన అవసరాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించి ఇకముందు ఇంగ్లీష్ నుంచి తెలుగులోకి తీసుకోకుండా సెక్రటేరియట్‌లోనే బిల్స్ డ్రాఫ్టింగ్‌తెలుగులోనే చేసి ఆ తరువాత ఇంగ్లీష్‌లోకి ట్రాన్స్‌లేట్ చేసే విధంగా అమలు చేస్తే బాగుంటుందని మనవి చేస్తూ ఈబిల్లుకు సంబంధించి ఇంగ్లీష్ ప్రతిని ఆధారం చేసుకొనే మాట్లాడతాను. టెక్నికాలిటీస్ అనే సందర్భం వచ్చినప్పుడు ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ బిల్లు ద్వారా ఏ ఉద్దేశాన్ని సాధించాలని అనుకుంటుందో ఆ ఉద్దేశానికి విఘాతం కలగకుండా, అపార్థం జరగకుండా, విరుద్ధమైన అర్థాలు రాకుండా వున్నప్పుడు అది టెక్నికాలిటీ కాదు. అది సబ్‌స్టాన్షియల్.

మ.12.20

బిల్లు యొక్క ఉద్దేశ్యానికి నష్టం కలిగించే విధంగా వుంది కాబట్టి ఇంతకు ముందు జరిగిన చర్చ సబ్‌స్టాన్షియల్ ఇష్యూ కావున దాన్ని టెక్నికల్ అని తీసేయడానికి వీలు లేదు. దీనికి సంబంధించి ప్రభుత్వం బాధ్యత తీసుకున్నది కాబట్టి తెలుగు వెర్షన్‌లో సవరిస్తారా, లేక ఇంగ్లీష్‌లో సవరిస్తారా అన్నది వాళ్ల ఇష్టం . అందులో ఉన్న సబ్‌స్టాన్స్‌ను దృష్టిలో ఉంచుకునే ఈవిధంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ సభా సమావేశానికి ముందు పోయిన సభలో మనం చర్చించుకున్నాం . రాష్ట్ర వ్యాప్తంగా రైతాంగం రుణ భారాన్ని భరించలేక , సహజంగా, సాధారణంగా వచ్చిన ఆర్థిక ఈతిబాధలు ఈదలేక, అనేకానేక సమస్యలతో సతమతమ వుతూ, మానసికంగా కృంగిపోతూ, తన భార్యాబిడ్డల భవిష్యత్తు గురించి ఆలోచించలేక, ఏమాత్రం ఆత్మవిశ్వాసం నిలుపుకోలేక, అనేక సందర్భాలలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఇది వరకు ఎన్నడూ లేని విధంగా ఈ ఆత్మహత్యలు రోజురో జుకు పెరిగిపోతుండడం మనకందరికీ బాధాకరం . రాజకీయాలకు అతీతంగా, రాష్ట్ర వ్యాప్తంగా మనమంతా కూడా గ్రామ సీమల్లో ప్రజల మధ్య ఉండే వాళ్లం, అత్యంత బాధాకరమైన ఈ పరిణామాలు రోజురోజుకు ముంచుకొస్తున్నాయి, ఇవి ఏమాత్రం తగ్గ కుండా మరింత మరింతగా పెరుగుతుండడం చాలా దురదృష్టకరం . దీనికి అందరమూ బాధ్యత వహించవలసిందే. యావత్ ఆంధ్రదేశం, యావత్ భారతదేశం, అందరమూ కూడా ఈ పరిణామాలను అరికట్టడానికి కృషి చేయవలసిందే. అందరికంటె మించి పరిపాలన చేస్తున్న ప్రభుత్వం, అధికారంలో ఉన్న ప్రభుత్వం దీనిపై తీవ్రంగా ఆలోచించి అత్యంత సాహసోపేతమైన చర్యలు తీసుకుని దీన్ని అరికట్టడానికి ప్రయత్నం చేయవలసిన అవసరం, అగత్యం ఉందని ఆనాడు కూడా మనవి చేశాం . మళ్లీ ఈనాడు అటువంటి పరిణామాలనే చూస్తుంటే చాలా చాలా బాధాకరంగా ఉంది.

ఆత్మహత్యలు చేసుకున్న రైతుల వివరాలు చూస్తే, మా కార్యాలయం లెక్కల ప్రకారం గాని, ప్రతి చోటా అక్కడ ఉండే స్థానిక అధికారులు, పోలీసు అధికారులు, ఎంఆర్ఓలు లేదా కలెక్టర్లు ఇచ్చిన లెక్కల ప్రకారమే చెబుతున్నాను, ఈనాటి వరకు ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి మొత్తం 446 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఇది రాజకీయాలలోకి అడుగుపెట్టే సందర్భం కాదు . మానవులుగా, ఈ రాష్ట్ర ప్రముఖులుగా , ప్రజాప్రతినిధులుగా మనమంతా కూలంకషంగా చర్చించి, ఏకాభిప్రాయానికి వచ్చి సమస్యకు పరిష్కారం కనుక్కునే సందర్భం ఇది. జిల్లాల వారీగా చూస్తే, శ్రీకాకుళం–1, విజయనగరం – 2, విశాఖపట్నం – 3, తూర్పు గోదావరి – 12, పశ్చిమ గోదావరి – 13, కృష్ణా – 18, గుంటూరు – 37, ప్రకాశం – 11, నెల్లూరు – 22, చిత్తూరు – 18, కడప – 15, అనంతపురం – 32, కర్నూల్ – 31, మహబూబ్‌నగర్ – 31, రంగారెడ్డి – 11, మెదక్– 32, నిజామాబాద్ – 24, ఆదిలాబాద్ – 15, కరీంనగర్ – 46, వరంగల్ – 31, ఖమ్మం – 14, నల్గొండ – 27 ఈ విధంగా మొత్తం 446 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా పరిశీలిస్తే ఆకలి చావు లకు గురైన చేనేత కార్మికులు మరో 35 మంది ఉన్నారు. ఈ ఆకలి చావులు గాని, ఆత్మహత్యలు గాని, ఈ కరువు భారం, రుణ భారం మోయలేక దాని మూలంగా మొత్తం 481 మంది చనిపోయిన పరిస్థితులున్నాయి. ఇటువంటి వాళ్లకు యుద్ధ ప్రాతిపదిక మీద సహాయం చేస్తాం, తక్షణ సహాయం చేస్తాం, హెల్ప్ లైన్ పెట్టాం, బాధలు నివారిస్తున్నాం, తిరిగి రుణాలు ఇస్తున్నాం, దురదృష్టకరమైన పరిస్థితిని మారుస్తున్నాం, ప్రత్యేక ప్యాకేజీని ఇస్తున్నామని పోయిన సమావేశంలో ముఖ్యమంత్రి గారు సమాధానం చెప్పారు. ఈనాటికి మొత్తం 481 మంది రాష్ట్ర వ్యాప్తంగా చనిపోతే, కేవలం 108 మందికి మాత్రమే సహాయ ప్యాకేజీని అందించింది ఈ ప్రభుత్వం . ఇంకా చాలా మందికి అందజేయలేదు. ఇక్కడ ప్రత్యేకించి ఒక విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకరావలసిన అవసరం ఉంది. అనుభవంతో చెబుతున్నాం, నా నియోజకవర్గంతో సహా చాలా ప్రాంతాలలో చూస్తున్నాం . చనిపోతున్నపుడు కొంతమంది చిట్టీలు, ఉత్తరాలు వ్రాస్తున్నారు. ఫలానా వారికి నేను ఇంత బాకీ ఉన్నాను, ఈ రుణ భారం భరించలేకపోతున్నాను, మానసికంగా కృంగిపోతున్నాను అని ఉత్తరాలు వ్రాసి చనిపోయిన వాళ్లున్నారు. ఈ విష యాన్ని మృతుల భార్యా బిడ్డలు కూడా చెబుతున్నారు. ఇంత దయనీయమైన, అమానుషమైన కష్టాలు, బాధలు అనుభవించి చాలా బాధతో ప్రాణాలు వదలిపెట్టారని చెబుతుంటే, చూస్తుంటే మనకు దుఃఖం రాకుండా మానదు. అటువంటి పరిస్థితుల్లో ఒక మనిషి చనిపోతే – ఆకలి వల్ల కాదని, రుణ భారం వల్ల కాదని, కుటుంబ సమస్యల వల్లనో, కుటుంబంలో ఏదో అన్యాయం జరి గిందనో , మరొకటనో విశ్లేషించి అక్కడున్న అధికారులు, ముఖ్యంగా కలెక్టర్ వరకు దాన్ని పరిశీలించి చాలా మందిని ప్రభుత్వం ఇచ్చే ప్యాకేజీనుంచి తప్పించడానికి , వాళ్లను ప్రక్కన పెట్టడానికి , వాళ్ల జీవితాల గురించి బాధ్యత లేకుండా నిర్దాక్షిణ్యంగా వ్యవహ రించి వాళ్లకు ఈ డబ్బులు రాకుండా ఇచ్చిన రిపోర్టులు కూడా వున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వానికి ఒక మనవి చేస్తు న్నాను . ఇందులో ఒక్క మనిషిని కూడా తప్పించడానికి వీలు లేదు. వాళ్లందరూ కూడా అభాగ్యులు, నిర్భాగ్యులు. ఈ సమా

జంలో పరిణామ క్రమంలో చేసిన తప్పిదాల ఫలితంగా, ఎవరికి ఎంత బాధ్యత వుందో చరిత్ర నిర్ణయిస్తుంది గాని, అనేకులు అన్యాయమై పోయారు. కాబట్టి ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీ చనిపోయిన వారందరికీ, ఎవరికి సంబంధించైతే రికార్డులు, పోస్ట్ మార్టం రిపోర్టులున్నాయో, వారికి తక్షణమే అందజేసే విధంగా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని కోరుతున్నాను. చనిపోయిన వారందరికీ ప్యాకేజీ వర్తించే విధంగా అనుమతించేలా ఉత్తర్వులు జారీ చేయాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఈ పరిణామాలను అరికట్టడానికి, రుణ భారాన్ని తగ్గించడానికి , రుణ భారంతో సతమతం కాకుండా , ఆత్మవిశ్వాసం కోల్పోకుండా ధైర్యంగా బ్రతకడానికి ఈ బిల్లు దోహదపడుతుందని చెబుతున్నారు. రుణాలు ఇచ్చేవారు రైతులను వేధిస్తున్నారు, ఆవిధంగా ఇబ్బంది పెట్టే సందర్భంగా ఈ బిల్లున్నట్లయితే ప్రభుత్వం జోక్యం చేసుకుని, కలెక్టర్రో, పోలీసులో ఎవరో ఒకరు జోక్యం చేసుకుని, సదరు రైతు ఆత్మవిశ్వాసాన్ని, ధైర్యాన్ని కాపాడుతారని, వారి మీద తీసుకొచ్చే ఒత్తిడిని నివారించగలుగుతారనే ఉద్దేశ్యంతో ఈ బిల్లు తీసుకరావడం జరుగుతోందని ఇందులో చెప్పడం జరిగింది. అధ్యక్షా, నేను కూడా చాలా బిల్లులను చూశాను. ఈ బిల్లు యొక్క డ్రాఫ్టింగు పద్ధతిని చూస్తుంటే , ఏ ఉద్దేశ్యంతోనైతే ప్రభుత్వం ఈ బిల్లును పెట్టిందో ఆ ఉద్దేశ్యం సాధ్యపడేలా లేదనే విషయం ఇక్కడ స్పష్టం అవుతోంది. దీనికి సంబంధించి ఇంతకు ముందు జరిగిన చర్చ ఒక సూచిక మాత్రమే, ఇంకా చాలా చాలా పద్ధతుల్లో ఈ బిల్లులోని ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని సార్థకత చేసుకోకుండా ఉండడానికే పెట్టార నిపిస్తోంది. నిర్బంధం చేసే వాళ్లకు ఈ బిల్లు భయాన్ని కలిగిస్తుందని, భయపడి ఆత్మహత్య చేసుకునే వాళ్లకు ధైర్యం కలిగిస్తుందని చెప్పారు. కాని తద్విరుద్ధంగా పరిణామాలు ఏర్పడే విధంగా ఈ బిల్లు డ్రాఫ్టింగ్ చేయబడింది. ఏదో మేము ప్రతిపక్షం లో ఉండి చర్చిస్తున్నామని చెబితే లాభం లేదు. మీకు మీరుగా ఆలోచించుకోవాలి. ఇంతకు ముందు మా గౌరవ సభ్యులు చెప్పారు. ఒక బిల్లు డ్రాఫ్ట్ చేయాలంటే దానికి ఎంతో బాధ్యతగా, కూలంకషంగా చర్చించి, సరైన పదజాలాన్ని ఉపయోగించి అనుకున్న లక్ష్యాన్ని సాధించేలా ఉండాలి. కాని అటువంటి ఎక్సర్‌సైజ్ చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయలేదనే విషయం ఇక్కడ స్పష్టంగా కనబడుతోంది. బిల్లుకు సంబంధించి ఈరోజు మాకు సర్క్యులేట్ చేసిన కాపీలో ఇంగ్లీష్ వెర్షన్ లో మొదటి పేజీ చూస్తే, డెఫనిషన్ తర్వాత వచ్చిన a, మరియు b clauses లో Act 7 of 1964 కు సంబంధించి తీసుకుంటే 'agricultural land means land used for'.... అని చెప్పారు. అదలా ఉండనీయండి. In clause 'c' "Creditor" means a person but does not include a Commercial Bank established under the Banking Regulation Act, 1949 or a Co-operative Credit institution registered under the Andhra Pradesh Co-operative Societies Act, 1964 or the Andhra Pradesh Mutually Aided Co-operative Societies Act, 1995 from or in respect of whom the debtor has borrowed or incurred a debt and includes his heirs, legal representatives and assigns; ఈ క్రెడిటర్ అనే పదాన్ని వివరించడానికి 'a person' అని చెప్పారు. ఆ పర్సన్ మాత్రం – సహకార బ్యాంకులు కావు, వాణిజ్య బ్యాంకులు కావు, మరొక సంస్థ కాదు, ఇది కాదు అది కాదని నెగటివ్ డెఫనిషన్ ఇచ్చారే తప్ప అసలు ఆ క్రెడిటర్ ఎవరు? డెఫనిషన్‌లో 'creditor is a person' అని అన్నారు. క్రెడిటర్ అంటే ప్రతిపక్ష నాయకులా, స్పీకర్ గారా, లేక మరొకరా? అనేక పద్ధతుల్లో క్రెడిటర్స్ ఉన్నారు, రిజిస్టర్డ్ ఉన్నారు, లైసెన్స్ పొందిన వారున్నారు, లైసెన్స్ పొందని వారున్నారు, స్నేహితులున్నారు, ఆప్త బంధువులున్నారు . ఇన్ని రకాలుగా ప్రైవేటు అప్పులు అందజేసే వ్యక్తులున్నపుడు వాళ్లకు సంబంధించి – ఇందు మూలంగా వాళ్లు ఇచ్చిన రుణాలు మళ్లీ చెల్లించడానికి వీలు లేదు, ఒత్తిడి చేయడానికి వీలు లేదు ఆరు మాసాల వరకు – అని అన్నారు. ఎవరి గురించి చెబుతున్నారు, ఎవరు ఆ క్రెడిటర్?

మ.12.30

ఏ చట్టంలో , ఏ శాస్త్రంలో ఉంది? What is the source of law? రాజ్యాంగంలో లేదా? ఇతర చట్టాలలో లేదా? ఇతర చట్టాలలో క్రెడిటర్ అంటే వేరు వేరు అర్థాలున్నాయి. ఈ బిల్లులో పెట్టేటప్పుడు ఫలానా చట్టంలో ఫలానా భాషలో అని పేర్కొనేవారే. క్రెడిటర్ తప్ప ఇంకొకరు కాదని చెప్పేవారే? మీకు కావలసిన సహకార సంఘాన్ని కాదని, బ్యాంకుని కాదని ఎవరినైతే తప్పించుకుందామని ఉద్దేశ్యంతో ఉన్నారో వారు మాత్రమే కాదు, మిగతా వ్యక్తి అన్నారు. ఎవరా వ్యక్తి? పెద్ద ప్రశ్నార్థకమైన డ్రాఫ్ట్.

పేదవారికి ఎవరెవరు ఏ విధంగా ఇచ్చారో అనుకూలంగా అర్థం రావచ్చు, వ్యతిరేకంగా అర్థం రావచ్చు. ఈ బిల్లు తయారుచేసేటప్పుడు ఏ మాత్రం ఆలోచన చేసినట్టుగా కనపడలేదని మనవి చేస్తున్నాను. మనీలెండర్ అంటే అనే దానికి ఇందులో ఒక పేరు పెట్టారు. మనీలెండర్ అంటే అనేక అర్థాలున్నాయి. Money Lender means a person but it is not these people. అంటే క్రెడిటర్ అంటే ఒక పర్సన్, మనీలెండర్ అంటే ఒక పర్సన్ but not my people. ఏమిటి మీ ఉద్దేశ్యం? ఎందుకు సమగ్రమైన చట్టం కాదు? ఎందుకు సవివరమైనది కాదు? మీ ఆందోళన ఏమిటి? ఏదో ఒక చట్టం చేసి జరిగిపోయిందని చెప్పి ప్రచారం చేయడానికా? దుర్మార్గులో, మేలైన సన్మార్గులో, దయనీయమైన పరిస్థితిలో ఉన్న పేదవారి మీద రుణ భారంతో క్రుంగిపోతున్న మనుష్యులో, ఆత్మవిశ్వాసం కోల్పోతున్న మనుష్యులనో రక్షించడానికి ప్రయత్నం చేస్తున్నారా? ఎవరు వారు? ఏ విధంగా , ఏ పద్ధతులలో మీరు ఊహించారు? కేవలం పర్సన్ అని రెండు చోట్ల అన్నారు. ఆ మనుష్యులు ఎవరు? క్రెడిటర్ అంటే పర్సన్, మనీ లెండర్ అంటే పర్సన్ అని అన్నారు. మిగతా వారు కాదని అన్నారు తప్ప దేని గురించి అనేది మీరు వివరించలేదు. 'Moratorium' means a legal authorisation to a debtor to postpone payment for a certain time. ఇక్కడ ప్రతి పదం చర్చనీయాంశం . చాలా మంది లాయర్స్ ఉన్నారు. దీనిని ఏ విధంగా అర్థం చేసుకుంటున్నారు? సెక్రటేరియట్‌లోని లా డిపార్ట్‌మెంట్‌లో డ్రాఫ్టింగ్ విభాగం ఉంది. అక్కడ కూడా చర్చించారో, లేదో తెలియదు. 'Moratorium' means a legal authorisation to a debtor to postpone payment for a certain time. డెటర్ అంటే ఒక పర్సన్ అని అన్నారు. వారిని ఆథరైజ్ చేస్తున్నామని అన్నారు. నిజమే టెక్నికల్‌గా లీగల్ ఆథరైజేషన్ ఎవరికి? ఏ వ్యక్తికి? సంస్థకా? ఏ పరిస్థితులలో, ఎంత కాలం? దానికి సంబంధించిన నిర్వచనం అక్కర్లేదా? వివరణ అవసరం లేదా? ఎయిమ్స్ అండ్ ఆబ్జక్టివ్స్ లేవు. రక్షించడానికి చూశామన్నారు. రాజ్యాంగంలో డైరెక్టివ్ ప్రిన్సిపుల్స్ గురించి ఆర్టికల్ 46లో ఉందని, ఎలాంటి పరిస్థితులలో చట్టాలు చేయాలో చెప్పారు తప్ప నిర్దిష్టమైన బాధతో ఉన్న రైతాంగానికి సహకరించడానికి మీరు చేసిన నిర్వచనంలో కాని క్లాజెస్‌లో కాని నిర్దిష్టమైన ప్రయోజనం కనపడలేదు. ఈ విషయం మీకు తెలియంది కాదు. Declaration of Moratorium గురించి ఈ డెఫినిషన్ ఇచ్చారు. ఎవరు ఇక్కడ? Clause 4 is defined as "Notwithstanding anything contained in any other law for the time being in force or any contract or other instrument having the force of law with effect from the commencement of this Act, every debt borrowed or incurred and including interest thereon for the purpose of agriculture and cultivation of agricultural land from a creditor or a money lender, a moratorium shall be declared for a period of six months from the date of commencement of this Act."

కాంట్రాక్ట్ లేదు. ఈ సభ్యులందరికి తెలుసు. తెలియంది కాదు. రిజిస్టర్‌లో కౌలుదార్ల పేరు ఎలా రిజిస్టర్ కాదో, అప్పు ఇచ్చే వాడి దగ్గర ఇచ్చే వాడి పేరు, తీసుకునే వాడి పేరు ఉండదు. రిజిస్ట్రేషన్ లేదు, అగ్రిమెంట్ లేదు. ప్రానోట్ లేదు. తెల్ల కాగితం మీద నల్ల గీతల్లాగా ఉంది. బంధువనో, స్నేహితుడనో, వ్యాపారస్తుడనో ఉద్దేశ్యంతో అప్పు ఇచ్చి, పంట పండితే ఇస్తాడనే విశ్వాసంతో అప్పు ఇచ్చే వారు నూటికి తొంభై మంది ఉంటారు. దానిని నిర్వచించలేదు. ఈ చట్టాన్ని చూసిన తరువాత లక్ష రూపాయలు అప్పు తెచ్చిన వ్యాపారస్తుడు నా నియోజక వర్గంలో వ్యాపారస్థులతో చర్చించి వచ్చాను. వ్యాపారి దగ్గర అప్పు తెచ్చుకున్న వారు ఇరవై మంది ఆయన మాకు ఇవ్వలేదని మేము తీసుకోలేదని చెప్పారు. మేము స్నేహితులుగా ఉన్నామని చెబుతున్నారు. ఏమైనా ఇబ్బందులు వస్తాయేమోనని ఆ విధంగా చెబుతున్నారు. 23 శాతం మందికి మాత్రమే ఇనిస్టిట్యూషనల్ క్రెడిట్ ఉంది. 73 శాతం మందికి ప్రయివేటు క్రెడిట్ ఉంది. దానిలో లైసెన్సు ఉన్న వారు ఐదు శాతం మంది కూడా ఉండరు. లైసెన్సు లేకుండా స్నేహితులనో, బంధువులనో ఉంటే దానిని దేని ఆధారంగా అప్లై చేస్తారు? అప్పుడు మారటోరియం వర్తిస్తుందని చెప్పరా? మారటోరియం గురించి పర్సన్, డెటర్ గురించి పర్సన్ అని అన్నారు ఎలా? వారు దొరికిచ్చుకునే మార్కెట్ లేదు. భాషా యుక్తంగా వ్రాశారు. వడ్డీ వ్యాపారస్తుల్లో దోపిడీలో బాగా అనుభవం ఉన్న వారు, అర్థం చేసుకొని కొంతమంది జాగ్రత్తగా వ్రాశారు. ఎవరు దొరకకుండా పట్టుకోకుండా శిక్ష వేయడానికి వీలు లేకుండా తప్పించడానికి ప్రయత్నం చేద్దామంటే, దయనీయమైన పేద రైతు ఎక్కడకు వెళ్లాలి? అతను ఈ చట్టం తయారు చేసిన అసెంబ్లీకి వస్తారా? మీరు దీనిని ఆమోదించారు కదా దీని అర్థమేమిటి అంటే, దీని భావమేమి తిరుమలేశా అని మిమ్ములను మేము అడగాలి. ఉద్దేశ్యం ప్రాపర్‌గా ఉండాలి. ఇదెంత లోపభూయిష్టమైన డ్రాఫ్టింగ్? ఉద్దేశ్యం ప్రస్ఫుటంగా ఉంటే లక్ష్యం ప్రస్ఫుటంగా ఉంటే గమ్యం అనే

లక్ష్యం ఉంటే, మనస్సు ఉంటే మార్గం ఉండేది. మనస్సు లేదు. క్రెడిటర్ ఎవరో? డెటర్ ఎవరో? మారటోరియం అంటే ఏమిటో? అంగట్లో పెట్టి కూర్చుంటే ఇది చట్టం కాదు. ఇది ఒక నవ్వులాట క్రింద పోయే కాగితం తప్ప ఇంకొకటి కాదు. దయనీయమైన కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఆయుధంగా ఉపయోగపడే పరికరం కాదు. ఏ డెఫినిషన్‌లో ఏ ప్రాంతంలో ఎక్కడ చెప్పారు? ఎవరు నిర్ధారణ చేస్తారు? రాజ్యాంగంలో చెప్పాలి. మేస్ పార్లమెంటరీ ప్రాక్టీస్ కాని కౌల్ అండ్ షక్దర్‌లో కాని చెప్పారా? చట్టం అనేది నిర్దిష్టంగా ఉండాలి. ప్రతి క్లాజ్, సెక్షన్, అందులో ఉపయోగించే ప్రతి పదము లక్ష్యాన్ని సాధించే దిశలో ఆచి తూచి సక్రమంగా వినియోగించి ఆ లక్ష్యాన్ని సాధించాలి తప్ప మీరు ఒప్పుకునే లక్ష్యాన్ని సాధించే ఉద్దేశ్యంతో వ్రాయబడలేదు. దీనిలో భౌగోళిక చర్చ ఏమి ఉంది? Effect of other Laws and Power to remove difficulties అన్నారు. ఇంతసేపు మాట్లాడి , ప్రయోజనం లేనటువంటి బిల్లు మీద ప్రసంగించడం అంటే నిష్ప్రయోజనంగా భావిస్తాను.
మ. 12.40

ఏమైనా సాధించి ఈ శాసనసభ ద్వారా ప్రజలకు సహకరిద్దామంటే అందులో ఏ మాత్రం కూడా నేతి బీరకాయలో వలె నెయ్యి లేదండి. ఈ నాటి పరిస్థితులలో ప్రజలకు సహకరించలేకపోవడం చాలా దురదృష్టకరం. ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని నమ్ముకుందాము. అప్పులు ఇచ్చినవారిని వత్తిడి చేయకుండా, అప్పులు పుచ్చుకున్న వారిని భయకంపితులను చేసి, వారు ప్రాణాలు కోల్పోయే దశలో వున్నందున ఈ రోజున ప్రభుత్వం దానికి ఏమి ప్రత్యామ్నాయం ఇచ్చింది? మీరన్నట్లుగా వీరందరూ అప్పులు చేసి, ఆపివేశారని ఊహించుకుందాము. ఎన్ని వేల కోట్లు నిలిపివేశారు? దాదాపు 23 వేలు లేదా 25 వేల కోట్ల రూపాయలలో ప్రైవేటు లోన్స్, కోఆపరేటివ్ క్రెడిట్ లోన్స్ చాలా తక్కువగా 8 వేల కోట్ల రూపాయలు మాత్రమే వున్నాయి. 24,25 వేల కోట్ల రూపాయలలో మూడు రెట్లు ఇన్‌స్టిట్యూషనల్ లోన్స్, ప్రైవేటు లోన్స్ వున్నాయని మీకందరకూ తెలుసు.

ఈ రోజు చాలా మంది కోఆపరేటివ్, ప్రైవేటు, క్రెడిట్, కమర్షియల్ లోన్స్ వలన బాధపడుతున్నారు. కలెక్టరు కూర్చుని ఒక వ్యక్తి కేవలం వ్యాధితో చనిపోయాడా, కోఆపరేటివ్, కమర్షియల్ బ్యాంకుల రుణం వలన, ప్రైవేటు లోన్స్ కారణంగా చనిపోయాడా అని విశ్లేషించడం తగునా?

ఒక కుటుంబీకుడు, ఒక రైతు నలుగురి జీతాలు చెల్లిస్తున్నాడు. కుటుంబంలో ఇబ్బందులనేవి వుంటూ వుంటాయి. కొడుకు చదువు కావచ్చు, బిడ్డ పెండ్లి కావచ్చు లేదా భార్య ఆరోగ్యానికి సంబంధించి కావచ్చు. ఎన్నో కారణాల వలన ఆయన 1, 2 లక్షలు అప్పు పడిన పరిస్థితులలో ఆత్మహత్య చేసుకుంటే, దానిని విశ్లేషణ చేసి వ్యవసాయం అప్పు వలన అందులోనూ ప్రైవేటు వారి అప్పువలన చనిపోతేనే ఈ చట్టం వర్తిస్తుందా? చట్టం వర్తించిన వారికి ఇవ్వడానికి కూడా డబ్బు లేదా? ఇటువంటి పరిస్థితులలో ముఖ్యమంత్రిగారిని, సహకారశాఖ మంత్రిగారిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను కోరేది ఏమిటంటే వ్యవసాయం అత్యంత తీవ్రమైన సంక్షోభంలో ఉన్నప్పుడు రైతాంగం పడుతున్న బాధలను గుర్తు చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

బ్యాంకులలో పరిమితులున్నాయని మీరు మాట్లాడుతున్నారు. కోఆపరేటివ్‌లో పరిమితులున్నాయని మీరు చెబుతున్నారు. కాని రాష్ట్ర ప్రభుత్వం ధైర్యంగా ఎక్కడి నుండి అయినా కొన్ని వేల కోట్ల రూపాయలు తెచ్చి ప్రత్యేకించి రైతు సంఘాల ద్వారా, రైతు మిత్ర సంఘాల ద్వారా లేదా మరొక మార్గం ద్వారా ఏర్పాటు చేసిందా?

ఈ సంవత్సరం వర్షాలు కురవక ముందు విత్తనాల కొరకు, వ్యవసాయం కొరకు ఖరీఫ్ లోన్ కొరకు 25 వేల కోట్ల రూపాయలు అడుగుతున్నాము. ఈ చట్టం వచ్చిన తరువాత ఎంత దగ్గరి బంధువైనా అప్పులు ఇవ్వడానికి నిరాకరిస్తూ భయపడుతున్నారు. రైతులను దగ్గరకు కూడా రానివ్వడం లేదు. ఇటువంటి పరిస్థితులలో కోఆపరేటివ్, కమర్షియల్ బ్యాంకులు తప్ప ఎవరూ అప్పులు ఇవ్వడానికి వీలు లేదు. ఈ మారటోరియం ప్రకటించిన తరువాత వచ్చిన గ్యాప్‌లో 25 వేలు కాదు

అధ్యక్షా, కనీసం 10 వేల రూపాయలైనా అప్పు ఇప్పిస్తారా? రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అన్ని జిల్లాలలో ఏదొక విధంగా ప్రత్యక్షంగా రైతాంగానికి అప్పులు ఇచ్చే ఏర్పాట్లు ఏమైనా చేశారా? చేస్తున్నారా? ప్రభుత్వం సూటిగా దీనికి సమాధానం చెప్పాలి. అప్పుడే రైతు ఉత్సాహపడతాడు. ఆత్మబలంతో ముందుకు వస్తాడు.

నేను మనవి చేసినట్లు దాదాపు 500 మంది చనిపోతే 100 మందికి కూడా ప్యాకేజీ ఇవ్వడం లేదు. ఈ చట్టం చేసి ఈ సమస్య పైన రాష్ట్ర ప్రభుత్వం ఏదో చేస్తున్నామని గొప్పగా చెప్పుకోవడానికి తప్ప, రైతాంగం యొక్క నిత్య జీవితంలో ఏమీ మార్పు రాలేదు. ఖరీఫ్ సీజన్‌లో ఇంకా వర్షాలు కురియలేదు. అక్కడక్కడా కొన్ని జిల్లాలలో బాగా వర్షాలు పడ్డాయి. కొన్ని జిల్లాలలో లేవు. తెలంగాణా ప్రాంతంలో వర్షాలు అస్సలు లేవు. వేసిన విత్తనాలు కొన్ని మొలిచి, కొన్ని ఎండిపోతున్నాయి. మరలా విత్తనాలు కావాలి. విత్తనాలు, ఎరువులు ఇచ్చే నాధుడు లేడు. క్రిమిసంహారక మందులు లేవు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు మీరు ఏమి చేస్తున్నారు? రుణం మొత్తంలో కొంత విత్తనానికి, కొంత మందులకు పోతే మిగతా ఇన్‌పుట్స్‌కి ఏమీ మిగలడం లేదు. వాటి కొరకు రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన 10 వేల కోట్ల రూపాయలు అప్పు తీసుకు వచ్చాము, రైతాంగాన్ని ఆదుకుంటామని చెబుతున్నారు. చెప్పిన తరువాత బిల్లు పెడితే అర్థమవుతుంది గాని, చెప్పకుండానే ఈ బిల్లు ద్వారా సమస్య పరిష్కారమవుతుందా? దీని వలన రైతులకు సంతృప్తి వస్తుందనేది మిధ్య తప్ప వాస్తవం కాదు. ఈ పరిస్థితులలో కూడా నేను చెప్పిన విధంగా అనేక లోపాలు, లొసుగులు కలిగివున్నప్పటికీ గత్యంతరం లేదు.

ఈ బిల్లుకు మేము కొన్ని సవరణలను ప్రతిపాదిస్తున్నాము. ఈ బిల్లును ప్రైవేట్ సెక్టార్, కోఆపరేటివ్ సెక్టార్, కమర్షియల్ సెక్టార్, గ్రామీణ బ్యాంకులన్నింటికి సంబంధించిన రుణాలకు వర్తింప చేయాలి. ఆరు మాసాలు కాకుండా కనీసం రెండు సంవత్సరముల పాటు మారటోరియం ప్రకటించాలి. ప్రైవేట్ లోన్స్‌తోపాటు, ఇన్‌స్టిట్యూషనల్ క్రెడిట్స్‌కు కూడా రెండు సంవత్సరములపాటు ప్రకటించాలని మనవి చేస్తున్నాను.

రైతు అంటే వ్యవసాయం చేసేవాడేనా, గ్రామంలో ఉండి వ్యవసాయ కూలీ రైతు కాదా? 10, 20 సెంట్లు భూమి వుంటే జీవితాంతం వ్యవసాయ కూలీగా చేస్తాడా? వారు అప్పుల భారంలో లేరా? ఆత్మహత్య చేసుకున్న వారిలో లేరా? ఎందుకు వారిని వదిలిపెట్టారు? వ్యవసాయ కూలీ అనే పదాన్ని చేర్చాలని మేము సవరణ ఇచ్చాము. చేనేత కార్మికులలో కూడా చాలా మంది చనిపోయిన వారు వున్నారు. రైతులకు, వ్యవసాయ కూలీలకు, చేనేత కార్మికులకు వారి వృత్తి, వ్యాపారం లేక చనిపోయిన వారు వున్నారు. వారికి కూడా వర్తించే విధంగా ఈ సవరణను అంగీకరించాలని మేము ప్రతిపాదించాము. ప్రభుత్వం కనుక సహకరించి, తప్పకుండా ఈ సవరణను ప్రభుత్వం గమనించినట్లయితే ఈ పరిస్థితులలో కూడా ఏ మాత్రం ....

(అధికార పక్షం నుండి అంతరాయం )

Sri Ch.RAJESWARA RAO : I am not going to yield, Sir.

MR.SPEAKER : Rajeswara Rao garu, please conclude.

SRI.CH.RAJESWARA RAO : I am going to conclude, Sir.

MR.SPEAKER : I have allowed you to conclude.

SRI CH.RAJESWARA RAO : Sir, I will certainly agree with you. I will conclude. అధ్యక్షా, నేను మనవి చేసేది ఏమిటంటే మేము ప్రతిపాదించిన ప్రతిపాదనలతో బిల్లును కొంత ఉపయోగాత్మకంగా, ప్రయోజనాత్మకంగా చేయండి.

మా సవరణలపైన అందరూ ఆలోచించినట్లయితే ఈ బిల్లు సార్థకమవుతుందని మనవి చేస్తూ, ఈ సమయం ఇచ్చిన తమకు అభినందనలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ ఇ.ప్రతాపరెడ్డి (ఆత్మకూరు): అధ్యకా, ఈ రోజు రాష్ట్రంలో ఉన్నటువంటి పరిస్థితులను చూస్తే రైతులు దిక్కుతోచని స్థితిలో వున్నారు. వారిని ఆదుకొనే ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని మేము తీసుకువచ్చాము. రైతులకు సంబంధించిన మారటోరియం వారికి చాలా అవసరం . It is the need of the hour. ఈ క్షణంలో మనం రైతులను అన్ని రకాలుగా ఆదుకోవడంతో ఎవరైతే అవమానాలకు, ఆవేదనలకు, ఆత్మహత్యలకు గురవుతున్నారో వారికి మేమున్నామని చెప్పడానికి, భవిష్యత్‌లో అన్ని రకాలుగా ఆదుకోవడానికి, వారెవ్వరూ అవమానాల పాలు కాకుండా సహాయం చేయడానికి, ప్రైవేట్ వ్యక్తుల నుండి అవమానాలతో పీడించబడే వారికి ఆరు నెలల పాటు అప్పు అడగకుండా తరువాత మాత్రమే వసూలు చేయమని మేము ఈ బిల్లు తీసుకుని వచ్చాము. మీరు మన:స్ఫూర్తిగా సహకరిస్తామని చెప్పి తీసుకువచ్చాము. ఈ బిల్లులో స్పష్టత లేదని, ఆషామాషీగా తీసుకువచ్చామని పెద్దలు చెప్పారు. రైతులు ఆత్మహత్యలు చేసుకునే దురవస్థల నుండి తప్పించేందుకే ఈ బిల్లును తీసుకునిరావడం చాలా అవసరం.

మ.12.50

అధ్యక్షా, ఈ బిల్లు తీసుకురావడం చాలా అవసరం. గత ప్రభుత్వం అవలంభించినటువంటి రైతు వ్యతిరేక విధానాల వల్ల ఈ బిల్లు తీసుకురావడానికి సిగ్గు పడుతున్నాము.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ఒకసారి వాళ్లను గుర్తుచేసుకోమనండి. గతంలో పెంచిన పవర్ ఛార్జ్ వల్ల, రైతులు లోఓల్టేజ్, హై ఓల్టేజ్‌తో సతమతమవుతూ మీటర్లు కోల్పోయి వారి మీటర్లకు వైండింగ్ మీద రీవైండింగ్ చేసుకోడానికి డబ్బు లేక ప్రయివేట్ పార్టీల దగ్గర ఐదు రూపాయల వడ్డీ రేటుతో అప్పు తెచ్చుకొని ఈ రోజు బాధపడుతున్నారు. గత ప్రభుత్వం పెంచినటువంటి పవర్ బిల్ రోల్ బ్యాక్ చేయమన్నా ఆ ప్రభుత్వానికి ఏమి పట్టలేదు. ఈ పరిస్థితులే కాదు. మా యొక్క పర్సనల్ ఎక్స్‌ప్లనేషన్ కూడా చెబుతున్నాను. మా కె.సి కెనాల్ క్రింద ఒక తడి నీళ్లు ఇచ్చి ఉంటే సుమారు పది వేల రైతులను ఆదుకునే అవకాశం ఉండేది. అటువంటి వారికి సరైనటువంటి దూరదృష్టి లేక ఒక తడి నీళ్లు ఇవ్వలేనందు వల్ల సుమారు పది వేల ఎకరాలు ఎండిపోయాయి. అందులో 34 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం జరిగింది. నకిలీ విత్తనాల గురించి ఇందాక ప్రస్తావనకు తెచ్చారు. ఈ విషయం గురించి మేము ఎన్నిసార్లు చర్చించినా గత ప్రభుత్వం ఏమి పట్టించుకోలేదు.

(తెలుగుదేశం పార్టీ సభ్యులచే అంతరాయం)

ప్రజలంతా చూస్తూనే ఉంటారు. ఈ బిల్లు గురించి కామా దగ్గర ఫుల్‌స్టాప్ అని, ఫుల్‌స్టాప్ దగ్గర కామా అని వారు చేస్తున్నటువంటి ఆర్గ్యుమెంట్స్ అన్నీ ప్రజలు చూస్తూనే ఉంటారు. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలను అన్ని రకాలుగా ఆదుకోవలసిన అవసరం ఉంది.

MR. SPEAKER: Please conclude.

శ్రీ ఇ. ప్రతాప్ రెడ్డి: అధ్యక్షా, ఏదైదే ఈ మారటోరియం ఆరు నెలల గురించి తీసుకొచ్చారో, ఇది రైతులకు ఊరట కలిగిస్తుందని, వారికి మనోధైర్యాన్ని పెంచుతుందని తీసుకొచ్చినటువంటి ఈ బిల్లును అందరూ ఆమోదించాలని నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ తమ్మినేని వీరభద్రం (ఖమ్మం): అధ్యక్షా, రాష్ట్రంలో వ్యవసాయ సంక్షోభాన్ని, రైతాంగం యొక్క ఆత్మహత్యలను దృష్టిలో పెట్టుకొని మేము కోరినట్లుగా రుణ విమోచనా చట్టాన్ని, మారటోరియం విధించాలని మేము కోరిన కోర్కెల ఫలితంగా ఎట్టకేలకు రుణ విమోచన కాకపోయినా రుణ వాయిదా చట్టంతో బిల్లు సభ ముందుకు వచ్చింది. వ్యవసాయ రంగం పట్ల రైతుల పట్ల ఇటీవల ప్రభుత్వం తీసుకున్న అనేక చర్యలకు సంతోషం వ్యక్తం చేస్తున్నాను. ఈ చట్టాన్ని తీసుకొచ్చే ప్రయత్నం చేసినందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తూనే ఈ రూపంలో చట్టం ఉంటే, కాంగ్రెస్ ప్రభుత్వం ఒక చట్టం తెచ్చింది అని ప్రచారం చేసుకోడానికే పనికొస్తుంది తప్ప రైతాంగానికి రుణ విమోచన చేయడానికి పనికి రాదు. రుణ భారంతో ఆత్మహత్యలు చేసుకున్న రైతులకు ధైర్యం రావడానికి మాత్రం, ఈ బిల్లు ఈ రూపంలో ఉంటే సరిపోదని మేము అభిప్రాయపడుతున్నాము. ఉద్దేశ్యం మంచిదే! కాని రూపం బాగా లేదు. దీనిని సమూలంగా మారిస్తే తప్ప, ఏమైనా ముఖ్య సవరణలు తీసుకొస్తే తప్ప ఈ చట్టం ఎందుకు పనికి రాదని మేము అభిప్రాయపడుతున్నాము. ముఖ్యంగా, ఈనాడు రుణాలు తీసుకుంటుంది ఎవరు, ఎవరి దగ్గర నుండి తీసుకుంటున్నారని చూసినప్పుడు, గత ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల ఫలితంగా ప్రైవేట్ వడ్డీల మీదనే ఆధారపడి, రైతాంగం వ్యవసాయం చేసే పరిస్థితి నుండి ప్రభుత్వ రుణాలు, సంస్థాగత రుణాలు, కోపరేటీవ్ సెక్టార్లు వీటన్నిటి నుండి వచ్చే రుణాలు చాలా ముఖ్యమైన పాత్ర వ్యవసాయ రంగంలో నిర్వహిస్తున్నాయనే విషయం అందరికీ తెలుసు. రుణ బాధతో ఆత్మహత్యలు చేసుకున్నటువంటి రైతులు ప్రయివేట్ రుణ బాధతో మాత్రమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారంటే చాలా పొరపాటు. ప్రయివేట్ బాధ అయినా, ప్రభుత్వ బాధ అయినా, కోపరేటీవ్ సెక్టార్ బాధ అయినా ఒక్కటే. ఆ బాధను తొలగించే ప్రయత్నాలు చేయాలి తప్ప కేవలం బాధ తొలగించే నటన చేస్తే ఉపయోగం లేదు. కోపరేటీవ్ సెక్టార్‌ల ద్వారా గాని, వాణిజ్య బ్యాంకుల ద్వారా గాని దీనిని మినహాయించారు. మినహాయించడాన్ని ఇంగ్లీష్ తెలుగు అనువాద చర్చలలో ఒకటిన్నర గంట సేపు ప్రతిపక్షాలవారు, ప్రభుత్వపక్షాల వారు చాలా రసవత్తరంగా చర్చించుకున్నాయి. ఈ చర్చలో స్పష్టంగా ఇంగ్లీష్ వర్షన్ ప్రకారం వాణిజ్య బ్యాంకుల, సహకార బ్యాంకులు వీటన్నింటినీ మినహాయిస్తున్నామని చెప్పారు. దానికి నేను వివరణ కోరుతున్నాను. ఆత్మహత్యలు చేసుకున్నటువంటి రైతులు ప్రయివేట్ వడ్డీ వ్యాపారుల బాధతో మాత్రమే ఆత్మహత్యలు చేసుకుంటున్నారు, ఆత్మహత్యలను నివారిస్తాము, ఆ అప్పులు అడగకుండా చేస్తాం కాని సహకార బ్యాంకులు కాని వాణిజ్య బ్యాంకుల వద్ద నుండి అప్పులు తీసుచ్చినటువంటి వాళ్లు వాళ్ల జప్తుల్లోకి వస్తే నిరభ్యంతరంగా ఆత్మహత్యలు చేసుకోవచ్చని ప్రభుత్వం చెప్పదలచుకుందా అని నేను వివరణ కోరుతున్నాను. ఆత్మహత్యలు సంపూర్ణంగా నివారించబడాలంటే అన్ని రకాల అప్పులపైనా మారటోరియం విధించాలని నేను స్పష్టంగా కోరుతున్నాను.

అధ్యక్షా, అటువంటి అమెండ్‌మెంట్ ప్రభుత్వ పరంగా తీసుకొస్తే గౌరవంగా ఉంటుంది. ఇప్పటివరకూ రైతాంగపక్షంతో ఆలోచిస్తుందని ప్రభుత్వానికి మంచి పేరు వచ్చింది. ఆ పేరు నిలబెట్టుకోవాలంటే మొత్తం అన్ని రకాల అప్పులపైనా మారటోరియం విధించడానికి స్పష్టమైన ప్రతిపాదనతో ముందుకు రావాలని మంత్రిగారిని కోరుతున్నాను. ఇందాక మిత్రులు ప్రస్తావించినట్లుగా వ్యవసాయ సంబంధమైన రుణాల నుండి విముక్తి పొందడానికి, వాయిదా పొందడం కోసం ఈ చట్టంలో అవకాశం కల్పించారు. అందరూ గ్రామసీమల నుండి వచ్చినవారమే! అప్పు పత్రాలు రాసుకునే వాళ్లు ఎలా రాసుకుంటారు? నాకు తెలిసినంతవరకు నా పరిజ్ఞానం ప్రకారం ఏ అప్పు పత్రం కూడా నా వ్యవసాయ అవసరం కోసం అనే పత్రం దాదాపు కనబడదు. నా కుటుంబ అవసరం కోసం అప్పు తీసుకుంటున్నాను అని రాస్తారు. వ్యవసాయ అవసరాలు ప్రధానంగా ఉంటాయి. వ్యవసాయం సక్రమంగా లేనప్పుడు ఇతరత్రా ఖర్చుల కోసం అప్పు చేసే పరిస్థితి ఉంది. కుటుంబ పరంగా దాని కోసం అప్పు చేసినా , అప్పు బాధ భరించలేని వాళ్లు ఒత్తిడి తెస్తే ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి ఉంది. కాబట్టి ఏ రకమైన అప్పు అనేది కాకుండా ఈ

వ్యాకరణలో, పద చర్చల్లో అప్పుదారుడికి ఉపయోగం లేకుండా పోయే ప్రమాదం ఉంది. కాబట్టి వ్యవసాయ అవసరాల కోసం అనేది కాకుండా గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నటువంటి అప్పులన్నింటి పైన మారటోరియం ప్రకటించాలని కోరుతున్నాను. కుటుంబ అవసరాల పైన ఈ మారటోరియం వర్తింపచేసే అవసరం ఉంది. అప్పుడు మాత్రమే ఆత్మహత్యలు ఆగడానికి అవకాశం ఉంది. కౌలుదారుడు ఒకడు ఉన్నాడు, ఒక భూస్వామి వద్ద కౌలుకు చేసే రైతు, తన స్వంత భూమిలో వ్యవసాయం చేయడానికి ఏ రకంగా అప్పు చేస్తున్నాడో, బాధలు పడుతున్నాడో, ఆత్మహత్యలు చేసుకుంటున్నాడో కౌలుకు చేసే వ్యవసాయంలో కూడా అదే రకమైన బాధలు ఉంటాయి, అదే రకమైన ఇబ్బందులుంటాయి. కాబట్టి కౌలుదారుడికి అని స్పష్టంగా చేర్చవలసిన అవసరం ఉంది. వ్యవసాయ కూలీలకు సంబంధించి, ఈనాడు వ్యవసాయం లేనప్పుడు, వర్షాలు లేనప్పుడు, కరువుకాటకాలు వచ్చినప్పుడు, ప్రాజెక్టులలో నీళ్లు రానప్పుడు రైతు మాత్రమే ఇబ్బంది పడడం లేదు, ఆ రైతు క్రింద పనిచేసే వ్యవసాయ కూలీలు కూడా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి అటువంటి ఇబ్బందులు పడుతున్న వ్యవసాయ కూలీలకు కూడా విముక్తి ప్రసాదించే అవకాశం ఉండాలి. వాళ్లు కూడా అప్పులు చేస్తున్నారు. రైతు, వ్యవసాయ పెట్టుబడి కోసమే అప్పులు చేస్తే, వ్యవసాయ కూలీలు తమ దినభత్యం కోసం పని దొరకని రోజులలో అప్పులు చేసిన పరిస్థితులు ఉన్నాయి. కాబట్టి ఈ విషయాన్ని ఆలోచించవలసిన అవసరం ఉంది. మరో ముఖ్యమైన విషయం ఏమిటంటే, అప్పు చేసే వాళ్లు కోపరేటివ్ బ్యాంకుల్లో, వాణిజ్య బ్యాంకుల్లో అప్పు తీసుకుంటే వాటినుండి రిలీఫ్ ఇవ్వాలి. కాని, ఇవ్వడం లేదు. రెండవ ప్రక్క ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్తుల దగ్గర తీసుకునే అప్పుల నుండి విముక్తి కలిగిస్తుందనే గ్యారెంటీ లేదు. కారణం ఏమిటంటే, తన బాకీ వసూలు చేసుకోవాలని కాగితం తసుకొని కోర్టుకి వెళ్లి, కోర్టులో కేస్ వేసి తీసుకోవడం చాలా తక్కువ. అటువంటి వాళ్లు బలహీనులు.

మ.1.00

ఒక వ్యక్తి కాయకష్టం చేసుకొని ఐదువేల రూపాయలో, పది వేల రూపాయలో పొదుపు చేసుకొని దాన్ని పెట్టుబడిగా పెట్టుకొని ఒక రూపాయి వడ్డీకో, రెండు రూపాయల వడ్డీకో వేరొకరికి రుణం యిచ్చి, ఆ బాకీ వసూలుకి వెడితే వసూలు కాని సందర్భాల్లో కోర్టులకు పోతారు. కానీ కామందులు, వడ్డీ వ్యాపారస్థులు కోర్టులకు వెళ్లరు. వారు తమ బలగంతో, ప్రైవేట్ సైన్యంతో దౌర్జన్యంగా అప్పు వసూళ్లు చేసే పరిస్థితి వుంది. వారికి కాగితంతో పనిలేదు. గ్రామాల్లో కాగితాలు అక్కరలేకుండానే జబర్దస్తీగా రుణ వసూళ్లు చేస్తున్నారు. అటువంటి మార్వాడీలు చాలామంది వున్నారు. నేను ' మార్వాడీ' అనేది కులం పేరుగా వాడడం లేదు. బ్రాహ్మణ, కమ్మ, రెడ్డి, యింకా అనేక రకాల కులాలవాళ్లు పెట్టుబడిదారులుగా వుండవచ్చు. వారు దౌర్జన్యంగా వసూళ్లు చేస్తుండవచ్చు. దీనికి గ్రామాల్లో పొలిటికల్ పవర్ కూడా తోడవుతోంది. బాకీలు వసూలు చేయడానికి పొలిటికల్ లీడర్స్ ఏజెంట్స్‌గా వ్యవహరిస్తున్న సందర్భాలు, రౌడీలుగా చలామణి అవుతున్న సందర్భాలు వున్నాయి.

మిస్టర్ స్పీకర్: త్వరగా ముగించండి.

శ్రీ తమ్మినేని వీరభద్రం : అటువంటి వారి నుండి రక్షణ కావాలంటే ఈ చట్టం సరిపోదు. దీనికి లోబడి పనిచేసే డెట్ రిలీఫ్ కమిషన్ ఒకటి వుండాలని ఈ సందర్భంగా సూచిస్తున్నాను. ఆ కమిషన్‌కు సంపూర్ణ అధికారాలు వుండాలి. అందుకు అవసరమైన రూల్స్ ఫ్రేమ్ చేయాలి. తగు చర్యలు తీసుకొనగలిగే అవకాశం ఆ కమిషన్‌కు యివ్వాలి. అటువంటి కమిషన్‌ను ఏర్పాటు చేసి యిమీడియేట్‌గా యింప్లిమెంటేషన్‌కు పోతే తప్ప ప్రయోజనం వుండదు. కేవలం చట్టం పాస్ చేసి ఈ రూపంలో వుంచుతే ఈ చట్టాన్ని అర్థం చేసుకొని, 'లా' ను ఉపయోగించి రైతులు కోర్టులకు వెళ్లి, ఇతర అధికారుల దగ్గరకు వెళ్లి ఉపయోగించుకోవడం సాధ్యం కాదు. అందువల్ల డెట్ రిలీఫ్ కమిషన్ ఏర్పాటు కోసం ప్రతిపాదన చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. ఆరు నెలలు మాత్రమేనని అంటున్నారు. మేము పదేపదే స్పష్టం చేస్తున్నాము. ఒక సంవత్సరం పాటు మారిటోరియం విధిస్తే తప్ప రైతు సంక్షోభం నుండి బయటపడడం కష్టం . రబీ సీజన్ అయిపోయేవరకు మారిటోరియం విధించే విధంగా చట్టంలో పొందుపరచవలసిందిగా కోరుతున్నాను. కొన్ని ఎమెండ్‌మెంట్స్ మా పార్టీ తరపున అందించాము. ఈ బిల్

సమగ్ర రూపంలో రావడం కోసం ప్రభుత్వం ప్రయత్నం చేయాలి. పైపై మాటలు చెబుతూ నామకః బిల్లులు తెస్తే ఈ సమస్య పరిష్కారం కాదు. లోతుగా ఆలోచన చేయవలసిందిగా తమ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ చాడా వెంకటరెడ్డి: అధ్యక్షా, ఈరోజు రైతుల అప్పులకు సంబంధించి మారిటోరియం యిచ్చే విషయంలో సభ ముందు బిల్ పెట్టడం జరిగింది. రైతాంగం ఆత్మహత్యలకు గురి అవుతున్న తరుణంలో వారిలో మానసిక స్థైర్యం కలిగించడానికి ఈబిల్ తోడ్పడుతుందని నేను భావిస్తున్నాను. ఈ బిల్‌ను సమర్థిస్తూనే, ఇందులో కొన్ని సవరణలు, సూచనలు, సలహాలు పొందుపరచాలని అనుకుంటున్నాను. ప్రధానంగా ఈ బిల్ ప్రవేశపెట్టవలసిన అవసరం ఎందుకు వచ్చింది? విషయాలు మనందరికీ తెలుసు. 1998 నుండి మన రాష్ట్రంలో, అంతే కాకుండా దేశ వ్యాప్తంగా రైతుల ఆత్మహత్యలు సంభవించాయి. దేశ వ్యాప్తంగా నాలుగు వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే మూడు వేలమంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. గతంలో కేంద్రంలో బిజెపి సారథ్యంలో యన్‌డిఎ ప్రభుత్వం, మన రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వుండగా రైతుల వెల్ఫేర్ గురించి పట్టించుకోనందువల్ల , ప్రకృతి వైపరీత్యాలకు , వడగండ్ల వానలకు, అధిక వర్షాలకు, కరువు కాటకాలకు గురియై నష్టపోయిన రైతులు, పంటలకు నష్ట పరిహారం లభించక వారిపై ఆర్థిక భారం పెరిగి, పెట్టుబడి వ్యయం పెరిగి, రైతులు ఆర్థికంగా క్రుంగిపోయి నిరాశానిస్పృహలతో వున్న విషయం మనం యిక్కడ అర్థం చేసుకోవాలి. పెద్దలు రాజేశ్వరరావుగారు చెబుతున్నారు 400 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్న విషయం . ఇదంతా ఈ 29 రోజుల కాంగ్రెస్ పరిపాలనలో వచ్చింది కాదు. గతం నుండి కొనసాగుతున్న పరంపరల పర్యవసానం యిది. దీన్ని దృష్టిలో వుంచుకోవాలి. ఆత్మహత్యల పరంపరను కొంచెమైనా ఆపాలనే వుద్దేశంతో, ఆత్మహత్యలను నిరోధించడం కోసం, నివారించడం కోసం ఈ బిల్ తేవడం జరిగింది. దీనికి సంబంధించి కొన్ని విషయాలను యిక్కడ గమనంలోకి తీసుకోవలసిన అవసరం వుంది. ఈ బిల్ వుద్దేశం మంచిదే. దీనిలో ప్రధానంగా ప్రైవేట్ అప్పులను గురించి చెబుతున్నారు. డబ్బు అనామతుగా యిచ్చే విషయం చెబుతున్నారు. కానీ తెల్ల కాగితం మీద వ్రాసుకోకుండా ఎవరూ అప్పులు యివ్వడంలేదు. దగ్గరి బంధువుకైనా సరే ప్రామిసరీ నోట్ వ్రాయించుకోకుండా అప్పు యివ్వడం లేదు. అటువంటి వారికి రద్దు చేయండని ఎక్కడా చెప్పడం లేదు. తాత్కాలికంగా కొంతకాలం వేచి వుండండని మాత్రమే చెబుతున్నారు. ఆరు మాసాలు అనేది కాకుండా సంవత్సరం పాటు వేచి వుండవలసిందిగా సవరిస్తే మంచిదని మా అభిప్రాయం . బిల్‌లో పొందుపరచిన వాటిలో పట్టు పరిశ్రమ ప్రస్థావన లేదు. పట్టు పరిశ్రమ విషయంలోకూడా రైతులు అప్పులు తీసుకున్నారు. ఋణ వాయిదాకు సంబంధించి పట్టు పరిశ్రమను కూడా చేర్చితే బాగుంటుందనేది నా అభిప్రాయం . వ్యవసాయకార్మికులకు, ఉపాధి, పని లేనందువల్ల వారిపై కూడా వత్తిడి లేకుండా చూడాలి. అప్పు మాఫీ చేయండని నేను చెప్పడం లేదు. ఆరు మాసాల బదులు సంవత్సరం వేచి వుండే విధంగా చేయండి. ఈ బిల్ వ్యవసాయ కార్మికులకు కూడా వర్తింపజేస్తే బాగుంటుందనేది మా పార్టీ అభిప్రాయం . దీనిలో ప్రైవేట్ అప్పులకు సంబంధించి మాత్రమే వున్నది. ఈనాడు సహకార బ్యాంకులు కానివ్వండి, వాణిజ్య బ్యాంకులు కానివ్వండి, గ్రామాలలోని సన్న, చిన్నకారు, పేద రైతుల ఇళ్లకు వెళ్లి అప్పుల వసూళ్ల కోసం వారి వంట పాత్రలు బయటవేసి , రైతుల భార్యల మెడల్లోని పుస్తెలను కూడా తీసివేస్తున్నారు. నా నియోజకవర్గంలో తీవ్ర కరువు పరిస్థితులు వుండగా, సహకార బ్యాంకుల వారు వడ్డీ అయినా కట్టవలసిందిగా రైతులను ఒత్తిడి చేయగా , వారు నాకు ఫోన్ చేస్తే జిల్లా కలెక్టర్ గారితో మాట్లాడి సరిచేయడం జరిగింది. ఇప్పటికీ తీవ్ర కరువు వుంది. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ప్రభుత్వం చిత్తశుద్ధితో రైతుల సంక్షేమం కొరకు ఆలోచిస్తున్న తరుణంలో , జిల్లా యంత్రాంగం ఆలోచనలో మార్పు రాకపోవడం శోచనీయం . సహకార బ్యాంకుల, వాణిజ్య బ్యాంకుల అప్పులను వాయిదా వేయడం కోసం, రైతులపై ఒత్తిడి లేకుండా చేయడం కోసం చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. అప్పుడే ఈ బిల్లుకు సార్థకత వుంటుంది. ఈ బిల్లు ఏ ఆలోచనతో అయితే ప్రవేశ పెట్టారో ఆ ఆలోచన నెరవేరుతుంది. ఈ బిల్‌కు సంబంధించిన టెక్నికాలిటీస్ విషయంలో నేను లోతుకు పోదలచుకోలేదు. ఈ యొక్క మారిటోరియంను వాణిజ్య, సహకార బ్యాంకుల విషయంలో కూడా వర్తింపజేయడం సముచితంగా వుంటుంది. అప్పుడే రైతులకు కొంత ఊరట కలుగుతుంది. కొన్ని సందర్భాల్లో మనం రిసెటిల్ చేస్తున్నాము. రిసెటిల్‌మెంట్ కంటే , సంవత్సరం పాటు

అడగకుండా వాయిదా వేస్తే రైతులకు ఉపశమనం కలుగుతుంది. రైతులలో యిప్పుడిప్పుడే ఆత్మస్థైర్యం ఏర్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజీని త్వరగా అమలుపర్చడం ద్వారా వారికి మేలు చేయవలసి వున్నది. అందువల్ల రైతులలో విశ్వాసం పెరుగుతుంది. ప్రభుత్వం ప్రకటించిన ప్యాకేజ్ కొంతమందికే అందింది. ఇప్పటికీ యింకా చాలామందికి అందలేదు. ప్రభుత్వం చిత్తశుద్ధితో, యుద్ధ ప్రాతిపదికన జిల్లా కలెక్టర్లకు ఉత్తర్వులు చేసి, అధికారుల ద్వారా తక్షణమే ఆయొక్క ప్యాకేజీని అమలుచేయడానికి పూనుకోవాలని, అప్పుడే ఈ బిల్ ప్రయోజనకరంగా వుంటుందని ఈ సందర్భంగా నా అభిప్రాయం వ్యక్తం చేస్తున్నాను. తక్షణమే దీన్ని అమలుచేయడం కోసం నేను చెప్పిన మార్పులు చేర్పులు చేయాలని, మా అభిప్రాయాలను పొందుపరచాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

*శ్రీ యం. సత్యనారాయణ రెడ్డి(హన్మకొండ): అధ్యక్షా, ఈ యొక్క రుణ విమోచన, రుణాన్ని వాయిదా వేసే చట్టాన్ని ఈ ప్రభుత్వం ఈరోజు ప్రవేశపెట్టినందుకు మేము హర్షిస్తున్నాము. ఈ బిల్ గురించి రాద్ధాంతాలు చేసిన వారు, ఈ బిల్‌ను యింతకుముందే తేవలసి వున్నది. ఈ బిల్ ఎన్నడో వస్తే యిన్ని ఆత్మహత్యలు జరిగి వుండేవి కాదు. పెద్దలు సిహెచ్. రాజేశ్వరరావు గారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 446 మంది చనిపోయినట్లు లెక్కలు చెప్పారు. గత పది సంవత్సరాల్లో ఆంధ్రప్రదేశ్‌లో 3000 ఆత్మహత్యలు జరిగినట్లుగా రికార్డు వుంది.

( అధికార పార్టీ సభ్యుల నుండి 'షేమ్, షేమ్ ' అంటూ కేకలు )

అయితే ఈ 3000 మందిలో 446 మంది పోగా మిగతా 2,554 మంది రైతులు ఎవరి పీరియడ్‌లో చనిపోయారు? ఈరోజు రైతులు ఆత్మహత్యలను చేసుకునే పరిస్థితిని కల్పించింది మీ ప్రభుత్వం కాదా?
మ 1.10

SRI T.DEVENDER GOUD: Sir, point of order.

MR. SPEAKER: He will clarify.

శ్రీ టి. దేవేందర్‌గౌడ్:- అధ్యక్షా, గౌరవసభ్యులు మాట్లాడుతూ గత 10 సంవత్సరాలలో 3000 మంది రైతులు ఈ రాష్ట్రంలో చనిపోయారని వారు చెబుతున్నారు. మేము చాలా క్లియర్‌గా వారి ప్రభుత్వం వచ్చిన తరువాత 462 మంది చనిపోయారని గ్రామాల వారీగా, పేర్లు, అడ్రసులతో సహా ఈ రోజు మేము ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము. ఆల్‌రెడీ ఆ సమాచారం ఇచ్చాము కూడా. 3000 మంది చనిపోయారని వారు చెబుతున్నారు. గవర్నమెంటు వారి చేతిలో ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం వారి యొక్క మిత్ర పక్షం ఇద్దరూ కలసి ఉన్నారు. ఆ 3000 మంది ఎక్కడి వారు? ఆ ఫిగర్ ఎక్కడి నుంచి వచ్చింది? ఆ పర్టిక్యులర్స్ ఎక్కడి నుంచి వచ్చాయి? చెప్పండి. Government is in your hands. ఇక్కడ రాజకీయంగా ఉపన్యాసాలు చేసుకుని లేనిపోని నెంబర్ చెప్పి ప్రజలలో లేనిపోని అనుమానాలు రేకెత్తించే విధంగా చెబుతన్నారు. ఆ తప్పుడు ఫిగర్ ఎక్కడినుంచీ వచ్చిందో చెప్పమనండి.

MR.SPEAKER: You want clarification. You made your point clear. Let the discussion go on.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రెడ్డి:- ఉన్నమాట అంటే ఉలుకు ఎందుకండీ? జరిగింది అది.

* An asterisk before the name indicates confirmation by the Member.

(అంతరాయం)

ఇవ్వాళ అప్పుల వసూలు మీద ఈ ప్రభుత్వం ఒక చట్టం తెస్తే ఆ చట్టంలో ఇది తప్పుంది, అది తప్పుంది అని లొల్లి పెడుతున్నారు. ఈ చట్టం మీరు అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు తేలేదు? మీ హయాములో రైతులు చావలేదా? అప్పుడు చట్టం ఎందుకు తేలేదు? ఈ చట్టం మీద మీరు ఏమి మాట్లాడుతున్నారు? మనిషి బ్రతికి ఉండగా మంచినీళ్లు పోయకుండా చచ్చిపోయాక సమాధి మీద బర్రెను కట్టినట్లు ఎందుకండీ మీరు చేస్తున్నారు? మీరు అధికారంలో ఉండగా ఎందుకు చేయలేదు? ఇప్పుడు మంచి జరుగుతుంటే హర్షిద్దాము. దానిని స్వాగతిద్దాము. దానికి ఏమైనా ఉంటే మీరు నిర్మాణాత్మకమైన సూచనలు చేయండి. పాజిటివ్ సజెషన్స్ ప్రభుత్వానికి చెప్పండి. అంతే కాని మీరు మాటిమాటికి లేచి లొల్లి పెట్టడం మంచిది కాదు. ఎవరైనా లొల్లి పెడుతుంటే నాకు మాట్లాడేది రాదు. నాకు అదో పాడు రోగం ఉంది. నేను చెప్పేది మర్చిపోవాలని వారు కావాలని లొల్లి పెడుతుంటారు. అందుచేత వారు లొల్లి పెట్టకుండా అధ్యక్షా, తమరు దయచేసి కంట్రోలు చేయండి.

రెండవది – చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఇప్పుడు పెద్దలు చెప్పారు. వారి సిరిసిల్లలో, పోచంపల్లిలో చేనేత కార్మికులు చనిపోయినప్పుడు టి.ఆర్.ఎస్ వారు జోలి పట్టుకుని, బిచ్చమెత్తుకుని ఆనాడు వారిని ఆదుకున్నాము. ఆనాడు మీ ప్రభుత్వం ఎందుకు ముందుకు రాలేదు? ఇవ్వాళ చేనేత కార్మికులు చనిపోతున్నారని చెబుతున్నారు.

శ్రీ సి.హెచ్ . రాజేశ్వర రావు:- అధ్యక్షా,

(అంతరాయం)

MR. SPEAKER: It's O.K. వారు మాట్లాడిన తరువాత చెప్పండి. ప్రతి మాటకు క్లారిఫికేషన్ ఉండదు.

DR. G.VIJAYA RAMA RAO: It is not an allegation made against anybody. జరిగింది చెబుతున్నారు. ఎక్జాంపుల్ చెబుతున్నారు.

(అంతరాయం)

శ్రీ ఎమ్. సత్యనారాయణ రెడ్డి:- పచ్చని మొక్కజొన్న చేన్లో జొన్నలు తిన్న ఎద్దు ఆ పక్కనున్న వేరుశనగ చేను పడి చచ్చినట్లు – మీ ప్రభుత్వ హయాములో జరిగిన ఇబ్బందులు మరియు మి ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానా కారణం వల్ల ఇప్పుడు రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు.

(అంతరాయం)

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా,

మిస్టర్ స్పీకర్:- రాజేశ్వర రావు గారూ వారు మీ పేరు తీయలేదు.

శ్రీ సిహెచ్. రాజేశ్వర రావు:- అధ్యక్షా, గౌరవ సభ్యులు సబ్జెక్ట్ పైన మాట్లాడుతుంటే మేము వినడానికి సిద్ధంగా ఉన్నాము. సిరిసిల్ల కాన్స్టిట్యుయన్సీలో చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటే మీ ప్రభుత్వం ఏమీ చేయలేదు అంటున్నారు. సిరిసిల్ల కాని ఇతర చోట్ల కాని వారందరికీ సబ్సిడీ మీద ఉచితంగా సగం ధరకే నూలు ఇచ్చింది ఆనాటి ప్రభుత్వం. చంద్రబాబు నాయుడు గారు ఆవిధంగా చేయడం వల్ల అనేక ఆత్మహత్యలు ఆగిపోయాయి. పరిస్థితి బాగుపడింది.

శ్రీ ఎమ్. సత్యనారాయణ రెడ్డి:- గత TDP ప్రభుత్వ గొప్ప అభివృద్ధి చేసిందని - TDP హయాంలో " రోలు ఇగురు పెట్టింది - రోకలి ఆగబారింది కుదురు పంగలు బారింది " అని ప్రచారం చేశారు కాని వాస్తవానికి రైతులను ఈ దుస్థితికి తెచ్చారు. ఈ బిల్లులో ఉద్దేశాలు, కారణాలలో 14 వ పేజీలో మీరు రాశారు. " గడచిన కొన్ని సంవత్సరముల నుండి ఆంధ్రప్రదేశ్ రాజ్యములో వరుసగా అనావృష్టి పరిస్థితులు నెలకొనడం వలన రైతులు తమ పంటలను నష్టపోయి, భారీ రుణ భారముతో సతమతమవుతున్నారు" అన్నారు. ఇవ్వాళ రైతులు ఆత్మహత్యలు చేసుకోవడానికి కేవలం గత రెండు, మూడు సంవత్సరాల నుంచి కరవు వచ్చినందు వల్ల కాదు. అనేక కారణాలు ఉన్నాయి. అవి కూడా ఇందులో జోడించి ఉంటే ఇంకా సమగ్రంగా ఉండేది. నదీ జలాలు పొలాలలోకి మళ్లించకుండా సముద్రం పాలవుతుంటే ఆ నీళ్లను ఆపకపోవడం ఒకటి. గిట్టుబాటు ధరలు లభించకపోవడం, సమగ్ర పంటల భీమా పథకం లేనందువల్ల, కరవు వల్ల ఇంకా అనేక కారణాల వల్ల రైతులు ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి వచ్చింది. ఈ అంశాలు కూడా ఇందులో పొందుపరిస్తే ఇది సమగ్రంగా ఉంటుంది అని నేను భావిస్తున్నాను.

ప్రైవేటు అప్పులు ఎగగొట్టమని ఎక్కడా కూడా ఈ బిల్లులో లేదు. "అప్పుల వసూలు వాయిదా". ప్రైవేటు వ్యక్తులు కాని వడ్డీ వ్యాపారస్థులు కాని, స్నేహితులు కాని, బంధువులు కాని అప్పులు ఇవ్వడానికి ఎక్కడ జంకుతారు అంటే అప్పులు మొత్తం రద్దయ్యాయి, మీరు అడగడానికి వీలు లేదు అన్నప్పుడు ఆ పరిస్థితి వస్తుంది. కాని రైతులు కష్టకాలంలో ఉన్నారు, 6 నెలలు ఆగమని చట్టం తెచ్చినంత మాత్రాన ప్రైవేటు పరపతి పోతుంది అని నేను అనుకోవడం లేదు. కాకపోతే ఎవరైతే బలవంతంగా వసూలు చేయడానికి వస్తారో వారిని తాత్కాలికంగా ఆపడానికి, రైతులు కొంత కోలుకోవడానికి గడువు ఇచ్చినట్లు అవుతుంది. దాని కొరకు ఈ చట్టం ఉంది.

ఇంకో విషయం - ఈ చట్టంలో ఒక చోట కోళ్ల పరిశ్రమ గురించి చెప్పారు. వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమగా ఈ ప్రభుత్వం పరిగణిస్తుందా అని డౌట్‌గా ఉంది. దానికి కారణం కోళ్ల పరిశ్రమ కూడా ఇవ్వాళ దారుణంగా తెబ్బ తింది. అయితే ఇక్కడ మీరు వ్యవసాయానికి అనుబంధ పరిశ్రమ అన్నారు. బాగానే ఉంది. అయితే కరెంటు వారు కరెంటు ఇచ్చినప్పుడు దానిని కమర్షియల్ క్రింద రాస్తున్నారు. అందుకని కోళ్ల పరిశ్రమ దారులు ఈ చట్టం క్రిందకు వస్తారా? వారికి అర్హత ఉంటుందా అన్నది స్పష్టంగా చెప్పాలని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. తప్పకుండా ఈ చట్టం ద్వారా కోళ్ల పరిశ్రమదారులకు లబ్ధి జరిగేట్లు చూడాలి. ఈ చట్టంలో స్పష్టంగా ఉండాలి. ప్రైవేటు అప్పుల క్రింద అన్నారు. అదేవిధంగా ఒకసారి సహకార, కమర్షియల్ బ్యాంకుల రుణాలను కూడా 6 నెలల పాటు వాయిదా వేయించే వెసులుబాటు ఈ చట్టంలో ఉంటే ఇది మరింత బాగుండేది, సమగ్రంగా ఉండేదని నేను భావిస్తున్నాను. చిట్టచివరకు ఇంతకాలానికైనా సరే ఈ చట్టాన్ని తెచ్చి రైతులకు ఊరడింపు కలిగే విధంగా ప్రభుత్వం కృషి చేస్తున్నందుకు అభినందిస్తున్నాను. రైతులను కూడా ఈసభ ద్వారా కోరుతున్నాను. మీరు ఆత్మహత్యలకు పాల్పడవద్దు అని వారికి భరోసా ఇవ్వవలసి ఉంది.

" ఆరుగాలం కష్టపడితివి
కరవు కోరల చిక్కిపోతివి
పరువు కోసం కలతచెంది
పురుగుమందులు తాగబడితివి
పౌరుషంగా బ్రతుకవలెనన్నో -రైతన్న నీవు
పోరుబాటలో సాగవలెనన్నో - రైతన్న నీవు.
గుండె ధైర్యం చెదరకన్నా
నిండు ప్రాణం వదలకన్నా
దండిగా రైతాంగ బలగం

అండగా నీకుండునన్నా
బొందితో జీవించి ఉండాలి –రైతన్న నీవు
అందుకై పోరాడు చుండాలి ''.

నమస్కారం.

ము.1.20

శ్రీ జి. కిషన్ రెడ్డి(హిమాయత్‌నగర్): అధ్యక్షా, రెవిన్యూ శాఖ మంత్రిగారు రుణ విమోచన, వాయిదా వేయడం కోసం ప్రవేశపెట్టినటువంటి బిల్ వుద్దేశం మంచిదే. కానీ యిందులో చిత్తశుద్ధి వున్నట్లుగా కనబడడం లేదు. ఇందులో కొన్ని మౌలికమైన అంశాలు వున్నాయి. వచ్చే ఆరు నెలల తరువాత రైతుల పరిస్థితుల్లో ఏ రకంగా మార్పు వస్తుందో చెప్పవలసిన అవసరం వుంది. ఈరోజు విత్తనాలు, క్రిమి సంహారక మందులు, ఎరువులు, గిట్టుబాటు ధరలు మొదలైన అనేక రైతుల సమస్యలు వున్న నేపథ్యంలో కేవలం ఆరు నెలల మారిటోరియం పెట్టారు. దాన్ని పెంచవలసిన అవసరం వుందని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. అదేవిధంగా నేషనలైజ్డ్ బ్యాంక్స్ కానివ్వండి, కోఆపరేటివ్ బ్యాంక్స్ కానివ్వండి వీటి ద్వారా గ్రామీణ రైతులు అప్పులు తీసుకొని, తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్న సంఘటనలను పత్రికల్లో చూస్తున్నాము. ప్రైవేట్ వారి విషయం చెబుతున్నారు. ప్రైవేట్ రుణాలు న్యాయస్థానాల ద్వారా సెటిల్‌మెంట్ కావు. అవి ప్రభుత్వ దృష్టికి రావు. ఈ చట్టం ద్వారా రైతులకు మేలు జరగదు. రైతులకు నిజంగా మేలు చేయాలనుకుంటే, రైతుల ఆత్మహత్యలను ఆపాలంటే, కోఆపరేటివ్ మరియు కమ్మర్షియల్ బ్యాంక్‌లను ఈ చట్ట పరిధిలోకి తీసుకురావాలని తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను . అదే విధంగా గతంలో రుణంపై వడ్డీ 16 శాతం వరకు వుండగా, వాజ్‌పాయి గారి యన్‌డిఏ ప్రభుత్వంలో దాన్ని 9 శాతానికి తగ్గించిన విషయం మనందరికీ తెలుసు. ఇప్పుడున్న పరిస్థితులను దృష్టిలో వుంచుకొని , రైతు రాజ్యం అని చెబుతున్న మీరు రుణంపై వడ్డీ రేటును యింకా తగ్గించాలని, నాలుగు లేదా ఐదు శాతం చేయాలని, కేంద్రంలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వమే వున్నందున వారితో మాట్లాడి నేషనలైజ్డ్ బ్యాంకులను, కోఆపరేటివ్ బ్యాంకులను ఈ చట్ట పరిధిలోకి తీసుకురావాలని కోరుతున్నాను.

అంతే కాకుండా చిన్న, సన్నకారు రైతులు రు. 25 వేల లోపు తీసుకున్న అప్పులను – నేషనలైజ్డ్ బ్యాంకుల ద్వారా కానివ్వండి, కమ్మర్షియల్ బ్యాంకుల ద్వారా కానీయండి, ప్రైవేట్ వ్యక్తుల వద్ద కానీయండి – రద్దు చేయవలసిన అవసరం వుంది. వారికి రుణ విమోచన చేయవలసిన అవసరం వుంది. ఈ దిశగా ప్రయత్నం చేస్తే రైతుకు నిజంగా మేలు చేసినట్లవుతుంది. ఈ రకం చట్టాలు కేవలం ప్రచారం చేసుకోవడానికి మాత్రమే ఉపయోగపడతాయి. నిజంగా రైతులను ఆదుకోవాలంటే 'కిసాన్ క్రెడిట్ కార్డ్స్' రైతులందరికీ యివ్వాలి. ఆ రకంగా చేసినప్పుడే నిజంగా రైతులకు మేలు చేసినట్లు అవుతుంది. వారిని నిజంగా ఆదుకున్నట్లు అవుతుంది. ఆరు నెలల కాలంలో రైతులు వాణిజబ్యాంకుల, కోఆపరేటివ్ బ్యాంకుల, ప్రైవేట్ వ్యక్తుల రుణాలు చెల్లించే పరిస్థితి రాదు. నిజంగా రైతులకు మేలు చేయాలంటే కనీసం రెండు సంవత్సరాల కాలం కమ్మర్షియల్ బ్యాంక్స్, కోఆపరేటివ్ బ్యాంక్స్, ప్రైవేటు వ్యక్తుల విషయంలో మారిటోరియం విధించవలసిన అవసరం వుంది. అంతే కాకుండా ఈ బిల్ కొండను తవ్వి ఎలుకను పట్టినట్లుగా కూడా లేదు. కనీసం కొండను తవ్వినందుకుగాను ఎలుకనైనా పట్టండి. లేనట్లయితే మనం రైతులకు న్యాయం చేసినట్లు కాదు. మీరు ' మాది రైతు రాజ్యం' అని ప్రచారం చేస్తున్నారు. ఈ బిల్ ద్వారా రైతు రాజ్యం రాదు. ఈ బిల్ ద్వారా తాత్కాలిక ప్రచారం మాత్రం వస్తుంది. మీకు నిజంగా చిత్తశుద్ధి వుంటే రు. 25 వేల లోపు వున్న అప్పులను మాఫీ చేయడం, రెండు సంవత్సరాల కాలం మారిటోరియం విధించడం చేయండి. ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులు వసూలు చేసే వడ్డీరేటు విపరీతంగా వుంటోంది. ప్రైవేట్ వడ్డీ వ్యాపారస్థులకు చెల్లించే వడ్డీ రేటు నేషనలైజ్డ్ బ్యాంకుల వడ్డీరేటుతో సమానంగా వుండే విధంగా చట్టంలో మార్పు తీసుకురావలసిందిగా కోరుతున్నాను. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ఈ చట్టంలో ఈ మేరకు మార్పులు, సవరణలు చేయవలసిన అవసరం వుందని మనవి చేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ గుమ్మడి నర్సయ్య(ఎల్లందు): అధ్యక్షా, మనం రైతులకు సంబంధించిన విషయం మీద యిప్పుడు మాట్లాడుకుంటున్నాము. పెద్దలందరూ రైతులను ఆదుకునే విషయంలో చాలా సూచనలు చేశారు. మొన్న జరిగిన ఐదు రోజుల శాసనసభ సమావేశాల సందర్భంగా ప్రభుత్వం కుడా ఎంతో ఆరాటం ప్రదర్శిస్తూ రైతుల విషయంలో హామీలు యిచ్చింది. ఒక వైపు ప్రభుత్వం రైతుల్లో మనో ధైర్యం పెంచడం కోసం సహాయసహకారాలు అందిస్తూ, హామీలు యిస్తున్నప్పటికీ ఆత్మహత్యలు కొనసాగుతున్నాయి. దీనికి కారణం గత ప్రభుత్వాల వైఫల్యం అనేది మనకు తేటతెల్లంగా కనబడుతోంది. రైతుల ఆత్మహత్యలను ఆపడం కోసం యిప్పుడున్న ప్రభుత్వం ఎంత ధైర్యం చెప్పినా, ఆత్మహత్యలు జరుగుతూనే వున్నాయి. రైతులకు మేలు చేసే వుద్దేశంతో యిప్పుడు ఈబిల్ తేవడం జరిగింది. ఈ బిల్లులో రైతుల అప్పులను ఆరు నెలలపాటు నిలుపుదల చేయాలనే అంశం వుంది. అధ్యక్షా, రైతులకు పంటలు చేతికి వచ్చి వాళ్లు కాస్త గాలి పీల్చుకోవాలంటే ఆరు నెలల టైమ్ సరిపోదు. వారికి గతంలో చేసిన అప్పులు వుండగా, మళ్లా అప్పులు చేయవలసిన అవసరం వుంది. ఎన్నో రకాల ఒత్తిడులను రైతులు భరిస్తున్నారు. కనీసం ఒక్క సంవత్సరం అయినా మారిటోరియం టైమ్ పెంచవలసి వున్నది. ఒక్క సంవత్సరం అయినా యిచ్చినట్లయితే వాళ్లు కొత్తగా చేసే అప్పులను, గతంలో చేసిన అప్పులను తీర్చడానికి ప్రయత్నం చేయగలుగుతారు. ఈ బిల్‌లో మారిటోరియం ప్రకటించారే తప్ప వడ్డీ విషయం ప్రస్తావించలేదు. మా పార్టీ తరఫున మీ దృష్టికి ఒక విషయం తీసుకురాదలచుకున్నాను. ఇప్పటికే అధిక వడ్డీలతో రైతుల నడుము విరగ్గొట్టే పరిస్థితి వుంది. అందువల్ల రైతులను ఆదుకోవడం కోసం మారిటోరియం మాత్రమే కాకుండా , వడ్డీ లేకుండా అసలు మాత్రమే రైతు చెల్లించే పరిస్థితులను కల్పించాలి. రైతులను ఆ విధంగా ఆదుకోవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. రుతు పవనాలు వస్తున్నాయని, ఇక రైతులకు యిబ్బందులు వుండవని, కొత్త అప్పులు యిస్తామని, పాత అప్పులను ఆపి వేస్తామని అనుకుంటే అది పొరబాటు. రుతుపవనాలు బలంగా లేవు. బలహీనంగా వున్నాయి. తుఫానులు, వాయుగుండాలు వస్తే తప్ప వర్షాలు పడని పరిస్థితి వుంది. రైతులు ధైర్యంగా విత్తనం వేసే పరిస్థితి లేదు. మంచి విత్తనాలు, పురుగుమందులు అందిస్తామంటున్నారు. రైతులు అవన్నీ తీసుకు వెళ్లేంత టైమ్ లేదు. ఇప్పటికే తాలు విత్తనాలు రైతుల దగ్గరకు వచ్చాయి. లేబుల్స్ తగిలించి డిస్ట్రిబ్యూటర్స్‌తో పంపిస్తున్నారు. మా జిల్లాలో జిల్లా కలెక్టర్ గారికి, అధికారులకు ఫిర్యాదు చేసినా అంతగా ప్రయోజనం కనిపించడం లేదు. చెకింగ్ చేసే అధికారులు లైసెన్స్‌లు వున్న వారిని చెక్ చేస్తున్నారు తప్ప జీప్‌లో వేసుకొని వెళ్లి తాలు విత్తనాలు సప్లయ్ చేసే వారిని చెక్ చేయడం లేదు. మంచి విత్తనాలు సరఫరా చేయడం ద్వారా చక్కటి పంటలు పండించే ఏర్పాటు చేయవలసిందిగా , రైతులను ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. మారిటోరియం టైమ్ పొడిగించాలి. రైతు వడ్డీ లేకుండా అసలు మాత్రమే చెల్లించే పరిస్థితి రావాలి. వారికి మంచి విత్తనాలు, ఎరువులు సరఫరా చేసి ఆదుకోవాలని కోరుతూ, సెలవు తీసుకుంటున్నాను.

మ.1.30

శ్రీ డి. ప్రసాదరావు (రెవిన్యూ శాఖా మంత్రి ): అధ్యక్షా, ఈనాడు నేను ప్రవేశపెట్టినటువంటి బిల్లు మీద వివిధ పార్టీలకు చెందిన గౌరవ సభ్యులు రాజేశ్వరరావుగారు, తమ్మినేని వీరభద్రంగారు, వెంకటరెడ్డిగారు, సత్యనారాయణరెడ్డిగారు, రాజయ్యగారు ప్రభుత్వానికి కొన్ని సూచనలు చేశారు. వారి సూచనలు, మాట్లాడిన విషయాలను విన్న తరువాత, స్థూలంగా ఈ బిల్లుకు ఎవరూ వ్యతిరేకంగా లేరనే విషయం స్పష్టంగా ఈ సభకు అర్థమయింది. రైతులు కష్టాల్లో ఉన్నారనే మాటను కూడా మనస్ఫూర్తిగా అందరూ అంగీకరించినట్లుగా కనిపిస్తున్నది. అయితే కొన్ని, కొన్ని సూచనలు చేశారు. అందులో సాధ్యమైనవి కొన్ని ఉంటే, అసాధ్యమైనవి కొన్ని ఉన్నాయి. ఇంకా రైతాంగానికి ఇతోధికంగా మేలు చేయాలనే ఆవేదన వ్యక్తం చేశారు. వాటన్నింటిని ప్రభుత్వం తిరస్కరించడం లేదు. ఈ ఒక్క బిల్లును ప్రవేశపెడితేనో, లేదా ఆరు మాసాలు మారటోరియం విధించినంత మాత్రానో రైతాంగ సమస్యలన్నీ సమసిపోతాయనే భావన ప్రభుత్వానికి ఏ మాత్రం లేదు. ఈ ప్రభుత్వం కేవలం 37 రోజులు మాత్రమే పూర్తి చేసుకుంది ఈనాటికి. గౌరవ దేవేందర్‌గౌడ్‌గారు కొద్దిగా కోపడ్డారు. ఇందాక సత్యనారాయణరెడ్డిగారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మూడు వేల మంది రైతులు చనిపోయిన విషయాన్ని రిఫెర్ చేస్తే, ఏ ఆధారంగా చెప్పారని వారు

కోపడ్డారు. అది కూడా చూశాను. అదే పార్టీకి చెందిన రాజేశ్వరరావుగారు మాట్లాడినపుడు కూడా వారు ఒక మాట చెప్పారు. సుమారు 400 మంది రైతులు వివిధ ప్రాంతాలకు చెందిన వారు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చనిపోయారని ఈ ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చారు. నేను అడుగుతున్నాను--మీరంతా సుమారుగా రైతాంగ కుటుంబాల నుండి వచ్చిన వారే. ఈ 37 రోజుల్లో మీరన్నట్లుగా 407 మంది రైతులు చనిపోతే, ఏ కారణం చేత చనిపోయి ఉంటారని మీరు భావిస్తున్నారు? ప్రభుత్వం ఫ్రీగా కరెంట్ ఇచ్చింది అనే ఆవేదనతో చనిపోయారా? గతంలో ఉన్న బకాయిలన్నింటిని రద్దు చేస్తూ, వారిని ఋణ విముక్తులను చేసినందుకు ఈ 407 మంది రైతులు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత చనిపోయారా? లేదా చౌకగా వడ్డీ ఇచ్చే విషయం పరిశీలిస్తాం అనే విషయం చెప్పడం వల్ల రైతులు చనిపోయారా? లేదూ, వర్షాలు కురిపించడానికి అవసరమైన ధనాన్ని పెడతాం, మేఘమథనం చేద్దాం, డ్రాట్ ప్రోన్ ఏరియాల్లో వర్షాన్ని తెచ్చే ప్రయత్నం చేద్దామనే మాట చెప్పడం ద్వారా బాధ కలిగి ఆత్మహత్య చేసుకుంటున్నారా? మీరు ఆలోచించాలని కోరుతున్నాను. ఈనాడు మీరన్నట్లుగానే 407 మంది రైతులు చనిపోతే, ఎవరు కారకులు? అటు వైపు కూర్చొని మేము చెప్పాం--రైతుల ఉసురు తగులుతుందని కళ్లల్లో నీళ్లు పెట్టుకొని చెప్పాం . విత్తనాలు అడిగితే వీపులు *చిదగొట్టారు మీ వెస్ట్ గోదావరి డిస్ట్రిక్ట్‌లో. రైతులకు మరో నాలుగు గంటలు ఎక్కువ కరెంట్ ఇవ్వమని అడిగితే లేదూ అని చెప్పవచ్చు కదా, తుపాకులు ఎక్కిపెట్టారే.* ఉచితంగా కరెంట్ ఇస్తామని సభా నాయకుడు అంటే, మీ నాయకులు అన్నారు ఉచిత విద్యుత్ కేవలం తీగల మీద బట్టలు ఆరేసుకోవడానికి మాత్రమే పనికి వస్తుందని. మనస్సు లేదు మనకు. రైతాంగానికి మేలు చేద్దామనే ఆలోచన లేకపోవడం వల్లే ఆ ఆలోచనలు మీకు కలుగలేదు. ఈనాడు ఒకేసారి 1200 కోట్ల రూ.ల బకాయిల రద్దు చేయాలని ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షిస్తూ, ప్రక్క రాష్ట్రాలు కూడా దానిని అనుసరించాలనే ఆలోచనకు వచ్చాయి. మీరు చెప్పండి. మీరు ఈనాడు ఈ విధంగా మాట్లాడటం ఏ మాత్రమైనా గౌరవంగా ఉందా? మేము ఆనాడు చెప్పితే మీరు వినలేదే. దానికి భిన్నంగా ఈ 37 రోజుల్లో ఎన్నో చర్యలు తీసుకున్నాం . ఈ ఒక్క బిల్లుతో అంతా అయిపోతుందని మేము అనుకోవడం లేదు. ఇప్పుడు కూడా అప్పులు ఎగొట్టేయమని చెప్పడం లేదు. పాపం రైతులు బాధల్లో ఉన్నారు. ఋణాల మారటోరియం విషయంలో మన పరిధిలో ఉన్న దానిని మనం చేద్దాం . బ్యాంకులకు మనం ఈ చట్టాన్ని వర్తింప చేయలేము. మన పరిధిలో లేదు. కేవలం ఆరు మాసాలు ఆగుదాం, రైతుల మీద కొంత ఒత్తిడి తగ్గించుదామనేదే ఈ ప్రయత్నం . చిన్న చిన్న తప్పులు దొర్లొచ్చు. ఎర్రెటా ఉన్నాయి. గతంలో కూడా ఉన్నాయి. మనం రెక్టిఫై చేసుకున్నాం . ఈ బిల్లులో మన లక్ష్యాన్ని స్పష్టంగా చెప్పాం . ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్థుల నుండి ఆరు మాసాల పాటు రైతాంగం మీద ఒత్తిడి లేకుండా ఉపశమనం కల్గించడానికి మాత్రమే ఈ బిల్లును ప్రవేశపెట్టడం జరిగింది. అది స్పష్టంగా చెప్పడం జరిగింది. రైతులు తమ అప్పులన్నింటిని ఎగ్గొట్టేయమని ఎక్కడా చెప్పడం లేదు. మీరు చెప్పిన మాటతో మేము కూడా అంగీకరిస్తున్నాం . ఈనాడు రాష్ట్ర రైతాంగానికి అవసరమైన అప్పు అంతా కేవలం ఫైనాన్షియల్ ఇనిస్టిట్యూషన్స్ నుండి దొరకడం లేదు. బ్యాంకులు కాని, సొసైటీలు కాని రైతాంగానికి అవసరమైన వనరులను సమకూర్చలేకపోతున్నాయి. కాబట్టి ప్రయివేట్ క్రెడిటర్స్ అవసరం ఉందని మనమందరం గుర్తించాం . కాబట్టి వారి పీకను ఒకేసారి నొక్కే కార్యక్రమం చేస్తే రైతాంగానికి అవసరమైన ఫైనాన్స్ ఇప్పించే పరిస్థితి ఈ దేశంలో కాని ఈ రాష్ట్రంలో కాని ఉండదని అందరం అంగీకరించాము. అందుచేతనే ఆరు మాసాల పాటు ఉపశమనం కల్గిద్దామనుకున్నాం . ఇంతకు మించి ఈ బిల్లులో పెద్ద లక్ష్యాలు ఏమి లేవు. ఈ ఒక్క దాంతోనే అన్ని సమస్యలు పరిష్కారం అయిపోతాయని అనుకోవడం లేదు. మిత్రులు కొంత మంది చెప్పారు ఆరు మాసాలు కాదు, సంవత్సరం పాటు నిలుపుదల చేయండని. ఆరు మాసాల తరువాత ఫలితాలు ఎలా ఉన్నాయో సమీక్షిద్దాం . దీని వల్ల ఎంత మందికి ఉపశమనం కలిగిందో ఆలోచిద్దాం . అప్పుడు అవసరమైతే సభా నాయకుడు ఆలోచన చేస్తారు. మీరు చెప్పిన అభిప్రాయాల్లో కూడా ఏవి ప్రాక్టికల్‌గా ఉన్నాయో చూసి ముందుకు పోదాం . కాబట్టి ఈ బిల్లుకు సంబంధించి పెద్ద వివాదాల్లోకి పోవలసిన అవసరం లేదు. ఆబ్జెక్టివ్స్‌లో పెద్ద తేడా కనిపించడం లేదని మీకు మనవి చేస్తున్నాను. ఈనాడు రైతాంగం కొంత సంతోషంగా ఉంది-- ఈ ప్రభుత్వం మన వైపు చూస్తున్నది, మన సమస్యల్ని బాధ్యతగా పరిష్కరించేందుకు ప్రయత్నం చేస్తున్నదనే కొంత విశ్వాసం వారిలో కల్గింది. గతంలో మేము చెప్పాం -- మోటార్లు పట్టుకొనిపోయిన సందర్భాలున్నాయి, మీటర్లు పట్టుకొని పోయిన సందర్భాలున్నాయి, స్టార్టర్లను పట్టుకునిపోయిన సందర్భాలున్నాయి. మా ఎం .ఎల్.ఏ . అరెస్టు అయిన విషయాన్ని కూడా మీకు జ్ఞాపకం

చేస్తున్నాను. నా స్వంత గ్రామంలో పెరిగిన ఛార్జీలు చెల్లించలేక బాధలు పడుతున్నారని చెపితే, ఎవరూ పట్టించుకున్న సందర్భం లేదు. శాసనసభలో ఒక శాసనసభ్యుడిగా ఆనాడు అప్పటి గౌరవ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొని వస్తే ఎంతో రిలక్టెంట్‌గా వ్యవహరించారు. రైతులు నిరాశ, నిస్పృహలతో కొట్టుమిట్టాడుతున్నారని చెపితే, ఆనాటి ప్రభుత్వం పట్టించుకోలేదే ! అందువల్ల ఈ ప్రభుత్వం ఈనాడు రైతాంగాం పడుతున్న బాధలను చూసి, దానికి ఎంతో ప్రాధాన్యత ఇచ్చి ఈ బిల్లును తీసుకొని వస్తే అందరూ హర్షిస్తారని అనుకున్నాను, కానిని విమర్శించడానికే సమయాన్ని వృథా చేసి, దానిని కూడా రాజకీయం చేయాలని ప్రయత్నం చేస్తున్నారు. ఇది ధర్మం కాదు. అందరం కలిసికట్టుగా ఉందాం. మీరు ఇచ్చిన సూచనలు ఈ బిల్లు పరిధిలో ఉంటే, రేపు పూర్తి వివరాలతో వ్యవసాయ శాఖ మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇస్తామన్నారు, ఈ 37 రోజుల్లో ఈ ప్రభుత్వం ఏమేమి చర్యలు తీసుకున్నదో ఆయన చెపుతారు. ఇంకా అవసరమైతే, మీ సూచనల్లో సాధ్యమయ్యేవి ఉంటే, ఎన్ని ఇబ్బందులు ఉన్నప్పటికీ, రైతాంగానికి ప్రాధాన్యం ఇచ్చి, ఆ దిశగా ముందుకు వెళ్లతాం . ఇక ఏ ఒక్క గంట లేట్ అయినా ఇంకొక ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్తుడి ఒత్తిడికి ఏ ఒక్క రైతు చనిపోయినా, ఈ సభలోని సభ్యులు దానికి కారకులు కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును ఆమోదించమని కోరుతున్నాను. బిల్లులో చిన్న ప్రొవిజన్ కూడా ఉంది. ఈ ఆరు మాసాల్లో దీనిని అమలు చేసే విషయంలో ఏవైనా ఇబ్బందులు వస్తే, వాటిని రెక్టిఫై చేసుకునే అవకాశం ఉంది. రూల్స్ రూపొందించుకునేటప్పుడు వాటిని చేసుకోవచ్చు. ఈ ఆరు మాసాలు చూద్దాం, ఫలితాలు చూద్దాం . ఇంకా మెరుగైనా ఫలితాలు వస్తాయని అనుకుంటే అప్పుడు సభా నాయకులు ఆలోచన చేస్తారు. అందుకు ఏ దిశ వైపు వెళ్లాలో ఆ దిశగా పోదాం . మరికొంత మంది రైతులు చనిపోకుండా నిరోధించేందుకు ఈ బిల్లు ద్వారా ప్రయత్నం చేద్దాం . కాబట్టి దీనిని యాజ్ ఇట్ ఈజ్‌గా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ సిహెచ్.అయ్యన్న పాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, రైతులకు సంబంధించి మంత్రిగారు మంచి బిల్లును ప్రవేశపెట్టారు. ఇందులోని సాధ్యాసాధ్యాల గురించి మంత్రిగారు చెప్పడం జరిగింది. అయితే ఈ మారటోరియం అనే దానిని కమర్షియల్ బ్యాంకులకు మరియు కోఆపరేటివ్ బ్యాంకుల అప్పులకు కూడా వర్తింప చేస్తే బాగుంటుంది. దాని వల్ల ఎక్కువ సంఖ్యలో రైతులకు మేలు జరుగుతుంది. రెండవది, ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్తులు ఎవరైనా ఈ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే, వారి మీద ఎటువంటి చర్యలు తీసుకుంటారో బిల్లులో చెప్పలేదు. దానిని గురించి రైతాంగానికి, ప్రజలకు చెప్పవలసిన అవసరం ఉందని మీకు తెలియచేస్తున్నాను.

శ్రీ జి. దేముడు (చింతపల్లి): అధ్యక్షా, నేను కూడా అవే విషయాలు చెప్పాలనుకున్నాను. బిల్లులో కమర్షియల్ బ్యాంకులు, సహకార బ్యాంకుల్ని మినహాయించారు. ఇందాక మా ఫ్లోర్ లీడర్‌గారు కూడా చెప్పారు. ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతుల్లో ఎక్కువ మంది ప్రయివేట్ వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పులు తీసుకున్న రైతులే కాకుండా, సహకార మరియు కమర్షియల్ బ్యాంకుల నుండి కూడా తీసుకున్న రైతులున్నారని చెప్పారు. కనుక ఈ బిల్లు పరిధిలోకి ఆ బ్యాంకులను కూడా తీసుకుని వస్తారా?

మ.1.40

శ్రీ నోముల నర్సింహయ్య : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కూడా సభలో ఉన్నారు. ఒక్క విషయం పరిశీలించాలని కోరుతున్నాను. కమర్షియల్ బ్యాంకుల్ని పెట్టడానికి, వాటికి సంబంధించిన ఇన్‌వాల్వుమెంటు పెడితే అనేక ఇబ్బందులు వస్తాయంటున్నారు. అయితే ఒక్క విషయం. ఆరు మాసాల మారటోరియం పెడుతున్నారు. కొంత ఉపశమనం ఉంటుంది. నిజమే. అయితే మీరు స్టేట్ లెవెల్లో ఒక కమిషన్ వేయాలి. దీని ద్వారా ఒక ఏజెన్సీ ఉండి, ఎక్కడెక్కడ ఎంతమంది రైతులకు అప్పులున్నాయో చూడాలి. సన్న చిన్న కారు రైతుల రుణాలు మాఫీ చేయడానికి ఇది అవసరం. అంతా సాధ్యం కాదు, కాకపోతే కనీసం వడ్డీ మాఫీ చేయడానికి ఒక ప్రణాళిక అవసరం. మేము ఎమెండుమెంటు ఇచ్చాము. అలాగే కమిషన్ వేస్తారా లేదా చెప్పండి. దీని వల్ల ఇబ్బంది లేదు.

రెండవది, ఇప్పుడే చెప్పారు, ఉన్న ప్రైవేటు వ్యక్తులు అప్పులు ఇవ్వడం లేదు. ఇటు ప్రైవేటు వ్యక్తులు అప్పులు ఇవ్వడం లేదు. అటు బ్యాంకులు ఇవ్వడం లేదు. అమ్మ పెట్టా పెట్టదు, అడుక్కు తినా నివ్వదన్నట్టు ఉంది. అయితే మంత్రి గారు చెప్పిందానితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. కాని ఈ విషయాలు వెంటనే పరిశీలనలోకి రాకపోతే రైతు ఆందోళనలో ఉన్నాడు. మనందరం అర్థం చేసుకోవాలి. అందుచేత మనం ప్రకటించిన వాటిని రైతుకు ఇవ్వడానికి, స్పీడప్ చేయడానికి ప్రయత్నం చేస్తారా? కమిషన్ వేస్తారా లేదా? ఆ విధంగా నిర్దేశిస్తారా లేదా? వడ్డీ మాఫీ ఇస్తారా లేదా?

శ్రీ డి. నరేంద్ర కుమార్(పొన్నూరు): అధ్యక్షా, సహకార ఋణాలు, సహకార సంఘాలు దీని పరిధిలోకి రావడం అసాధ్యం అన్నారు. కేవలం ప్రైవేటు వ్యక్తులే దీని పరిధిలోకి వస్తారన్నారు. ఈవేళ పత్రికలలో వచ్చింది. ఆప్కాబ్ వారు ఆదేశాలు జారీ చేసినట్లు, కరువు పరిధిలో ఉన్న 462 మండలాల్లో తప్పించి, మిగిలిన మండలాల్లో గత కొన్నేళ్లుగా ఉన్న బకాయిలను రైతాంగం నుంచి వసూలు చేయడానికి ఆదేశాలు ఇచ్చినట్లు పత్రికలో వచ్చింది. ఇందాకా కమ్యూనిస్టు నాయకులు అన్నారు. ఆ విధంగా అక్కడక్కడ కొన్ని సంఘటనలలో సహకార రంగానికి సంబంధించిన ఆప్కాబ్ ఆదేశాలు ఇచ్చిందని. సహకార శాఖలో ఉన్న అధికారులు ఇప్పటికీ రైతుల వద్దకు వెళ్లి వత్తిడి చేస్తున్నారు. ఇప్పుడు మీరు ప్రైవేటు వ్యక్తుల మీద చట్టం తెస్తున్నారు, కాబట్టి ఇటువంటి పరిస్థితులలో ఉన్న రైతాంగం మీద వత్తిడి లేకుండా చేయడానికి, ప్రభుత్వ పరంగా ఉన్న సహకార శాఖలో వత్తిడి చేయకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. సుబ్బారాయుడు (నర్సపూర్): అధ్యక్షా, ఒకటే క్లారిఫికేషను. ఈ నాడు రైతులకు 6 మాసాల పాటు మారటోరియం ప్రకటించడం మంచిదే. దీనిని కేవలం ప్రైవేటు వ్యక్తుల ఋణాలకే పరిమితం చేశారు. ఖచ్చితంగా కమర్షియల్ బ్యాంకులకు, కోఆపరేటివ్ బ్యాంకులకు కూడా ఈ విధానం ఉండే విధంగా చేయాలని కోరుతున్నాను. 6 నెలలు ప్రకటించారు. రైతు అప్పు కట్టలేడు. నేను అడిగేది, ఈనాడు రైతు అప్పు కట్టలేకపోవడమే కాదు. రైతు పెట్టుబడి పెట్టి వ్యవసాయం చేయాలి. వ్యవసాయం చేయడానికి, పెట్టుబడి పెట్టడానికి, రైతుకు ఆర్థిక సహాయం చేయడానికి ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటారా?

శ్రీ టి. దేవేందర్‌గౌడ్ : అధ్యక్షా, రెవెన్యూ మినిస్టరు గారు మాట్లాడుతూ, నేను మూడు వేల మంది వివరాల గురించి, ఇంతకు ముందు బాగా కోపం చేశానని అన్నారు. గవర్నమెంటుని అడిగితే గత ప్రభుత్వ హయాములో 9 సంవత్సరాలు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ప్రధానమైన రాజకీయాంశంగా మొన్న ఎన్నికలలో చేశారు. ఈ రోజు ప్రభుత్వం మీ చేతుల్లోకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వమూ, మనమందరమూ కూడా తెలుసుకోవాలి. ఎంతమంది చనిపోయారు? మూడు వేలు, నాలుగు వేలు అంటున్నారు. సోనియా గాంధీ గారిని అనంతపురం తెచ్చారు, పెద్ద రాజకీయం చేశారు. మేము ఆ రోజు నుంచి చెప్పాము, వినిపించుకోలేదు. ఎన్నికలలో ప్రధానమైన అంశంగా చేశారు. ఎంతమంది రైతాంగం చనిపోయారు? ఈ రోజు మేము లిస్టు ఇచ్చాము, 466 మంది చనిపోయారని, వారి అడ్రసులు, పేర్లు, గ్రామాలతో సహా. మీ ప్రభుత్వం వచ్చేక జరిగిన వాటి వివరాలు ఇచ్చాము. అది కూడా వెరిఫై చేయండి. ఖచ్చితంగా ఎంతమంది చనిపోయారో దయచేసి స్పష్టం చేస్తారా? So that people must know. ఈ విధంగా మిస్లీడ్ చేసి, ఏదో జరిగిపోయిందని కాదు. అది ఎంతవరకూ వాస్తవమో మీరిప్పటికైనా చెప్పండి. కోపం కాదు. వాస్తవాలు చెప్పండి.

శ్రీ ధర్మాన ప్రసాదరావు : స్పీకరు గారూ, వ్యవసాయ సంబంధిత కారణాల వల్ల చనిపోయిన కుటుంబాలకు ఇప్పటికే ప్రభుత్వం ఒక ప్యాకేజీని ఎనౌన్సు చేసి, అమలు చేయడం జరుగుతోంది. వ్యవసాయ సంబంధిత కారణాలతో చనిపోయిన కుటుంబాలు ఏవో ఇప్పుడు జిల్లాల యంత్రాంగం ఐడెంటిఫై చేసే కార్యక్రమం జరుగుతోంది. సంబంధిత ఆర్డీవో, డిఎస్‌పి, అసిస్టెంట్ డైరెక్టర్ (అగ్రికల్చర్) లతో ఒక కమిటీ వేసి, ఆ కారణాలను పరిశీలించమని చెబుతున్నాం. జెన్యూయిన్ కేసులు ఏవి,

వ్యవసాయ కారణాలు ఉన్నాయా అనేవి ఐడెంటిఫై చేస్తున్నారు. భారీ సంఖ్యలో 98 నుంచి ఈ ప్యాకేజీ అమలు చేయాలని, ప్రభుత్వం ఇప్పటికే తీసుకుంది కనుక ఆ విధంగా రిపోర్టు చేసి, ఏఏ జిల్లాలలో ఎన్ని కుటుంబాలు ఈ కారణాలతో ఉన్నాయో చూడటం జరుగుతోంది కనుక దీనికి కొంత సమయం కావాలి. ఈ వివరాలు తప్పకుండా సభ ముందు పెడతాము. ప్రభుత్వం చెబుతుంది. దీనిలో దాచేది ఏం లేదు. సహాయం చేయడానికి ఒక ప్యాకేజీ పెట్టింది. ఈ బిల్లు సందర్భంగా కొన్ని సలహాలు వచ్చాయి. కమిషన్ వేయమంటున్నారు. పరిధి పెంచమంటున్నారు. విషయాన్ని సభానాయకులు తర్వాత స్పష్టంగా చెబుతారు. కాబట్టి ఈ బిల్లును ఆమోదించాలని, రేపటి నుంచే అమలులోకి రావడానికి ప్రయత్నం చేయాలి కనుక ఇతర విషయాల జోలికి పోవడం లేదు. కేవలం ప్రైవేటు క్రెడిటార్సు విషయంలో 6 మాసాల ఉపశమనం ఇవ్వడానికి తప్ప ఇంకొకటి కాదు. ఇతర విషయాలు ఈ బిల్లులో చొప్పించడానికి వీలుండదు. ఆలోచించి, సంబంధిత నిర్ణయాలు చేసి, తగు చర్యలు తీసుకుంటాము.

(INTERRUPTIONS)

MR. SPEAKER: The Minister will come back with the latest information. Anyhow, tomorrow also the agriculture related subject is coming up.

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు: అధ్యక్షా, నేను ప్రొటెస్టు చేస్తున్నాను. సమయం ఇవ్వాలి. అధ్యక్షా, దీనికంటే ముందు మంత్రి గారిని సూటిగా ఒక క్లారిఫికేషను అడుగుతున్నాను. గతంలో మీరు కూడా ప్రతిపక్షంలో ఉన్నారు. ప్రతిపక్షంలో ఉన్నపుడు, దేశంలో 4 వేల మంది ఆత్మహత్యలు చేసుకుంటే దానిలో ఆంధ్రప్రదేశ్‌లోనే 3 వేలకు పైగా ఆత్మహత్యలు చేసుకున్నారని మీరు అన్నారు. గవర్నమెంటులోకి వచ్చాక రెవ్యూ చేశామన్నారు. మంత్రి గారు 1989 నుంచి ఇప్పటివరకూ లెక్కలు చెబుతున్నారు. మరి ఆ రోజు చెప్పినవి తప్పా? ఈ రోజు గవర్నమెంటులోకి వచ్చేక లెక్కలు లేవు. మరి ఏ ఆధారం చేసుకుని ఆనాడు చెప్పారు? రాష్ట్ర ప్రజానీకానికి చెప్పాల్సిన అవసరం ఉంది. ముఖ్యమంత్రి గారు గాని, మంత్రి గారు గాని సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.

MR. SPEAKER: Your protest is well taken. Now I am putting the clauses to vote.

(INTERRUPTIONS)

(Addressing the Leader of the Opposition) Are you withdrawing your protest?

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : ఫైనల్‌గా చెబుతాను.

మ 1 .50

మీరు బిల్ pass చేస్తున్నారు . ఫైనల్‌గాచెబుతాము అధ్యక్షా .

శ్రీ జి కిషన్ రెడ్డి : రైతులు అనే పదంతో పాటు రైతుకూలీలు అనే పదం పెట్టాలని అడిగాము .

మిస్టర్ స్పీకర్ : దానిపైన చెబుతారు . ఇప్పుడై తే బిల్ యాక్సెప్ట్ చేయండి . He said that he would come back again. After six months the extension of the period will be considered.
The question is :

" That the Andhra Pradesh Farmers Agricultural Debts (Moratorium) Bill, 2004 be taken into consideration. "

(PAUSE)

The motion was carried and the Bill was considered.

MR. SPEAKER: Now, I shall put the clauses to vote.

**CLAUSE - 2:**

MR. SPEAKER: There are no amendments to Clause 2. The question is :

" That Clause 2 do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 2 was added to the Bill.

**CLAUSE - 3:**

శ్రీ వై రామకృష్ణుడు ః అధ్యక్షా, ఆల్‌రడీ మా తరఫున మాట్లాడిన రాజేశ్వర రావుగారు చాలా స్పష్టంగా చెప్పారు . కమర్షియల్ బ్యాంకులు గానీ కోపరేటివ్ బ్యాంకులు గానీ ఇందులో ఇన్‌క్లూడ్ చేయాలని చెప్పాము . ఆ విధంగా ప్రభుత్వం దానిని అంగీకరించకుండా రిజెక్ట్ చేసినందుకు ప్రెస్ చేస్తున్నాము .

SRI Y. RAMAKRISHNUDU: Speaker sir, I beg to move :

" That in Clause 3 (c) for "but does not include" substitute the word "including". "

" That in Clause 3 (e) for "but does not include" substitute the word "including". "

" That add the following at the end of Clause 3 (a) (vi) -- '(vii) and Agriculture labour and artisans'. "

MR. SPEAKER: Amendments moved. The question is :

" That in Clause 3 (c) for "but does not include" substitute the word "including". "

" That in Clause 3 (e) for "but does not include" substitute the word "including". "

" That add the following at the end of Clause 3 (a) (vi) -- '(vii) and Agriculture labour and artisans'. "

| | | |
|---|---|---|
| **Ayes** | **--** | **42** |
| **Noes** | **--** | **179** |
| **Neutrals** | **--** | **17** |

The amendments were lost.

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move :

" That in Clause 3 (c) for 'but does not include a Commercial Bank established under the Banking Regulation Act, 1949 or' substitute the word 'including'. "

" That in Clause 3 (e) for 'but does not include a Commercial Bank established under the Banking Regulation Act, 1949 or' substitute the word 'including'. "

MR. SPEAKER: Amendments moved. The question is:

" That in Clause 3 (c) for 'but does not include a Commercial Bank established under the Banking Regulation Act, 1949 or' substitute the word 'including'. "

" That in Clause 3 (e) for 'but does not include a Commercial Bank established under the Banking Regulation Act, 1949 or' substitute the word 'including'. "

(PAUSE)

The amendments were lost.

MR. SPEAKER: The question is :

" That Clause 3 do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 3 was added to the Bill.

**CLAUSE - 4**

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move :

" That in Clause 4 for 'for the purpose of' substitute the word 'by those involved in'. "

" That in Clause 4 for 'for six months' substitute the word 'one year'. "

" That add the following proviso to Clause 4:
"Provided any person or persons found violating any provision of this Act shall be punished with a maximum imprisonment of six months or a penalty of Rs.1000 for each violation or both". "

" That add the following explanation to Clause 4 after the proposed proviso:
"Explanation: Debt includes the debt incurred by the farmers including tenant farmers, agricultural workers with accumulated debt due to loss or crop or crops following drought, floods, cyclones, hailstorms and interruptions in water supply from irrigation projects leading to crop loss". "

MR. SPEAKER: Amendments moved. The question is :

" That in Clause 4 for 'for the purpose of' substitute the word 'by those involved in'. "

" That in Clause 4 for 'for six months' substitute the word 'one year'. "

" That add the following proviso to Clause 4:
"Provided any person or persons found violating any provision of this Act shall be punished with a maximum imprisonment of six months or a penalty of Rs.1000 for each violation or both". "

" That add the following explanation to Clause 4 after the proposed proviso:
"Explanation: Debt includes the debt incurred by the farmers including tenant farmers, agricultural workers with accumulated debt due to loss or crop or crops following drought, floods, cyclones, hailstorms and interruptions in water supply from irrigation projects leading to crop loss". "

(PAUSE)

The amendments were lost.

MR. SPEAKER: The question is :

" That the Clause 4 do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 4 was added to the Bill.

**NEW CLAUSE 5 (UNOFFICIAL AMENDMENT):**

SRI N. NARASIMHAIAH: Speaker sir, I beg to move :

" That add the following as Clause 5 and renumber the existing Clauses 6,7,8 as Clauses 7, 8 and 9 respectively:

"The State Government, by notification, shall appoint Debt Relief Commission with adequate powers to tackle the menace of private money lenders as per the rules and regulations made by the Government for this purpose". "

MR. SPEAKER: Amendment moved. The question is :

" That add the following as Clause 5 and renumber the existing Clauses 6,7,8 as Clauses 7, 8 and 9 respectively:

"The State Government, by notification, shall appoint Debt Relief Commission with adequate powers to tackle the menace of private money lenders as per the rules and regulations made by the Government for this purpose". "

(PAUSE)

The amendment was lost.

**CLAUSES 5 TO 8:**

MR. SPEAKER: The question is :

" That Clauses 5 to 8 do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clauses 5 to 8 were added to the Bill.

**CLAUSE 1, ENACTING FORMULA AND LONG TITLE**

MR. SPEAKER: The question is :

" That Clause 1, Enacting Formula and Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI DHARMANA PRASADA RAO: Speaker sir, I beg to move :

" That the Andhra Pradesh Farmers Agricultural Debts (Moratorium) Bill, 2004 be passed. "

MR. SPEAKER: Motion moved. The question is :

" That the Andhra Pradesh Farmers Agricultural Debts (Moratorium) Bill, 2004 be passed. "

(PAUSE)

The motion was carried and the Bill was passed.
మ.2.00

శ్రీ ఎన్. చంద్రబాబు నాయుడు : అధ్యక్షా, మీరు కొంచం మా వైపు కూడా చూడండి, ప్రొటెస్ట్ చేయడానికి అవకాశం ఇవ్వండి. ఎందుకంటే ప్రొటెస్ట్ చేయడం మా రైట్.

అధ్యక్షా, ఈ రోజు ఈ బిల్ విషయంలో మేము చాలా విషయాలు చెప్పాము. ప్రభుత్వం ఏ మాత్రం కూడా ఆలోచించలేదు. అదే మాదిరిగా ఈ బిల్‌ను ఒకసారి చూస్తే, ఇది సమగ్రంగా లేదు. తెలుగు, ఇంగ్లీషు వెర్షన్స్‌లో తప్పులున్నాయి. దీనినిబట్టి చూస్తే, వారు సరియైన అవగాహనతో వచ్చినట్లుగా కనిపించడంలేదు. గ్రామీణ ప్రాంతాలలో ఏర్పడిన కరువు వల్ల ఆర్టిజాన్స్, చేనేత కార్మికులు దెబ్బ తిన్నారు. చేతి వృత్తులు బాగా దెబ్బ తిన్నాయి. లేబర్ కూడా బాగా దెబ్బ తిన్నారు. వారందరినీ కూడా ఇందులో ఇన్‌క్లూడ్ చేయమని అన్నాము, కాని వారు ఇందులో ఎక్కడా ఇన్‌క్లూడ్ చేయలేదు.

పెద్దఎత్తున కమర్షియల్ బ్యాంకులు వున్నాయి, కోపరేటివ్ బ్యాంకులు వున్నాయి. మీ ప్రభుత్వమే ఢిల్లీలో వుందని మీరు ఎన్నోసార్లు చెప్పారు, చాలా చేస్తామని గొప్పలు చెబుతున్నారు. కాని మీరు ప్రైవేటు వడ్డీ వ్యాపారుల గురించి చెప్పింది కూడా చూస్తే, పబ్లిసిటీ గురించి తప్ప మరొకటి ఇందులో కనిపించడం లేదు. (ఎఫ్) లో చూస్తే, ' ''వడ్డీ వ్యాపారి'' అనగా అప్పులు ఇచ్చి వాటిని తిరిగి వసూలు చేసుకొను వ్యాపారమే తన ప్రధాన వృత్తిగాగల లేక అట్టి వ్యాపార సరళిలో డిపాజిట్టులను అంగీకరించు ఒక వ్యక్తి అని అర్థము ' అని వ్రాసారు.

దీనిని బట్టి ఏమర్థమవుతోందంటే, ఎవరైనా అప్పులు తీసుకోవాలనుకుంటే, వారికి అప్పు ఇవ్వని పరిస్థితిని తీసుకొస్తున్నారు తప్ప, అందుకు ప్రత్యామ్నాయం గురించి ఆలోచించలేదు. ఈ రూల్‌ను కరెక్ట్‌గా ఫ్రేమ్ చేయలేదు. గ్రామీణ ప్రాంతాలలో రైతులకు రుణాలు రాకపోతే ఏమి చేయాలో ఆలోచించకుండా ఆనాలోచితంగా చేసారు. ఇందువల్ల పెద్దగా ఫలితాలను మేము ఆశించడం లేదు. చేనేత వృత్తి పనులు చేసుకునే వారిని ఇన్‌క్లూడ్ చేయమని అన్నాము, లేబర్‌ను ఇన్‌క్లూడ్ చేయమని అన్నాము, అన్ని బ్యాంకులను ఇన్‌క్లూడ్ చేయమని అన్నాము. ఆ ప్రకారంగా చేయకుండా వున్న దానికి మేము నిరసన వ్యక్తం చేస్తున్నాము.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, బిల్‌ను శాసన సభ ఆమోదించిన తరువాత వారి డిసెంట్ నోట్ అనాలో, వ్యతిరేకత అనాలో తెలియదు కాని, ఈ బిల్లును .....

( డా.ఎన్.జనార్ధన రెడ్డిచే తీవ్ర అంతరాయం )

అధ్యక్షా, తమరు ఆయన నోటిని కంట్రోల్ చేయకపోవడం బాగోలేదు. I request the Chair to control his tongue.

( డా.ఎన్.జనార్ధన రెడ్డిచే తీవ్ర అంతరాయం )

స్పీకర్: మీరు ఎవరు అడ్రస్ చేసినా, you address through the Speaker.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, నేను విషయానికి వచ్చే ముందు, నేను మంత్రినని కాదు, ఒక సభ్యుడిని. ఒక సభ్యుడిని 'ఓయ్' అని కేక పెట్టడం సబబా ? మీరు రికార్డులు తీసి చూడండి. ఈ రకమైన పద్ధతిని, సాంప్రదాయాన్ని దయచేసి మనం సరిదిద్దుకోకపోతే గౌరవప్రదంగా వుండదు. వారు మరల ఇప్పుడు ఏమంటున్నారంటే, మీరు కూడా అట్లా అనుకోండని అంటున్నారు. ఇదేమైనా చేపల బజారా మీ ఇష్టం వచ్చినట్లు మీరు, మా ఇష్టం వచ్చినట్లు మేము మాట్లాడడానికి ?

SRI CH. RAJESHWARA RAO: Sir, I am strictly on my point of order. గౌరవ ప్రతిపక్ష నాయకులు ప్రొటెస్ట్ చేద్దామని నిలుచునే సందర్భంలో, ఆ తొందరలో తమరు ఇటువైపు చూడకపోవడంవల్ల ఆ బిల్ పాస్ అయిపోయిందనే రోశయ్య గారి ఆర్గ్యుమెంట్‌ను అంగీకరిస్తున్నారు.

ఆ తరువాత వారు లేచి మా ప్రొటెస్ట్ చెబుతామని చెప్పినపుడు మీరు అనుమతించారు. మీరు అనుమతించి గౌరవ ప్రతిపక్ష నాయకులకు అవకాశం ఇచ్చారు. ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని వారు స్పష్టంగా చెప్పారు. ఏ సభానాయకుడైనా, మీరు ఇచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకున్న సందర్భంలో దాని గురించి చర్చించవలసిన అవసరం లేదు, అది చర్చనీయాంశమూ కాదు. బిల్ పాస్ అయిన తరువాత ఎట్లా మాట్లాడుతున్నారని వారు లేవదీసారు. గౌరవ శాసన సభా వ్యవహారాలమాత్యులు ఇక్కడ ఏదో జరుగుతోంది, వారు నేర్పారని, వీరు నేర్పారని చర్చ జరుగుతోందని అంటూ ఒక 'జెస్చర్' – ఇట్లా చేసారని వారు స్వయంగా చేసారు.

శాసన సభా నిబంధనల ప్రకారం ఏ గౌరవ సభ్యుడూ కూడా ఏ నెపంతోనైనా మీరే అన్నారు అని కూడా ఆ విధంగా 'జెస్చర్' చేయకూడదు. కాని వారు స్వయంగా 'జెస్చర్' చూపించారు, వినిపించారు. ఈ శాసన సభ అంతా ప్రతిధ్వనించింది, అది చేయకూడని విషయం. అట్లా చేయకూడదని రూలింగ్ ఇవ్వమని నేను తమరిని కోరుతున్నాను.

MR. SPEAKER: Earlier, before the Bill was passed, I had given him opportunity. After his protest, he converted it into a clarification. Subsequently also I had given him opportunity. Even after he expressed his opinion, he is now raising it again.

As regards gesture, some restraint should be exercised by every Member for smooth running of the House. I request both the sides to co-operate with the Chair.

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు చేసిన ప్రసంగాన్ని కాని, ఇచ్చే సూచనలను కాని మేము వ్యతిరేకించలేదు. సావధానంగా విన్నాము. ప్రభుత్వం ఈ చర్చను తీసుకురావడం ద్వారా అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని కాని, రైతాంగం ఇబ్బందులన్నీ పరిష్కారమవుతాయని కాని లేనిపోని ఆశలు కల్పించి ఈ బిల్‌ను తీసుకురాలేదు.

( డా. ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

అధ్యక్షా, నాకు అర్థం కానిది ఏమిటంటే, వారు మాట్లాడుతూ వుంటే మేము గౌరవప్రదంగా వింటున్నాము. వారు కూడా ఆ విధమైన పద్ధతులను అనుసరించమని వారికి చెప్పండి.

( శ్రీ ఇ.దయాకరరావుచే అంతరాయం )

ఓ రాజేశ్వర రావుగారూ, పెద్దలు రాజేశ్వర రావు గారూ, గౌరవనీయులైన రాజేశ్వర రావు గారూ, స్పీకర్ గారి ద్వారా మిమ్మల్ని నేను అడుగుతున్నాను, మీకు అవన్నీ కనిపించడం లేదా ? ఆ జెస్చర్స్ కనిపించడం లేదా ? సీనియర్ అయి వుండి, మీకు అవి ఆమోదయోగ్యంగా వున్నాయా ? మీలాంటి పెద్దలు ఇవ్వవలసిన సలహాలు ఇటువంటివేనా ? అధ్యక్షా, ప్రభుత్వం ఇబ్బందులలో వున్న రైతులకు కొంచం ఊరట కల్పించేందుకు ............

( డా. ఎన్.జనార్ధన రెడ్డిచే అంతరాయం )

శ్రీ కె.రోశయ్య : అధ్యక్షా, ఎవరికైనా యాక్సిడెంట్ అయినపుడు ఫస్ట్ ఎయిడ్ చేస్తాము. ఇప్పుడు చేస్తున్నది ఫస్ట్ ఎయిడ్ వంటిదే కాని, ఇంకా చేయవలసింది చాలా వుంది. ఆ విధంగా వారికి తోడ్పాటు చేయడానికి ప్రభుత్వం కృతనిశ్చయంతో వుంది. గతంలో ఎట్లా జరిగిందో, మేము కూడా అట్లాగే వుంటామని చెప్పడంలేదు. మేము చెప్పేది ఒక్కటే. ఈ ప్రభుత్వం రైతాంగాన్ని ఇబ్బందుల నుంచి గట్టెక్కించడానికి అన్ని విధాలా ప్రయత్నిస్తుంది. చిత్తశుద్ధితో ప్రయత్నిస్తుంది, అందుకు కృత నిశ్చయంతో వుంది. అందుకనే ముఖ్యమంత్రి గారు ప్రధాన మంత్రిగారితో మాట్లాడి, కావలసిన వెసులుబాటు కోసం ప్రయత్నిస్తున్నారు. ఆ దిశగా సలహాలు ఏమైనా వుంటే ప్రతిపక్ష నాయకులు కాని, గౌరవనీయ సభ్యులు కాని, ఎవరైనా ఇది ఇన్‌కంప్లీట్, ఇంకా ఈ రకంగా చేయండని అంటే, 'మోస్ట్ వెల్‌కమ్', మీ సలహాలు తీసుకుని ముందుకు నడవడానికి ప్రయత్నం చేస్తాము.

MR. SPEAKER: I am to announce to the House that amendments to the Cyberabad (Metropolitan Area) Police Bill, 2004 will be received upto 05.00 PM today ie., 21st June, 2004.

The House is adjourned to meet again at 08.30 AM tomorrow ie., 22nd June,2004.

(The House then adjourned at 02.09 PM to meet again at 08.30 AM on Tuesday, the 22nd June, 2004)